అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
ఆదివారం 26-3-2023 సమగ్ర తెలుగు దినపత్రిక



విపరాలు ఆటలులో..

బంగారు బాక్సర్లు

నీతు, స్వీటీ పసిడి పంచ్ | ఐబీఏ ప్రపంచ చాంపియన్‌షిప్స్

సంపుటి : 9 సంచిక : 28 | Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam | www.navatelangana.com | 10 పేజీలు +(వెబ్‌లో సోపతి) వెల : 8.00

నా పేరు సావర్కర్ కాదు..గాంధీ



అదానీ డొల్ల కంపెనీలకు రూ.20 వేల కోట్ల పెట్టుబడులు ఎలా వచ్చాయి?

- దాని గురించి అడిగినందుకే నాపై అనర్హత వేటు..మోడీ కండ్లల్లో భయం చూశా..

"ఎవ్వరికీ భయపడను.అనర్హత వేటు వేసినా...జైలుకు పంపినా తగ్గేదేలే.ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోంది. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతూనే ఉంటా.గుజరాత్ సీఎంగా ఉన్నప్పటి నుంచే అదానీతో ప్రధాని మోడీకి సంబంధం. అదానీని కాపాడేందుకే ఈ డ్రామా" - రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : మోడీ కండ్లలో మొదటిసారి భయం చూశా. నా ప్రశ్నలకు సమాధానం చెప్పలేదు . అసలు"అదానీ డొల్ల కంపెనీలకు రూ.20 వేల కోట్ల పెట్టుబడులు ఎలా వచ్చాయి?.దాని గురించి ప్రశ్నించినందుకే నాపై అనర్హత వేటు వేశారు. నేను ఎవ్వరికీ భయపడను. అనర్హత వేటు వేసినా, జైలుకు పంపినా తగ్గేదేలేదు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతూనే ఉంటా" అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని పేర్కొన్నారు. అనర్హత వేటు తరువాత శనివారం రాహుల్ గాంధీ ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో మాట్లాడారు. అదానీపై తన తదుపరి ప్రసంగం ఎలా ఉంటుందోనని ప్రధామంత్రికి భయం పట్టుకున్నదనీ, ఆ భయం ప్రధాని మోడీ కండ్లలో తాను చూశానని రాహుల్ గాంధీ అన్నారు. అందువల్లే తొలుత తనపై వక్రీకరణలు చేశారనీ, ఇప్పుడు అనర్హత వేటు వేశారని విమర్శించారు. "అదానీ వ్యవహారంలో ఆధారాలను నేను పార్లమెంట్‌కు ...5లో



ప్రతిపక్షాలు లేకుండా చేయాలన్నదే

బీజేపీ కుట్ర

విపక్షాలన్ని ఏకతాటిపైకొచ్చి కాషాయపార్టీని ఓడించాలి : ఏచూరి


- సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సమావేశం షురూ..

న్యూఢిల్లీ : 2024లోపు ప్రతిపక్షాలు లేకుండా చేసేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందనీ, ప్రతిపక్షాలన్ని ఏకతాటిపైకొచ్చి బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పిలుపు ఇచ్చారు. రెండు రోజుల పాటు జరిగే సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సమావేశం శనివారం నాడిక్కడ ఆపార్టీ కేంద్ర ...5లో

చిన్నారుల్లో పోషకాహారలోపం

43 లక్షల మంది పిల్లల దుస్థితి

- పెరుగుదల సమస్యలతో సతమతం :లోక్‌సభలో కేంద్రం



న్యూఢిల్లీ : మోడీ పాలనలో దేశంలోని చిన్నారులు పోషకాహారానికి నోచుకోలేకపోతున్నారు. భారత్‌లో దాదాపు 43 లక్షల మంది పిల్లలు ఈ సమస్యతో బాధ పడుతున్నారు. లోక్‌సభలో సాక్షాత్తూ కేంద్రమే ఈ విషయాన్ని వెల్లడించింది. కేంద్ర స్త్రీ, శిశు సంక్షేమాభివృద్ధి శాఖ మంత్రి స్మృతి ఇరానీ లిఖితపూర్వకంగా సభకు సమాధానాన్ని అందించారు.

ఈ సమాచారం ప్రకారం.. మిషన్ పోషన్ కింద 'పోషన్ ట్రాకర్' ప్రకారం ఫిబ్రవరిలో 5.6 కోట్ల మంది చిన్నారుల్లో 43 లక్షల మంది (7.7 శాతం మంది) పోషకాహార లోపాన్ని (మధ్యస్థం మరియు తీవ్రం) కలిగి ఉన్నట్టు గుర్తించారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 (2019-21) సమాచారాన్ని కేంద్ర మంత్రి సభతో పంచుకున్నారు. ఈ సమాచారం ప్రకారం.. దేశంలోని ఐదేండ్లలోపు చిన్నారుల్లో పెరుగుదల సమస్యలున్నాయి. వయసుకు తగిన ఎత్తు లేనివారు 35.5శాతం, ఎత్తుకు తగిన బరువు లేని వారు 19.3 శాతం, తక్కువ బరువుతో ఉన్నవారు 32.1 శాతం మంది ఉన్నారు. తక్కువ బరువును కలిగి ఉన్న మహిళల సంఖ్య 18.7 శాతంగా ఉన్నది. ఐదేండ్లలోపున్న 7.7 శాతం మంది చిన్నారులు ఎత్తుకు తగిన బరువు లేకపోవడం తీవ్రంగా ఉన్నది.

వయసుకు తగిన ఎత్తు లేని చిన్నారులు ఈశాన్య రాష్ట్రమైన మేఘాలయలో అత్యధికంగా 46.5 శాతం మంది ఉన్నారు. ఈ విషయంలో కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి తక్కువగా 20 శాతం మంది చిన్నారులను కలిగి ఉన్నది. ఎత్తుకు తగిన బరువులేని ఐదేండ్ల లోపు చిన్నారులు అత్యధికంగా మహారాష్ట్రలో ...5లో



సూర్యాపేట జిల్లాలో...



పెద్దపల్లి జిల్లాలో...



సంగారెడ్డి జిల్లాలో...

ఎమర్జెన్సీ కంటే దారుణం

మెజార్టీ ఉందని ఇష్టమొచ్చినట్టు చట్టాలు

- రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయటం దుర్మార్గం : బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత నామా నాగేశ్వర్‌రావు
- సీపీఐ(ఎం) జనచైతన్య యాత్రకు సంఘీభావం

హుజూర్‌నగర్ నుంచి అచ్చిన ప్రశాంత్

దేశంలో ఎమర్జెన్సీ కంటే దారుణమైన పాలన, అణచివేత నడుస్తున్నదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత నామా నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేత, ఎంపీ రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. బ్రిటీష్ పాలనలో కూడా ఇలాంటి ధోరణి ఎప్పుడూ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మెజార్టీ ఉందనే కారణంతో బీజేపీ ఇష్టమొచ్చినట్టు చట్టాలు చేసుకుంటూ పోతున్నదని వాపోయారు. సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో తలపెట్టిన జన చైతన్య యాత్ర తొమ్మిది రోజైన శనివారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, సూర్యాపేట జిల్లా కోదాడ, హుజూర్‌నగర్‌లో కొనసాగింది. నేలకొండపల్లి మండల కేంద్రంలో ...2లో



మాట్లాడుతున్న నామా నాగేశ్వర్‌రావు

ఏప్రిల్ 3 నుంచి టెన్త్ పరీక్షలు

హాజరు కానున్న 4,94,620 మంది విద్యార్థులు

- 2,652 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- విధులకు హాజరయ్యే సిబ్బందికి గుర్తింపు కార్డులు
- పటిష్టమైన బందోబస్తు కల్పించాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లు, డీఈవోలకు సీఎస్ ఆదేశం

వివరాలు 2లో..

రాష్ట్రాల హక్కులపై కేంద్రం దాడి

ఆహార సబ్సిడీపై రూ. 90 వేల కోట్లకు కోత

ఫైనాన్స్ కమిషన్ నిధుల్లో వస్తున్నవి 30 శాతమే
సమాఖ్య స్ఫూర్తికి విఘాతం
ఎన్నికైన ప్రతిపక్ష ప్రభుత్వాలపై స్వారీ
గుప్పెట్లోకి సహకార రంగం
నవతెలంగాణతో ప్రొఫెసర్ డాక్టర్ కె.నాగేశ్వర్



ఉమ్మడి అంశాలపై ఏకపక్ష నిర్ణయాలు

"దేశంలో రాష్ట్రాలపై అనేక రూపాల్లో కేంద్రం అణచివేత కొనసాగుతున్నది... జీఎస్టీతో రాష్ట్రాల ఆదాయాన్ని కేంద్రం కొల్లగొడుతున్నది.. వ్యవసాయ చట్టాలు వివాదాస్పదమయ్యాయి..ఏకపక్ష నిర్ణయాలతో ప్రజాస్వామ్యానికి ప్రమాదం పొంచి ఉన్నది..ఉచిత పథకాలన్నీ చెడ్డవి కాదు..ఆర్థిక వ్యవస్థ మందగిస్తున్న మాట నిజమే..రాజకీయ ప్రయోజనాల కోసమే రాజ్యాంగంపై దాడి..ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చివేస్తున్నారు...సబ్సీడీలను ఎత్తేస్తూ కార్పొరేట్లకు మద్ధతిస్తున్నారు.. సహకార రంగాన్ని గుప్పెట్లోకి తీసుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు..రాష్ట్రాలకు ఫైనాన్స్ కమిషన్ నిధులనూ సక్రమంగా ఇవ్వడం లేదని అంటున్నారు మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ డాక్టర్ కె. నాగేశ్వర్. రాజ్యాంగం, రాష్ట్రాల హక్కులు, ఆర్థిక మందగమనం, మీడియా పరిస్థితి, జీఎస్టీ, ప్రజలపై భారాలు తదితరాలపై నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి బి.బసవపున్నయ్యకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి..

దేశంలో సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలుగుతోంది కదా, ఏదైనా వ్యూహం ఉందనుకోవచ్చా ?

రాష్ట్రాల హక్కులపై అనేక రూపాల్లో దాడి జరుగుతున్నది. రాష్ట్రాల జాబితాల్లోని అంశాలపై కూడా కేంద్రం చట్టాలు చేస్తున్నది. వ్యవసాయం రాష్ట్రాల జాబితాలో ఉంది. అయినా కేంద్రం వివాదాస్పద వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చింది. ఉమ్మడి జాబితాపై ఏకపక్షంగా తన విధానాన్ని రాష్ట్రాలపై బలవంతంగా రుద్దుతున్నది. విద్య, విద్యుత్, ఉమ్మడి జాబితాలోని అంశాలు, కానీ కేంద్రం నూతన విద్యావిధానాన్ని తీసుకొచ్చింది. విద్యుత్ సవరణ చట్టం పేరిట బలవంతంగా విద్యుత్ సంస్కరణలను అమలుచేస్తున్నది. రాష్ట్రాల అప్పులకు అనుమతి ఇవ్వాలంటే, వ్యవసాయ పంపుసెట్లకు కరెంటు మీటర్లు బిగించాలనే షరతులు పెడుతున్నది. సహకార రంగాన్ని తన గుప్పిట్లోకి తీసుకుంది. అఖిలభారత సర్వీసు(ఏఐఎస్) ధికారుల కేంద్ర డిప్యూటేషన్‌పై కూడా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నది.

జీఎస్టీ ప్రభావం రాష్ట్రాలపై ఎలా ఉంది ?

జీఎస్టీతో రాష్ట్రాలు పన్నుల స్వయం ప్రతిపత్తిని కోల్పోయాయి. చివరకు జీఎస్టీ నష్టపరిహారాన్ని కొనసాగించాలన్నా రాష్ట్రాల డిమాండ్‌ను కేంద్రం పట్టించుకోవడం లేదు. రాష్ట్రాలతో పంచుకోవాల్సిన పన్నులు కాకుండా కేంద్రానికి వెళ్లే సర్‌ఛార్జీలను మాత్రమే పెంచుతున్నది. ఫైనాన్స్ కమిషన్ కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు 42 శాతం కేటాయించినప్పటికీ ఆచరణలో వస్తున్నది 30 శాతానికి మించడం లేదు. కేంద్ర పథకాలపై కూడా ...2లో

దేశంలో ఆర్థిక వృద్ధి ఎలా ఉంది ?

ఆర్థికవృద్ధి మందగిస్తున్నది. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం తీవ్ర రూపం దాల్చాయి. రూపాయి విలువ ఏడాదిలో 11 శాతం తగ్గింది. కార్పొరేట్ రంగంలో లేఆఫ్‌లు బెంబేలెత్తిస్తున్నాయి. ఆర్థిక, అసమానతలు భయంకర స్థాయికి చేరాయి. ప్రజలు తమ నిత్యజీవిత సమస్యలపై స్పందించకుండా మతపరమైన వివాదాలతో భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారు. జాతీయత పేరిట ప్రజల మెదళ్లను శాసిస్తున్నారు. మీడియా, సోషల్ మీడియా ఉపయోగించుకుంటూ సత్యానంతర సమాజాన్ని సృష్టిస్తున్నారు. ఈ కార్పొరేట్ అనుకూల విధానాలు, మతవిద్వేషాల కలయిక భారతదేశ భావనకే సవాల్‌గా మారింది.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

జేఏసీతో సీఎం చర్చలు జరపాలి : తమ్మినేని డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చాలాకాలంగా ఆందోళనలు చేస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైందికాదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. వారి సమస్యలపై ప్రభుత్వం వివక్ష చూపకుండా తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వేతన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని, ఆర్టిజన్లుగా ఉన్నవారిని కన్వర్షన్ చేయాలని, కనీసం 30 శాతమైన ఫిట్‌మెంట్ ఇవ్వాలని, గత 20 ఏండ్లుగా సంస్థను నమ్ముకుని పని చేస్తున్న రెవెన్యూ క్యాషియర్స్, స్పాట్ బిల్డింగ్ కార్మికులు, అన్‌మెన్డ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని ...5లో



ప్రజాస్వామ్య భావనపై దాడి

బహిరంగ చర్చ జరిపే హక్కు కూడా లేదా?

- ఎన్‌ఆర్‌ఈజీఏపై శాంతియుత నిరసనకు ఢిల్లీ పోలీసుల అడ్డు
- సామాజిక కార్యకర్తల ఆందోళన



న్యూఢిల్లీ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్‌ఆర్‌ఈజీఏ) మీద జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా ఢిల్లీ యూనివర్సిటీ ఆర్ట్స్ ఫ్యాకల్టీ బయట విద్యార్థులు, కార్మికులతో తాము చేపట్టిన శాంతియుత నిరసన ప్రదర్శనను ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారని సామాజిక కార్యకర్తలు ఆరోపించారు. పోలీసులు వ్యవహరించిన తీరును వారు తప్పుబట్టారు. ఈ మేరకు నిరసనకారులతో ఢిల్లీ పోలీసులు ప్రవర్తించిన తీరు ఎలా ఉందో తెలియజేసే ఒక వీడియోను ఎన్‌ఆర్‌ఈజీఏ సంఘర్ష్ మోర్చా ట్విట్టర్‌లో షేర్ చేసింది. నిరసన ప్రదేశాన్ని వదిలి వెళ్లాలంటూ పోలీసులు హెచ్చరిస్తున్న తీరు అందులో ఉన్నది. ఆ నిరసన ప్రదర్శనలో సామాజిక కార్యకర్తలు జీన్ డ్రీజ్, రిచా ...5లో

ఎమర్జెన్సీ కంటే దారుణం



(మొదటిపేజీ తరువాయి)

యాత్రకు నామా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జీఎస్టీ పేరుతో అన్ని వస్తువులపైనా పన్నుల శాతాన్ని పెంచుకుంటూ పోతున్నదని చెప్పారు. పైగా, నిత్యావసర ధరలకు రాష్ట్రాలే కారణమంటూ విషప్రచారం చేస్తున్నదని విమర్శించారు. మోడీది రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని నొక్కి చెప్పారు. రాజ్యాంగ విలువలకు తూట్లు పొడుస్తున్నదని తెలిపారు. వ్యవసాయ రంగంలో మూడు నష్టదాయకమైన చట్టాలను తిప్పికొట్టిన ఘనత దేశ రైతాంగానికి దక్కుతుందని చెప్పారు. దేశంలో జరుగుతున్న పరిణామాల గురించి వాస్తవాలను ప్రజలకు చెప్పేందుకు సీపీఐ(ఎం) యాత్రలు చేపట్టడం బాగుందన్నారు. రాష్ట్రంలోకి బీజేపీని రానీయొద్దంటూ పిలుపునిచ్చారు. ఇకముందు రాష్ట్రంలో కమ్యూనిస్టులతో కలిసి పనిచేస్తామని చెప్పారు.

రెచ్చగొట్టేందుకు బీజేపీ హిందూత్వ ముసుగు : తమ్మినేని

దేశంలో మెజార్టీ ప్రజలను రెచ్చగొట్టేందుకే బీజేపీ హిందూత్వ ముసుగు కప్పుకుని ముందుకు సాగుతున్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. హిందూవులకు మోడీ సర్కారు చేసిన మేలు ఏమీ లేదన్నారు. దళితులు హిందువులే కదా? వారిపై ఎందుకు దాడులు చేస్తున్నారని బీజేపీ నేతలను ప్రశ్నించారు. గిరిజనులు హిందువులే కదా? మరి వారికి అటవీ హక్కుల చట్టం ప్రకారం ఎందుకు న్యాయం చేయడం లేదని నిలదీశారు. అన్ని పార్టీలూ బీసీ గణన చేపట్టి వారి రిజర్వేషన్ల సంగతి తేల్చాలని పట్టుబడుతుంటే... చేయబోమంటూ మోడీ సర్కారు ఎందుకు మొండి పట్టు పడుతున్నదని ప్రశ్నించారు. అసలు రిజర్వేషన్లనే వద్దంటున్న తీరును ఎండగట్టారు. మహిళలపై దాడులు పెరిగిపోవటంపై ఆందోళన వ్యక్తం చేశారు. కుల వ్యవస్థ ఉండొద్దంటూ కమ్యూనిస్టులు కోరుకుంటుంటే...మనుధర్మాన్ని తీసుకొచ్చి ఆ వ్యవస్థను బలోపేతం చేసేందుకు మోడీ సర్కారు చూస్తున్నదని తెలిపారు. ప్రశ్నించే వారిపైనా, ప్రతిపక్ష పార్టీలపైనా కక్షగట్టి వ్యవహరిస్తున్నదని విమర్శించారు. పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకే మాయని మచ్చని అన్నారు. కౌలు రైతులకు కూడా పంట నష్టపరిహారం రూ.10 వేలు ఇస్తామంటూ సీఎం కేసీఆర్ ప్రకటించడాన్ని స్వాగతించారు. ప్రభుత్వం చేసే మంచి పనులను మెచ్చుకుంటూనే ప్రజలకిచ్చిన హామీలపై సీపీఐ(ఎం)గా పోరాడుతామని స్పష్టం చేశారు.

ఈ యాత్ర భిన్నమైంది: జూలకంటి

రాష్ట్రంలో అన్ని పార్టీలూ పాదయాత్రలు చేస్తున్నాయనీ, అయితే వాటికి సీపీఐ(ఎం) చేస్తున్న జనచైతన్య యాత్ర చాలా భిన్నమైనదని మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఒకరినొకరు తిట్టుకునేందుకు మిగతా పార్టీలు యాత్రలు చేస్తుంటే..సీపీఐ(ఎం) ప్రజలను చైతన్యపరిచే యాత్ర చేస్తున్నదని చెప్పారు. దేశంలో పేదరిక, ఆర్థిక అసమానతలను రూపుమాపుతామంటూ అధికారంలోకి వచ్చిన మోడీ పూర్తిగా కార్పొరేట్ల పక్షం వహిస్తున్నారని విమర్శించారు. ఏదైనా చట్ట రూపకల్పన చేసే ముందు ప్రతిపక్షాలు, ఆయా సంఘాల నేతలు, మేధావుల అభిప్రాయాలను ప్రభుత్వాలు పరిగణనలోకి తీసుకుంటాయన్నారు. కానీ మూడు వ్యవసాయ చట్టాల రూపకల్పనలో అంబానీ, అదానీ చెప్పినట్టే ప్రధాని చేశారని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మోడీ సర్కారు వచ్చే వరకు దేశ అప్పు రూ.65 లక్షల కోట్లుంటే...ఈ తొమ్మిదేండ్ల కాలంలో దాన్ని రెట్టింపు చేశారన్నారు. హిందూత్వం పేరు చెప్పి 100 కోట్ల హిందూవులను మోసం చేస్తున్న పెద్ద ద్రోహి మోడీ అని విమర్శించారు. మోడీ హటావో..దేశ్‌కీ బచావో అని పిలుపునిచ్చారు.

మోడీ సర్కార్‌ను గద్దె దింపాలి : మల్లు లక్ష్మి

గ్యాస్ సిలిండర్, నిత్యావసరాల ధరలను పెంచి మహిళలను ఇబ్బంది పాలు చేస్తున్న మోడీ సర్కారును గద్దె దింపాలని మహిళా లోకానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. దేశంలో రోజురోజుకీ మహిళలపై దాడులు పెరుగుతుండటం పట్ల ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మనుధర్మాన్ని తీసుకొచ్చి మహిళలను వంటింటికి పరిమితం చేసే కుట్రకు బీజేపీ పూనుకుంటున్నదని విమర్శించారు.

ప్రశ్నించే వారిపై దాడులు : పోతినేని

బృంద నాయకుడు, సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ... ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మటం, నిత్యావసర ధరలను పెంచడం, ప్రశ్నించే వారిని చంపటం అనే లక్ష్యంతో బీజేపీ ముందుకెళుతున్నదని విమర్శించారు. ఆర్ఆర్ఆర్ సినిమా ప్రదర్శిస్తే సినిమా థియేటర్లను తగులబెడతామంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించిన విషయాన్ని ప్రస్తావించారు. ఇప్పుడు అదే సినిమాలోని నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు రాగానే ఆ గొప్పతనమంతా మోడీదేనంట ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. గుజరాత్‌లో అదానికి ఎకరానికి కేవలం రూ.15 చొప్పున 5 వేల ఎకరాలు ఇవ్వడం వల్ల ఆయన ఆస్తి రూ. 12 లక్షల కోట్లకు చేరిందని విమర్శించారు.

గంగవరం పోర్టును కూడా ఆయన అలాగే స్వాధీనం చేసుకున్నాడని విమర్శించారు. గతంలో రైళ్లు గుద్దితే బర్రెలు చనిపోయేవని ఇప్పుడు మోడీ సర్కార్‌లో బర్రెలు గుద్దితే రైళ్లు పాడైపోతున్నాయని విమర్శించారు. సీసీఐకి లక్ష రూపాయలు కేటాయిస్తే పత్తి కొనుగోలు ఎలా జరుగుతాయని ప్రశ్నించారు. పత్తి కొనుగోలు బాధ్యతలను ఉంచి కేంద్రం పక్కకు తప్పుకుందన్నారు. ఎరువుల సబ్సిడీలకు కోత పెట్టిందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర్‌రావు, సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేశ్, సూర్యాపేట సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) రాష్ట్ర, ఖమ్మం, సూర్యాపేట జిల్లా నాయకులు పాల్గొన్నారు. కోదాడలో జనచైతన్య యాత్రకు టీడీపీ నాయకులు స్వాగతం చెప్పారు.

రాష్ట్రాల హక్కులపై కేంద్రం దాడి

(మొదటిపేజీ తరువాయి)

నిధులకోత విధిస్తున్నది. రాష్ట్రాల మధ్య డబుల్ ఇంజిన్ పేరిట వివక్ష చూపుతున్నది. తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులు సైతం గుజరాత్‌కు తరలించింది. ప్రతిపక్షపాలిత రాష్ట్రాల్లో గవర్నర్ల వ్యవహారం రాజ్యాంగానికే తలవంపులు తెస్తున్నది. ఎన్నికైన ప్రభుత్వాలను పనిచేయ కుండా అడ్డుపడుతున్నది.

పేదలకు ఇచ్చే పథకాలను ఉచితాలు అనడం సరైందేనా ?

ఉచిత పథకాలన్నీ చెడ్డవని చెప్పలేం. మధ్యాహ్న భోజన పథకం పాఠశాలల్లో పిల్లల హాజరును పెంచింది. పౌష్టికాహారం స్థాయిని పెంచింది. రైతు బంధులాంటి పథకాలు వ్యవసాయ దారులకు అండగా నిలిచాయి. కానీ, ప్రజల సంక్షేమంపైనా ఉచితాల పేరిట కేంద్ర ప్రభుత్వం కోతలు పెడుతున్నది. తాజా బడ్జెట్‌లో ఆహార సబ్సిడీపై కేటాయింపులను రూ.90 వేల కోట్లు తగ్గించింది. ఎరువులపై సబ్సిడీలపై రూ.50 వేల కోట్లకు కోత పడింది. చివరకు పీఎం పోషణ్‌గా పిలవబడే మధ్యాహ్న భోజన పథకానికీ రూ.1100 కోట్ల కోత తప్పలేదు. ఉపాధి హామీ పథకంపైన అయితే మూడో వంతు నిధులు కట్ చేశారు. కానీ, 2019, సెప్టెంబరులో కార్పొరేట్ ఆదాయ పన్నుల్లో 10 శాతం తగ్గించడం వల్ల కేంద్ర ప్రభుత్వం రూ.1.84 లక్షల కోట్ల ఆదాయం కోల్పోయింది.

దేశంలో రాజ్యాంగంపై దాడి జరుగుతున్నదంటరా ?

రాజ్యాంగంపైన కేంద్రం తీవ్రమైన దాడి చేస్తున్నది. మౌలిక స్వరూపానికే ఎసరు పెడుతున్నది. జడ్జీల నియామకాలను సైతం తామే చేస్తామంటూ కేంద్ర మంత్రి ప్రకటన, న్యాయ వ్యవస్థ స్వయం ప్రతిపత్తిపై దాడి చేయడమే. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాల హక్కులపై అనేక రూపాల్లో దాడి జరుగుతున్నది. సెక్యులరిజం అనే పదాన్నే రాజ్యాంగం నుంచి తొలగించాలంటూ కేంద్ర పెద్దల ప్రకటనలు రాజ్యాంగంపై దాడికి పరాకాష్ట. గవర్నర్లు ప్రతిపక్షపాలిత రాష్ట్రాల్లో ఎన్నికైన ప్రభుత్వాలపై స్వారీ చేస్తున్నారు. స్వయం ప్రతిపత్తితో నడవాల్సిన ఈడీ, సీబీఐ, ఐటీ తదితర కేంద్ర సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్ష నేతలపైనా ప్రయోగిస్తున్నారు. ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ, విపక్షాలను చీలుస్తూ తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వాలను మార్చేశారు.

మీడియా పట్ల ఈ ప్రభుత్వ తీరు ఎలా ఉంది ?

ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పుకు విఘాతాలు కలిగించారు. ఉదాహరణగా కరోనా మరణాలను దాచిపెట్టాలని చూసినప్పుడే ధైర్యంగా కథనాలు ప్రచురించిన దైనిక్‌భాస్కర్ గ్రూపుపై ఐటీ దాడులు జరిగాయి. ప్రభుత్వంపైన విమర్శనాత్మక కథనాలు రాసే ది వైర్, న్యూస్‌క్లిక్, న్యూస్ లాండ్రీ లాంటి సంస్థలపైనా ఈడీ, ఐటీ లాంటి కేంద్ర సంస్థలను ప్రయోగించారు. టెలివిజన్ మీడియాలో తమకు అనుకూలమైన రిపబ్లిక్ టీవీ, టైమ్స్ నౌ లాంటి ఛానళ్లను పెంచి పోషించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే చరిత్ర కలిగిన ఎన్డీటీవీనీ అదానీ కైవసం చేసుకున్నారు. ప్రశ్నించే మీడియాపై దాడులు, పాత్రికేయులపై రాజద్రోహం కేసులు పెడుతున్నారు. హక్కుల కార్యకర్తలపైనా తీవ్రవాద వ్యతిరేక చట్టాలను ప్రయోగిస్తున్నారు. రాజ్‌దీప్ సర్దేశాయ్, వినోద్‌దువా లాంటి ప్రఖ్యాత జర్నలిస్టులకు కూడా రాజద్రోహం కేసులు తప్పలేదు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని హత్రాస్‌లో దళిత బాలికపై జరిగిన లైంగిక దాడిని కవర్‌చేయడానికి వెళుతున్న జర్నలిస్ట్ సిద్ధిఖీ కప్పన్‌ను తీవ్రవాదిగా ముద్రవేసి నెలల తరబడి నిర్బంధించారు. ప్రపంచంలోనే ప్రముఖ మీడియా సంస్థ అయిన బీబీసీపై ఆదాయ పన్ను శాఖను ప్రయోగించి భారతీయ మీడియాకు పరోక్షంగా హెచ్చరిక చేశారు. డిజిటల్ మీడియాలో ప్రచురితమవుతున్న వార్తలను తప్పంటూ కేంద్ర ప్రభుత్వ ప్రచార సంస్థ అయిన పీఐబీ పేర్కొంటే, వాటిని తొలగించాల్సిందేనంటూ డిజిటల్ మీడియాలో నిబంధనలు మార్చారు. ప్రసారభారతికి వార్తలు సరఫరా చేసేందుకు ప్రఖ్యాత వార్తాసంస్థ పీటీఐ స్థానే ఆర్ఎస్ఎస్ అనుబంధ వార్తా సంస్థ అయిన హిందూస్థాన్ సమాచార్‌తో ఒప్పందం కుదిరింది. ఇలా ప్రసార ప్రపంచంలో తమ అనుకూల వార్తలు, కథనాలు విస్తృతంగా వచ్చేలా, తద్వారా ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు ఉన్నాయి. సుప్రీంకోర్టు సైతం వివిధ సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వ చర్యలను తప్పుబడుతూ ప్రజాస్వామ్యంలో భావ ప్రకటన స్వేచ్ఛ ప్రాధాన్యతను నొక్కి చెప్పాల్సి వచ్చింది. అధికార పార్టీ వైఖరికి భిన్నంగా మాట్లాడేవారు, రాసేవారు ఏస్థాయిలో ఉన్నా, సామాజిక మాధ్యమాల్లో అధికార, పరివార ట్రోల్స్‌తో వేటాడుతున్నారు.

ప్రజలపై భారాల సంగతేంటి ?

ప్రజలపైన ఆర్థిక భారాలు పెరుగుతున్నాయి. ప్రత్యక్ష పనుల కన్నా, సామాన్యుడు చెల్లించే పరోక్ష పన్నుల భారమే ఎక్కువైంది. ఆశ్రిత పెట్టుబడి దారులకే కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తున్నది. రాఫెల్ ఒప్పందంలో అనిల్‌అంబానీకి వేల కోట్లు ప్రయోజనం కల్పించింది. అదానీ వ్యవహారం కేంద్ర ప్రభుత్వ ఆశ్రిత పెట్టుబడిదారి విధానానికి పరాకాష్ట. ప్రతిఫలంగా బడా కార్పొరేట్ల నుంచి ఎలక్టోరల్ బాండ్ల రూపంలోనూ ఇతరత్రాను అధికార పార్టీ వేల కోట్లు విరాళాలు పొందుతున్నది. ఈ డబ్బుతోనే ఎన్నికలను ప్రభావితం చేస్తున్నది. పార్టీలను చీలుస్తున్నది. ప్రజాప్రతినిధులను కోనేస్తున్నది. ప్రజాతీర్పులకు భిన్నంగా ప్రభుత్వాలనే కైవసం చేసుకుంటున్నది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక తదితర రాష్ట్రాలు ఇందుకు ఉదాహరణలు.

గుజరాత్ సీఎంఓ సీనియర్ అధికారి రిజైన్

పీఎంఓ ఫేక్ బృందంతో కుమారుడికి సంబంధాల ఫలితం

- ముఖ్యమంత్రికి రాజీనామా సమర్పించిన హితేశ్ పాండా



అహ్మదాబాద్ : గుజరాత్ ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ)కు చెందిన సీనియర్ అధికారి హితేశ్ పాండా రాజీనామా చేశారు. ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంఓ)కు చెందిన బృందంగా చెప్పుకుంటూ తిరిగిన నకిలీ టీమ్‌లో హితేశ్ కుమారుడు అమిత్ హితేశ్ పాండ్యా భాగం కావడం తీవ్ర వివాదానికి దారి తీసింది. దీంతో హితేశ్ పాండ్యా తన రాజీనామాను గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌కు సమర్పించారు. గుజరాత్ సీఎం పీఆర్ఓగా 2001 నుంచి పాండ్యా పని చేస్తున్నారు. తన కుమారుడు అమాయకుడైనప్పటికీ.. పీఎంఓ, సీఎంఓల ప్రతిష్ఠకు భంగం వాటిల్లకూడదనే తాను కోరుకుంటున్నాని ఆయన తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు.

కిరణ్ భాయ్ పటేల్ నేతృత్వంలో టీం పీఎంఓకు చెందిన బృందంగా చలామణి అయింది. పీఎంఓ బృందం హోదాలో జమ్మూకాశ్మీర్‌లో పర్యటించింది. జెడ్ ప్లస్ భద్రతనూ పొందింది. ఫైవ్‌స్టార్ హోటల్‌లో సైతం బస చేసింది. వీటితో పాటు అధికారికంగా ఎన్నో సేవలనూ ఈ నకిలీ బృందం పొందింది. అయితే, ఈనెల ఆరంభంలో కిరణ్ భాయ్ పటేల్ అరెస్టుతో నకిలీ బృందం బాగోతం వెలుగులోకి వచ్చింది.

అమిత్ పాండ్యా గుజరాత్‌లోని అధికార బీజేపీకి చెందిన వ్యక్తి. అయితే, తాజా పరిణామాల నేపథ్యంలో ఆయన పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని బీజేపీ రద్దు చేసింది. గుజరాత్‌లోని నార్త్ జోన్‌కు పార్టీ సోషల్ మీడియా డిపార్ట్‌మెంట్ ఇంచార్జీగా ఆయన ఉన్నారు. అయితే, ఫేక్ పీఎంఓ టీమ్ కేసులో అమిత్ పాండ్యాను జమ్మూకాశ్మీర్ పోలీసులు నిందితుడిగా పేరు చేర్చకపోవడం గమనార్హం. బదులుగా అమిత్, గుజరాత్‌కే చెందిన ఆయన అనుచరుడు జే సితపారాలను ఈ కేసులో సాక్షులుగా చేర్చారు.

పీఎంఓ సీనియర్ అధికారిగా చెప్పుకొని కిరణ్ భాయ్ పటేల్ నాలుగు నెలలకు పైగా అధికారిక ప్రోటోకాల్‌ను అనుభవించారు. కిరణ్ పటేల్‌ను అరెస్టు చేసిన పోలీసులు.. అమిత్, జే సితపారాలను విడిచిపెట్టారు. అయితే, ఈ ఇద్దరూ కిరణ్ బృందం ట్రాప్‌లో పడుండొచ్చని సీనియర్ పోలీసు అధికారి వెల్లడించడం గమనార్హం. నియంత్రణ రేఖ గుండా ఉన్న పోస్టులతో పాటు అనేక ప్రదేశాలను కిరణ్ సందర్శించాడు. కాశ్మీర్‌లోని అనేక జిల్లాల అధికారులతోనూ పీఎంఓ నకిలీ బృందం సమావేశాలు జరిపింది. తాను తన కొడుకును నమ్ముతున్నాననీ, అలాంటి కార్యక్రమాల్లో అతను ఎన్నడూ భాగం కాలేదని హితేశ్ పాండ్యా వెల్లడించాడు. కిరణ్ పటేల్ ట్విట్టర్ ఖాతా కూడా వెరిఫైడ్ అకౌంట్ కావడం గమనార్హం. ఈ ఖాతాకు వేలాది మందికి పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఇందులో బీజేపీ గుజరాత్ ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌సిన్హ్ వాఘేలా కూడా ఉండటం గమనార్హం. కాశ్మీర్‌లో పారామిలిటరీ గార్డులు తన చుట్టూ ఉండే తన 'అధికారిక పర్యటనలు'కు సంబంధించిన ఫోటోలు, వీడియోలను పటేల్ ఈనెల 2న తన చివరి ట్వీట్‌లో పోస్ట్ చేయడం గమనార్హం.

బిజినెస్

అదానీ సంక్షోభంపై ప్రధాని జోక్యం చేసుకోలేదు

- ఆర్థిక సలహా కౌన్సిల్ సభ్యుడి వెల్లడి




న్యూయార్క్: అదానీ గ్రూపు సంక్షోభంపై పీఎం మోడీ, కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోలేదని ప్రధాన మంత్రి ఆర్థిక సలహా కౌన్సిల్ సభ్యులు సంజీవ్ సన్యాల్ తెలిపారు. అదానీ గ్రూపు తీవ్ర ఆర్థిక అవకతవకలు, మోసాలకు పాల్పడుతున్నాయని అమెరికన్ షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ ఇచ్చిన రిపోర్ట్‌తో అదానీ కంపెనీలు భారీ నష్టాలు చవి చూసిన విషయం తెలిసిందే. న్యూయార్క్‌లో ఓ ఇంటర్వ్యూలో సన్యాల్ మాట్లాడుతూ.. అదాని అంశంలో ప్రభుత్వం ఎక్కడా జోక్యం చేసుకోలేదన్నారు.

భారత విధానంలో ఎవరూ ఎవరినీ రక్షించాల్సిన అవసరం లేదన్నారు. "దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ ఎస్‌బీఐ, అతిపెద్ద జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ నుంచి అదానీ గ్రూపునకు తక్కువ రుణాలే అందాయి. ఏ కంపెనీ కూడా ఎలాంటి ఆర్థిక ఒత్తిడికి గురికాలేదు. " అని సన్యాల్ పేర్కొన్నారు. అదానీ గ్రూపు మోసాలపై జనవరి 24న హిండెన్‌బర్గ్ రీసెర్చ్ కీలక రిపోర్టును వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ రిపోర్ట్ దెబ్బకు అదానీ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ 60 శాతం వరకు పతనమైంది. దాదాపు రూ.8 లక్షల కోట్ల పైగా సంపద ఆవిరైంది. అనేక మంది రిటైల్ ఇన్వెస్టర్లు భారీ నష్టాలు చవి చూశారు. అదానీకి అప్పులిచ్చిన బ్యాంక్‌ల షేర్లు అమాంతం పడిపోయాయి. ప్రపంచ కుబేరుల్లో మూడో స్థానంలో ఉన్న అదానీ ఓ దశలో 30వ స్థానానికి దిగజారారు.

"మార్కెట్లు పారదర్శకంగా పని చేసేలా వాటి పనితీరును నిర్ధారించుకోవడం మా పని, మేం జోక్యం చేసుకోవడం కోసం కాదు. పారదర్శకత, క్రమబద్ధంగా పని చేసేలా మాత్రమే మేం శ్రద్ధ వహిస్తాం. ఈ ప్రక్రియలో ధరలు కొన్నిసార్లు పెరుగుతాయి, కొన్నిసార్లు అవి తగ్గుతాయి." అని సన్యాల్ పేర్కొన్నారు. సిలికాన్ వ్యాలీ బ్యాంక్ పతనం భారత స్టార్టప్‌లపై ఎలాంటి ప్రభావం చూపబోదని అన్నారు.

ఆర్‌బీఐ ఎంపీసీ భేటీ షెడ్యూల్ వెల్లడి



న్యూఢిల్లీ: కొత్త ఆర్థిక సంవత్సరం 2023- 24లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) చేపట్టనున్న మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) భేటీల షెడ్యూల్‌ను ప్రకటించింది. తొలి మీటింగ్‌ను ఏప్రిల్ 3-6 తేదీల్లో నిర్వహించనున్నట్టు పేర్కొంది. ఆ తర్వాత జూన్, ఆగస్టు, అక్టోబర్, డిసెంబర్, 2024 ఫిబ్రవరిలో ఎంపీసీ సమావేశాలు ఉంటాయని తెలిపింది. ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అధ్యక్షతన సమావేశాలు జరగనున్నాయి. తొలి సమావేశం మినహా మిగతా వాటిని మూడు రోజుల పాటు ఏర్పాటు చేయనున్నారు. ఇందులో ప్రధానంగా ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లలో మార్పులతో పాటు ఆర్థికాంశాలను చర్చిస్తారు.

నగరంలో మ్యూజిగల్ సంగీత అకాడమీ ఏర్పాటు

హైదరాబాద్ : ప్రముఖ మ్యూజిక్ ఎడ్యుకేషన్ వేదిక మ్యూజిగల్ తమ మూడవ అత్యాధునిక సంగీత అకాడమీని హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ప్రారంభించింది. దాదాపు 2వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని శనివారం నేపథ్య గాయకుడు శ్రీకృష్ణ విష్ణు భొట్ల లాంచనంగా ప్రారంభించారు. దాదాపు 500 మంది విద్యార్థులకు పలు బ్యాచ్‌లుగా పియానో, కీబోర్డ్, గిటార్, డ్రమ్స్, కర్నాటిక్ వోకల్స్, హిందుస్తానీ వోకల్స్, వెస్ట్రన్ వోకల్స్‌లో బోధన చేస్తామని మ్యూజిగల్ ఫౌండర్ లక్ష్మీ నారాయణ ఏలూరి తెలిపారు.

పాత నగలు అమ్మేస్తున్నారు..

- బంగారం ధర పెరగటంతో..

న్యూఢిల్లీ : బంగారం ధరలు భారీగా పెరగడంతో ప్రజలు తమ వద్ద ఉన్న పాత అభరణాల అమ్మకాలకు మొగ్గు చూపుతున్నారు. 10 గ్రాముల పసిడి ధర రూ.60వేలు దాటడంతో అమ్మకాలకు ఆసక్తి చూపుతున్నారని అభరణాల వర్తకులు తెలిపారు. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఈ ఏడాది వినియోగదారుల పాత ఆభరణాల అమ్మకాలు 25 శాతం మేర అధికంగా జరిగాయని పేర్కొన్నారు. భారీ స్థాయిలో పాత బంగారం అమ్మకాలు పెరగడానికి ప్రధానంగా అధిక ధరలే కారణమన్నారు. పిల్లల చదువుల ఖర్చుల కోసం కొంత మంది పాత బంగారాన్ని అమ్మేస్తున్నారని రిద్ధిసిద్ధీ బులియన్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీరాజ్ కొఠారి పేర్కొన్నారు. సాధారణంగా ఫిబ్రవరి, మార్చి నెలల్లో బంగారం కొనుగోళ్లు తగ్గుతాయన్నారు. మరోవైపు ఉన్న పాత అభరణాల అమ్మకాలు పెరగడం విశేషమన్నారు.

హై రైజ్ కన్‌స్ట్రక్షన్స్ 'ఫారెస్ట్ ఎడ్జ్' ప్రాజెక్టు

హైదరాబాద్ : ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ హై రైజ్ కన్‌స్ట్రక్షన్ కొత్తగా 'ఫారెస్ట్ ఎడ్జ్' ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించింది. హైదరాబాద్ సాగర్ రోడ్ సమీపంలోని బిఎన్ రెడ్డి నగర్‌లో దీన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. శనివారం ఈ ప్రాజెక్టు బ్రోచర్‌ను ఆవిష్కరించారు. చుట్టూ 600 ఎకరాల విశాలమైన అటవీ ప్రాంతం సమీపంలో, ఆహ్లాదకర వాతావరణంలో ఈ ప్రీమియం ప్రాజెక్ట్‌ను చేపడుతున్నామని ఆసంస్థ మేనేజింగ్ పార్ట్‌నర్ ఎ నర్సింహా రెడ్డి తెలిపారు. 4.78 ఎకరాల విస్తీర్ణంలో 405 అపార్ట్ మెంట్లలో 2,3,4 బిహెచ్‌కె ప్రీమియం ప్లాట్లు కడుతున్నామన్నారు. అనేక సదుపాయాలతో అందుబాటులోకి తెస్తున్నామన్నారు.

నత్తింగ్ 'ఇయర్(2)' విడుదల

న్యూఢిల్లీ : లండన్ కేంద్రంగా పని చేస్తోన్న సాంకేతిక బ్రాండ్ 'నత్తింగ్' కొత్తగా ట్రూ వైర్‌లెస్ ఇయర్ బడ్స్ ఇయర్(2)ను విడుదల చేసింది. అత్యుత్తమ ఆడియో అనుభవాలను అందించేలా వీటిని రూపొందించామని ఆ కంపెనీ తెలిపింది. తమ తొలి ఇయర్ (1) ఉత్పత్తులకు విశేష స్పందన లభించిందని పేర్కొంది. ఇయర్(2) ఇయర్‌బడ్స్‌లో 11.6 మిల్లీ మీటర్ల కస్టమ్ డ్రైవర్ లోతైన, అత్యంత శక్తివంతమైన బాస్, క్రిస్టల్ క్లియర్ హైస్ ఫీచర్లు ఉన్నాయని తెలిపింది. భారత్‌లో వీటి ధరలను రూ.9999గా నిర్ణయించింది. మార్చి 28 నుంచి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మార్కెట్‌లో ఇవి లభ్యమవుతాయని వెల్లడించింది.

ఈనాక్‌తో హిట్స్ ఒప్పందం

హైదరాబాద్ : ఫ్రాన్స్ కేంద్రంగా కలిగిన ఏవియేషన్ స్కూల్ అయినా ఈ కోల్ నేషనల్ డీ ఏవియేషన్ సివిల్ (ఇనాక్)తో హిందుస్తాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (హిట్స్)తో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఎంఓయుపై ఇనాక్ అధ్యక్షులు ఓలీవర్ చానో, హిట్స్ ఛాన్సలర్ ఆనంద్ జాకోబ్ వర్గీసీ సంతకాలు చేశారు. ఇందులో భాగంగా హిట్స్ ఏవియేషన్ సేఫ్టీ మేనేజ్‌మెంట్‌లో అత్యాధునిక మాస్టర్స్ ప్రోగ్రామ్‌ను ఇనాక్ భాగస్వామ్యంతో అందిస్తుందని పేర్కొంది. ఏవియేషన్ సేఫ్టీ మేనేజ్‌మెంట్/ఎంబిఏ ప్రోగ్రామ్‌లో చేరేందుకు బ్యాచులర్స్/మాస్టర్స్ డిగ్రీతో పాటుగా ఏవియేషన్ పరిశ్రమలో కనీసం మూడు సంవత్సరాల ప్రొఫెషనల్ అనుభవం అవసరం. ఈ కార్యక్రమాన్ని ప్రధానంగా ఎయిర్‌లైన్, ఎయిర్‌పోర్ట్, ఏవియేషన్ పరిశ్రమలో సంబంధిత ప్రొఫెషనల్స్ కోసం ఉద్దేశించిందని ఆ సంస్థ పేర్కొంది.



రియాసి: భారతదేశపు మొట్టమొదటి కేబుల్-స్టేడ్ రైల్వే వంతెన

ఏప్రిల్ 3 నుంచి టెన్త్ పరీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి వార్షిక పరీక్షలు వచ్చేనెల మూడో తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అదేనెల 13వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. కాంపోజిట్ కోర్సు, సైన్స్ పేపర్ల వ్యవధి మాత్రం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.50 గంటల వరకు ఉంటుంది. ఈ పరీక్షల నిర్వహణ కోసం అధికారులు 2,652 కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 4,94,620 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారు. ఇందులో 4,85,826 మంది రెగ్యులర్ విద్యార్థులున్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి పదో తరగతి పరీక్షలు 11 పేపర్లకు బదులుగా ఆరు పేపర్లతోనే నిర్వహిస్తున్నారు. ఇందు కు సంబంధించి గతంలోనే ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఈనెల 24 నుంచి రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకూ విద్యాశాఖ అధికారులు హాల్ టికెట్లు అందచేశారు. కార్యాలయ వెబ్‌సైట్ www. bse.telangana.gov.in లో కూడా వాటిని అందుబాటులో ఉంచారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకా లను విడుదల చేసింది. డీఈవోలు పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతుల పరిశీలన పూర్తి చేశారు. పరీక్షా సిబ్బంది, ఫ్లైయింగ్ స్క్వాడ్‌ల నియామకం, స్టోరేజీ పాయింట్లకు రహస్య సామగ్రి పంపిణీ, అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, పరీక్ష విధులకు నియమించిన సిబ్బంది అందరికీ గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియ పూర్త య్యింది. ఆరోగ్య శాఖ ప్రతి పరీక్షా కేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్‌లతోపాటు పరీక్షలు జరిగే అన్ని రోజుల్లో ఒక ఏఎన్ఎంను కేటాయిస్తుంది. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా టీఎస్ఆర్టీసీ సమ యానికి ఎక్కువ సంఖ్యలో బస్సులను నడుపుతుంది. ప్రిపరేషన్ రోజుల్లో, పరీక్షా కాలంలో విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరాను అందించనుంది. జిల్లా కలెక్టర్లు, డీఈవోలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తుతోపాటు రహస్య సామగ్రిని తరలించేందుకు వాహనాలకు ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని వారిని ఆదేశించారు. ఈ మేరకు సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ అర్వింద్ కుమార్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ఎన్టీఆర్ స్టేడియంలో క్రాఫ్ట్ బజార్

- ఏప్రిల్ ఒకటి వరకు కొనసాగనున్న ఎగ్జిబిషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



కేంద్ర టెక్స్‌టైల్ మంత్రిత్వ శాఖ సహకారంతో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ వికాస్ సంస్థాన్ (ఘజి యాబాద్) హైదరాబాద్‌లో నిర్వ హిస్తున్న క్రాఫ్ట్ బజార్ విశేష ప్రజాదరణ పొందు తున్నది.ఇందిరాపార్కు సమీపంలోని కళాభారతి ఎన్టీఆర్ స్టేడియంలో శుక్రవారం ప్రారంభమైన క్రాఫ్ట్ బజార్ ఏప్రిల్ ఒకటో తేదీ వరకు కొనసాగనున్నది. క్రాఫ్ట్ బజార్‌లో దేశ, విదేశాల నుంచి 100 మంది కళాకారులకు సంబంధించిన ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. ఎంబ్రాయిడరీ, జరీ అండ్ జరీ వస్తువులు, బ్లాక్ ప్రింటింగ్, పెయింటింగ్, జువెల్లరీ, టెర్రా కాటా, కార్పెట్, వుడ్ కర్వింగ్, బనారస్ శారీ, మహేశ్వరీ శారీ, కాంత క్రాఫ్ట్, ప్రింటెడ్ బెడ్ షీట్స్ తదితర కళాకారులు నేసినవి అమ్మకానికి పెట్టారు. ప్రజలు కుటుంబ సమేతంగా క్రాఫ్ట్ బజార్‌ను సందర్శించేందుకు వీలుగా ఇక్కడ సాంస్కృతిక ప్రదర్శనలు, ఆహార స్టాళ్లతో పాటు పిల్లల వినోదం కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ప్రజలకు ఉచిత ప్రవేశం కల్పించారు. హస్తకళాకృతులను కొనుగోలు చేసి హస్తకళాకారులను ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు.

ఐఎన్‌టీఎస్‌వో ఒలంపియాడ్‌లో శ్రీచైతన్య విజయభేరి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశవ్యాప్తంగా మూడు నుంచి పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఐఎన్‌టీఎస్‌వో ఒలంపియాడ్‌లో ఆలిండియా నెంబర్‌వన్‌గా శ్రీచైతన్య విద్యాసంస్థ విజయభేరి మోగించింది. అఖిల భారత స్థాయిలో ఐఎన్‌టీఎస్‌వో 150 ల్యాప్‌టాప్‌లను ప్రకటించగా అత్యధికంగా 96 (64 శాతం) మంది శ్రీచైతన్య విద్యార్థులే సాధించారు. ఐఎన్‌టీఎస్‌వో 750 ట్యాబ్‌లను ప్రకటిస్తే 472 (63 శాతం) శ్రీచైతన్య విద్యార్థులే పొందారని శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టాప్ ఐదు ర్యాంకుల్లో 58 శాతం ర్యాంకులు, మెడల్స్‌లో 61 శాతం తమ విద్యార్థులే సాధించారని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా మరే ఇతర విద్యాసంస్థ ఇంతటి అత్యుత్తమ ఫలితాలు సాధించలేదని వివరించారు. విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యా యులను శ్రీచైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మెన్ బిఎస్ రావు అభినందించారు.

పారిశ్రామిక రంగంలో మరింత సాధికారత

ముచ్చర్ల, కొంగరకలాన్, ఎలిమినేడులో కొత్త పరిశ్రమలు

- మోడీ ఇచ్చిన హామీలేమయ్యాయ్..?:

పురపాలక శాఖ మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణ పారిశ్రామిక రంగంలో మరింత సాధికారత సాధించేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. సంక్షేమం, అభివృద్ధి, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువైన తీరు, చేపట్టాల్సిన అభివృద్ధిపై చేపట్టిన ప్రగతి నివేదన యాత్రను టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి చేపట్టగా.. ముగింపు సభను శనివారం రంగారెడ్డి జిల్లా, పెద్ద అంబర్‌పేట మున్సిపల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. నియోజకవర్గంలో కొనసాగుతున్న ప్రగతి నివేదన యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని, సాధారణంగా ఇలాంటి పాదయాత్ర ప్రతిపక్ష పార్టీలు చేస్తాయని, కానీ అధికార పార్టీ నుంచి పాదయాత్ర చేసిన ఎమ్మెల్యే తనయుడు అసలైన ప్రజానాయకుడు ప్రశాంత్ కుమార్‌రెడ్డి అని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, అందుకు ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. 2014లో తెలంగాణ తలసరి ఆదాయం 1,24,000 నుంచి మూడు లక్షల 17వేలకు చేరిందని తెలిపారు. పారిశ్రామిక రంగంలో మరింత ముందుకు వెళ్తుందన్నారు. ముచ్చర్ల, కొంగర్ కలాన్, ఎలిమినేడులలో ఫార్మా కంపెనీలు, వాట్స్ కాన్, ఏరోస్పెస్ పరిశ్రమలు పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చాయని తెలిపారు. పుట్టిన ప్రతి పిల్లవాడి నుంచి ముసలివారి వరకు తెలంగాణ ప్రభుత్వం నుంచి ఏదో ఒక లబ్ధి పొందుతున్నారనన్నారు. ఇంటి స్థలం, ఇల్లు లేని నిరుపేదల కోసం గృహలక్ష్మి పథకం ద్వారా మూడు లక్షల ఆర్థిక సహాయాన్ని అందించడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. నల్లధనం వెలికి తీస్తామని, పేదల అకౌంట్లో డబ్బులు వేస్తామని, 18 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఎన్నికల్లో మోడీ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చి తొమ్మిదేండ్లు గడిచినా ప్రజలకు, నిరుద్యోగులకు చేసిందేమీ లేదన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముకుంటూ ఉన్న ఉద్యోగులను తొలగిస్తున్నారన్నారు. ఇటీవల లీకైన పరీక్ష పత్రాలు వల్ల విద్యార్థులు నష్టపోవద్దని పరీక్షలను రద్దు చేశామని, దీనిని రాజకీయంగా వాడుకొని లబ్ధి పొందడానికి బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చకుండా ఆ పార్టీ నేతలు ధర్నాకు దిగడం సిగ్గుచేటన్నారు.

కారు గ్యారేజ్‌లో అగ్నిప్రమాదం

- సెక్యూరిటీ గార్డు సజీవ దహనం
- అబిడ్స్ పరిధిలో ఘటన

నవతెలంగాణ- సుల్తాన్‌బజార్

హైదరాబాద్ కింగ్ కోఠిలోని కామినేని ఆస్పత్రి పక్కన ఉన్న వినాయక్ ఆటో గ్యారేజ్‌లో అగ్నిప్రమాదం జరిగి కార్వాన్‌కు చెందిన బి.సంతోష్(42) సజీవదహనం అయ్యాడు. ఈ ఘటనలో మూడు కార్లు పూర్తిగా, నాలుగుకార్లు పాక్షికంగా ధ్వంసమయ్యాయి. ఆ ప్రాంతంలోని దుకాణదారులు తెలిపిన వివరాల ప్రకారం.. కామినేని ఆస్పత్రి పక్కన కొన్ని ఏండ్లుగా వినాయక్ ఆటో గ్యారేజ్‌ను బి.వినయ్ నడుపుతున్నాడు. ఈ గ్యారేజ్‌లో పాత వాహనాలను, పాడైన వాహనాలను రిపేర్ చేస్తుంటారు. దాదాపు 50కుపైగా వాహనాలు ఉన్న ఈ గ్యారేజ్‌లో సెక్యూరిటీగా ఏ టూ జెడ్ కంపెనీకి చెందిన ఇద్దరు వాచ్‌మెన్‌లు పనిచేస్తున్నారు. రాత్రి డ్యూటీకి వచ్చిన సంతోష్ శుక్రవారం రాత్రి గ్యారేజ్‌లోని మెర్సిడెజ్ కారులో పడుకున్నాడు. రాత్రి ఒంటి గంట సమయంలో ఒక్కసారిగా గ్యారేజ్‌లో మంటలు చెలరేగి సంతోష్ సజీవ దహనం అయ్యాడు. దట్టంగా చెలరేగిన మంటలతో పరిసర ప్రాంత దుకాణదారులు అబిడ్స్ పోలీసులకు, అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. వెంటనే గౌలిగూడ అగ్నిమాపక కేంద్రం ఫైర్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. అనంతరం బయటపడిన సంతోష్ శవాన్ని అబిడ్స్ పోలీసులు ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసును దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

సాఫ్ట్‌వేర్ కుటుంబం ఆత్మహత్య

- ప్రభుత్వానికి పిల్లల అనారోగ్య సమస్యలే కారణం..





కాప్రా-నవతెలంగాణ

అనారోగ్య సమస్యలు, పిల్లల బుద్ధిమాంద్యం సమస్య వల్ల సాఫ్ట్‌వేర్ కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. భార్యాభర్తలు, ఇద్దరు పిల్లలు విషం తాగి చనిపోయారు. ఈ ఘటన హైదరాబాద్ కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ తెలిపిన వివరాల ప్రకారం..

గాదె సతీష్ (39), అతని భార్య గాదె వేద(35), కుమారులు గాదె నిషికేత్(9), గాదె నిహాల్ (5)తో కలసి కందిగూడలోని క్రాంతి పార్క్ రాయల్ అపార్ట్‌మెంట్లో బి107 ఫ్లాట్లో నివసిస్తున్నారు. గాదె సతీష్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. అతని భార్య వేద గృహిణి. ఇద్దరు పిల్లలకు బుద్ధిమాంద్యం సమస్య ఉంది. పెద్ద కుమారుడు నిషికేత్ స్థానికంగా ఉన్న భవిన్స్‌లో నాలుగో తరగతి చదువుతుండగా, చిన్న కుమారుడు నిహాల్ ఆర్టిజన్ స్కూల్లో చదువుతున్నాడు. పిల్లల ఆరోగ్యం మెరుగవ్వక పోవడంతో తల్లిదండ్రులు తీవ్ర మానసిక వేదనకు గురయ్యారు. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం ఇంట్లో పిల్లలకు విషం తాగించి వారూ తాగి ఆత్మహత్య చేసుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆవిర్భావ సభ విజయవంతానికి

- 12 కమిటీలునాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో భారీ ఏర్పాట్లు
- టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్

నవతెలంగాణ-హైదరాబాద్

తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు 12 కమిటీలను ఏర్పాటు చేసినట్టు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ప్రకటించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగే 41వ ఆవిర్భావ వేడుకలకు దాదాపు 15 వేల మంది హాజరుకానున్నట్టు చెప్పారు. శనివారం ఎన్టీఆర్‌భవన్‌లో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జీ కంభంపాటి రామ్మోహన్‌రావుతో ఆహ్వాన కమిటీల నాయకులతో బేటీ అయ్యారు. పార్టీ ప్రతినిధుల సభకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని చెప్పారు. తెలుగు రాష్ట్రాలు, అండమాన్ నికోబార్ దీవుల వేలాది మంది ప్రతినిధులు రానున్నట్టు వివరించారు. సభకు వచ్చే ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలియజేశారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నివాసం నుంచి నేరుగా ఎన్టీఆర్ ఘాట్‌కు వెళతారనీ, అక్కడ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్‌కు నివాళులను అర్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, జాతీయ అధికార ప్రతినిధులు నన్నూరి నర్సిరెడ్డి, తిరునగరి జ్యోత్స్న, రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, రాష్ట్ర నాయకులు అశోక్ కుమార్ గౌడ్, అలీ మస్కతి, పి. సాయిబాబా, పర్లపల్లి రవీందర్, ఎ.వి. రమణ, షకీలారెడ్డి, బుగిడి అనూప్, బండారి వెంకటేశ్, రాంనారాయణ, డాక్టర్ ఏఎస్ రావు, సూర్యదేవర లత, లీలావతి, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

నలుగురు నిందితుల 3 రోజుల కస్టడీకి కోర్టు అనుమతి

- పేపర్ లీకేజీ కేసుపై నాంపల్లి కోర్టులో విచారణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజ్ కేసుపై నాంపల్లి కోర్టులో విచారణ జరిగింది. నలుగురు నిందితులను 3 రోజుల కస్టడీకి కోర్టు అనుమతిచ్చింది. ఏ1 ప్రవీణ్, ఏ2 రాజశేఖర్, ఏ4 డాక్యా, ఏ5 రాజేశ్వర్‌కు కస్టడీలోకి పోలీసులు తీసుకోనున్నారు. ఆదివారం నుంచి మంగళవారం వరకు నిందితులను సిట్ విచారించనుంది. ఈ కేసులో ఏ10 షమీమ్, ఏ11 సురేష్, ఏ12 రమేష్ కస్టడీ పిటిషన్‌ను కోర్టు వాయిదా వేసింది. ఈ కేసులో మొత్తం 19మంది సాక్షులను సిట్ విచారించింది. ఫిర్యాదుదారుడు అసిస్టెంట్ సెక్రటరీ సత్యనారాయణ, కాన్ఫిడెన్షియల్ సెక్షన్ అధికారి శంకరలక్ష్మిని సిట్ సాక్షులుగా చేర్చింది. ప్రవీణ్, రాజశేఖర్ వద్ద పనిచేసిన జూనియర్ అసిస్టెంట్‌లను, కర్మన్‌ఘాట్‌లోని ఆర్ స్క్వేర్ హోటల్ యజమాని, సిబ్బందిని సిట్ సాక్షులుగా చేర్చింది.

బండి సంజయ్‌కి మరోసారి నోటీసులు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కి సిట్ మరోసారి నోటీసులు జారిచేసింది. ఆదివారం తమ ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. పేపర్ లీకేజ్ విషయంలో చేసిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని, ఆధారాలను సమర్పించాలని నోటీసులో పేర్కొన్నారు. గత మంగళవారం బండి సంజయ్‌కి సిట్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో తాను ఢిల్లీలో ఉన్నానని, హాజరు కాలేనంటూ సిట్ అధికారులకు బండి లేఖ రాశారు. ఈ నేపథ్యంలో తాజాగా మరోసారి సిట్ అధికారులు ఆయనకు నోటీసులు జారీచేశారు.

కరోనాపై జాగ్రత్తలు విధిగా పాటించాలి రాష్ట్రానికి కేంద్రం లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశవ్యాప్తంగా కరోనా కేసులు క్రమేణా పెరుగుతున్నాయి. గడిచిన 140 రోజుల్లో అత్యధికంగా ఒక్క రోజులో 1,580 కేసులు నమోదు కావడం, ఆరుగురు మరణించడంతో కరోనా జాగ్రత్తలు విధిగా పాటించాలని కేంద్రం రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్యశాఖ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి శనివారం లేఖ రాసింది. మార్చి 27వ తేదీన అన్ని రాష్ట్రాలతో కేంద్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తుందనీ, ఏప్రిల్ 10, 11వ తేదీల్లో దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్ నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపింది. గత రెండు రోజులుగా దేశంలో కరోనా కేసుల సంఖ్యలో పెరుగుదల మొదలైందని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఈ కేసులతో పాటు ఒక్కరోజే కరోనా వల్ల ఆరుగురు చనిపోయారని స్పష్టం చేసింది. వారిలో ముగ్గురు మహారాష్ట్రకు చెందిన వారు కాగా, కర్నాటక, రాజస్థాన్, ఉత్తరాఖండ్‌కు చెందిన వారు ఒక్కొక్కరు చొప్పున ఉన్నారని ఆ లేఖలో పేర్కొంది. పాజిటివ్ రేటు 1.33 శాతంగా ఉండగా, మరణాల రేటు 1.23గా నమోదయింది.

రాహుల్ గాంధీపై అనర్హత అప్రజాస్వామికం

- ఓయూ ప్రొఫెసర్స్
- రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల నిరసన



నవతెలంగాణ-ఓయూ

బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాహుల్ గాంధీపై ఎన్ని కుట్రలు చేసినా ఆయన్ని ప్రజల నుంచి వేరు చేయలేరని, రాహుల్‌పై అనర్హత వేటు అప్రజాస్వామికమని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు అన్నారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం, పార్లమెంటు నుంచి బహిష్కరించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని ప్రొఫెసర్స్ గాలి వినోద్ కుమార్, కొండ నాగేశ్వరరావు, కాశిం సార్, వెంకటదాసు, టెక్నికల్ ఉద్యోగుల సంఘం విజయకుమార్ అన్నారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటును నిరసిస్తూ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చేశారు. మోడీ దిష్టిబొమ్మలు దహనం చేశారు. ఓయూలో కాంగ్రెస్ నేత, నిరుద్యోగ జేఏసీ చేనాగని దయాకర్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఎదుట నిరసన తెలియజేశారు. ఎన్టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మేడ శ్రీనివాస్ మరియు ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి సత్య, ఉదయ్ కుమార్ బషీర్‌బాగ్ అధ్యాపక ఫ్యాకల్టీ దుబ్బా రంజిత్ ఆర్.ఎన్. శంకర్ పీడీఎస్‌యు అధ్యక్షుడు గడ్డం శ్యామ్, పరిశోధక విద్యార్థులు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ ఖమ్మం నగరంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ముందుగా పట్టణంలో దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు, అశ్వారావుపేట, ములకలపల్లి, బూర్గంపాడులో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు.

కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించండి

- కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించండి
- ఏప్రిల్ 1 నుంచి వర్తించేలా ఉత్తర్వులు జారీ చేయాలి
- సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు, అధ్యాపకుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులతోపాటు వైద్య ఆరోగ్య శాఖ, ఇతర శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి రెగ్యులరైజ్ అయ్యేలా ఉత్తర్వులను జారీ చేయాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు శనివారం ఆయన లేఖ రాశారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామంటూ 2023-24 బడ్జెట్ ప్రసంగంలో ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. ఈనెల 25వ తేదీ ముగిసినా రెగ్యులరైజేషన్ ఉత్తర్వులు విడుదల కాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ పనుల ఒత్తిడిలో ఉండి సీఎం కేసీఆర్ ఈ అంశంపై దృష్టి పెట్టలేదని తెలిపారు. ఆలస్యం అమృతం విషం అన్న నానుడి ముఖ్యమంత్రికి తెలియనిది కాదని పేర్కొన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులు, అధ్యాపకులను ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి రెగ్యులర్ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించేందుకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేసేందుకు తగు ఆదేశాలివ్వాలని కోరారు.

రాహుల్‌పై వేటు నిరంకుశచర్య: వైఎస్ షర్మిల

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రతిపక్షాల గొంతునొక్కడం, కక్షసాధింపు చర్యలకు దిగడం ప్రజాస్వామ్యంలో తగదని వైఎస్ఆర్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ గారిపై అనర్హత వేటు ప్రజాస్వామ్యానికి బ్లాక్ డే అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. వాదనలు వినిపించేందుకు రాహుల్ గాంధీకి 30 రోజుల సమయం ఉన్నా లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం నిరంకుశ చర్య అని విమర్శించారు.

రాహుల్‌గాంధీపై వేటుకు నిరసనగా

నేడు గాంధీభవన్‌లో దీక్ష

టీపీసీసీ కార్యవర్గంలో నిర్ణయం

- ప్రతి కార్యకర్త పాల్గొనాలి : రేవంత్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాహుల్‌గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా ఏఐసీసీ ఆదేశాల మేరకు ఆదివారం గాంధీభవన్ ఆవరణంలోని గాంధీవిగ్రహం వద్ద నిరసన చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. శనివారం హైదరాబాద్‌లోని ఇందిరాభవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి అధ్యక్షతన టీపీసీసీ కార్యవర్గం సమావేశమైంది. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ నిరసన దీక్షలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు తప్పకుండా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇది అత్యంత కీలకమైన సమయమన్నారు. ఇలాంటి సమయంలో మనం కలిసికట్టుగా పోరాటం చేయాలని కోరారు. రాహుల్‌గాంధీ పై మోడీ ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నదని విమర్శించారు. భారత్ జోడో యాత్రతో రాహుల్‌గాంధీ ప్రజలతో మమేకం కావడం, పార్లమెంట్‌లో ఆదానీ కుంభకోణాలను నిలదీయడంతో బీజేపీ ప్రభుత్వం తట్టుకోలేకపోతున్నదని చెప్పారు. హిండెన్‌బర్గ్ షేర్ల కుంభకోణాన్ని బయటకు తీయడంతోనే కేంద్ర ప్రభుత్వం చర్యలకు పాల్పడిందన్నారు. 2019 కర్నాటకలో రాహుల్‌గాంధీ మాట్లాడిన రాజకీయ ప్రసంగాన్ని ఆసరా చేసుకుని కేసు వేసిందని గుర్తు చేశారు. దొంగల పేర్ల వెనుక మోడీ ఉంటుందన్న అనుమానాన్ని రాహుల్ గాంధీ వ్యక్తం చేశారని తెలిపారు. ఆ కేసు వేసిన వ్యక్తి కూడా తర్వాత కేసు పెండింగ్‌లో పెట్టమని పిటిషన్ దాఖలు చేశారని చెప్పారు. రాహుల్‌గాంధీకి ప్రజల్లో పలుకుబడి పెరగడంతో కుంభకోణాల సర్కారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నదని చెప్పారు.

ఆదానితో మోడీ వ్యాపారం సంబంధాలు బయటపెట్టాలి : మధుయాష్కీ

అదానీతో మోడీకి ఉన్న వ్యాపార సంబంధాలు ఏంటో బయట పెట్టాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీగౌడ్ డిమాండ్ చేశారు. ఎల్ఐసీ, ఎస్‌బీఐకి ఎంత నష్టం జరిగిందో సమాధానం చెప్పాలన్నారు. రాహుల్ గాంధీపై బీజేపీ పార్లమెంటులో తప్పుడు ఆరోపణలు చేసిందని విమర్శించారు. స్పీకర్ కనీసం వివరణ ఇచ్చే అవకాశం కూడా ఇవ్వలేదన్నారు. గుజరాత్‌లో మోడీ క్యాబినెట్‌లో శిక్ష పడ్డ వ్యక్తి మంత్రిగా ఎలా కొనసాగారని ప్రశ్నించారు. కోర్టు జడ్జిమెంట్ సస్పెండ్‌లో ఉండగా స్పీకర్ ఎలా నిర్ణయం తీసుకుంటారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో సీనియర్ నేతలు వి. హనుమంతరావు, అంజన్‌కుమార్ యాదవ్, జి. నిరంజన్, వినోద్‌రెడ్డి, సంగిశెట్టి జగదీష్, అజ్మతుల్లా హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ విమానాశ్రయంలో ఖర్గేను కలిసి ముఖ్యనేతలు

కర్నాటకలోని ఓ కార్యక్రమంలో పాల్గొని ఢిల్లీకి బయలుదేరుతున్న సమయంలో శంషాబాద్ విమానాశ్రయంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే గంటసేపు అక్కడే ఆగిపోవాల్సి వచ్చింది. దీంతో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డితోపాటు రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, ఇతర ముఖ్యనాయకులు ఖర్గేను కలిసిశారు. తాజా రాజకీయాలపై చర్చించారు. ఖర్గేతోపాటు కర్నాటక పీసీసీ అధ్యక్షులు డీకే శివకుమార్ ఉన్నారు. ఇప్పటివరకు 31 నియోజక వర్గాలలో పాదయాత్ర చేసినట్లు ఖర్గేకు రేవంత్ వివరించారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమం బాగా జరుగుతున్నదని తెలిపారు. మోడీ, బీజేపీ చేస్తున్న అప్రజాస్వామిక పాలనపై ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి అంశాన్ని ఉపయోగించుకోవాలని ఈసందర్భంగా ఖర్గే దిశానిర్దేశం చేశారు.

కులగణన చేయాలంటే తప్పా :
బండికి పొన్నం ప్రభాకర్ ప్రశ్న

కుల, జనగణన చేయాలంటూ రాహుల్‌గాంధీ అడిగితే..దానికి బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్, ఎంపీ లక్ష్మణ్ క్షమాపణ అడగడం సిగ్గు చేటని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. కులగణను సుప్రీం కోర్టుకెళ్లి అడ్డుకున్నదని బీజేపీ కాదా? అని ప్రశ్నించారు. మండల్ కమిషన్‌ను వ్యతిరేకిస్తూ...కమండలాలు పట్టుకుని ఓబీసీ రిజర్వేషన్లు అడ్డుకుంది ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు.

రాహుల్ అనర్హత వేటును నిరసిస్తూ...
కాంగ్రెస్ మహిళా నేతలు బీజేపీ ఆఫీస్ ముట్టడి

రాహుల్‌గాంధీ అనర్హత వేటును నిరసిస్తూ...మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు నేతృత్వంలో బీజేపీ కార్యాలయాన్ని ముట్టడికి యత్నించింది. వారిని పోలీసులు అడ్డుకున్నారు. అరెస్టు చేసిన వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించారు.

కొత్త మెడికల్ కాలేజీల పనులు వేగవంతం చేయాలి

- తొమ్మిది కాలేజీలకు ఎన్ఎంసీ నుంచి అనుమతులు వచ్చేలా చూడాలి
- రెండు మూడు రోజుల్లో 1,442 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల మెరిట్ లిస్టు : మెడికల్ కాలేజీల సమీక్షలో మంత్రి హరీశ్ రావు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఈ ఏడాది కొత్తగా ఏర్పాటు చేయబోయే తొమ్మిది మెడికల్ కాలేజీల పనులు వేగవంతం చేయాలని ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ ఏడాదికిగాను రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయబోయే మెడికల్ కాలేజీల పై శనివారం హైదరాబాద్‌లో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 9 మెడికల్ కాలేజీలు ప్రారంభించే లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 67 మందికి పదోన్నతులిచ్చినట్టు మంత్రి చెప్పారు. 210 మంది అసోసియేట్ ప్రొఫెసర్లకు వారం రోజుల్లో కౌన్సిలింగ్ ద్వారా పోస్టింగ్ ఇవ్వాలని నిర్ణయించినట్టు చెప్పారు. 1,442 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి సంబంధించి రెండు మూడు రోజుల్లో ప్రొవిషనల్ మెరిట్ లిస్టు విడుదల చేసి, 10 రోజుల్లో తుది నియామక పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కౌన్సిలింగ్ నిర్వహించి 9 మెడికల్ కాలేజీల్లో వీరిని నియమించాలన్నారు. 9 మెడికల్ కాలేజీల విషయంలో సమన్వయం కోసం మంత్రులు ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, అజయ్ కుమార్, పలు జిల్లా కలెక్టర్లతో హరీశ్ రావు మాట్లాడారు. ఈ కాలేజీల్లో వైద్య విద్యార్థులకు అవరమయ్యే హాస్టల్ వసతి సహా అన్ని కల్పించాలని అధికారులను ఆదేశించారు. తరగతులు ప్రారంభమయ్యే నాటికి అవసరమైన ఫర్నీచర్, పరికరాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది కరీంనగర్, ఖమ్మం, కామారెడ్డి, వికారాబాద్, జనగాం, నిర్మల్, భూపాలపల్లి, సిరిసిల్ల, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఎంబీబీఎస్ విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేలా అన్ని చర్యలు తీసుకోవాలని చెప్పారు. అన్ని కాలేజీలు నేషనల్ మెడికల్ కమిషన్ నుంచి అనుమతులు పొందేలా సిద్ధంగా ఉండాలన్నారు.

పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే క్లియర్ చేయాలని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మంత్రి ఈ సందర్భంగా కోరారు. మెడికల్ కాలేజీల పనులు వేగవంతం చేసేందుకు గాను, ఈనెల 28న ఆ తొమ్మిది జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, కాలేజీల ప్రిన్సిపాల్స్, ఇంజినీర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించబోతున్నట్టు తెలిపారు. వచ్చే వారం రోజుల్లో 9 కొత్త మెడికల్ కాలేజీలు.

రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు దుర్మరణం

- ఖమ్మంజిల్లాలో నలుగురు..
- సూర్యాపేట జిల్లాలో ఇద్దరు కూలీలు





నవతెలంగాణ-ముదిగొండ/వైరా/ మునగాల

వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో శనివారం ఆరుగురు మృతిచెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఖమ్మం జిల్లాలో నలుగురు, సూర్యాపేట జిల్లాలో ఇద్దరు కూలీలు చనిపోయారు. వివరాలు ఇలా ఉన్నాయి..ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామానికి చెందిన పోతునూక శివరామకష్ణ(23), పగిళ్ల ఉదయ్ కుమార్(21) పోలగాని రవీందర్ గ్రామం నుంచి పనిమీద బైక్‌పై శుక్రవారం రాత్రి ఖమ్మం బయలుదేరారు. ఖమ్మం నగరలోని చర్చి కాంపౌండ్ ఫ్లైఓవర్ దిగుతుండగా వాహనం నడుపుతున్న రవీందర్ వెనక్కి చూడటంతో బైక్ అదుపుతప్పి ఫుట్ పాత్ ఎక్కి 30 మీటర్ల వరకు దూసుకుపోయింది. దీంతో ఉదయ్ కుమార్, శివరామకృష్ణ అక్కడికక్కడే మృతిచెందారు. రవీందర్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. రోడ్డంతా రక్తంతో నిండిపోయింది. పోలగాని రవీందర్‌కు ఖమ్మంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పారు. మేడేపల్లి గ్రామంలో విషాదం అలుముకుంది. డిగ్రీ చదివిన ఈ ముగ్గురూ మంచి స్నేహితులు. ఆయా కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఎదిగిన కుమారులు అకాల మరణం చెందడంతో ఆ తల్లిదండ్రుల గోస అంతా ఇంతా కాదు. సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

దంపతులను ఢీకొట్టిన లారీ

సత్తుపల్లికి చెందిన యువ దంపతులు రంగా సుభాష్(38), రోజా(34) శనివారం ఉదయం స్కూటీపై హైదరాబాద్ వైపు వెళుతుండగా మధిర క్రాస్ రోడ్డు వద్ద వెనుక నుంచి టిప్పర్ ఢీకొట్టింది. వారిద్దరినీ కొంతదూరం ఈడ్చుకెళ్లింది. దాంతో తీవ్రంగా గాయపడిన భార్యాభర్తలు అక్కడికక్కడే మృతిచెందారు. వైరా ఏసీపీ రెహమాన్, ఎస్ఐ ఎస్.వీరప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతుల వివరాలు సేకరించి బంధువులకు సమాచారం అందించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరు కూలీలు ..

సూర్యాపేట జిల్లా మునగాల మండల పరిధిలోని ల సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో ఇద్దరు కూలీలు మృతిచెందారు. నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన తుమ్మల ధనమ్మ, నేలమర్రి వినోద(30), చెవుల రోషమ్మ(50) జీఎంఆర్ సంస్థ పనుల్లో దినసరి కూలీలుగా పనిచేస్తున్నారు.

ఆకుపాముల సమీపంలో జాతీయ రహదారి మధ్య డివైడర్‌లోని చెట్ల కొమ్మలను కత్తిరించి ట్రాక్టర్ ట్రాలీలో వేస్తుండగా.. విజయవాడ వైపు వెళ్తున్న లారీ ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నేలమర్రి వినోద అక్కడికక్కడే మృతిచెందింది. తీవ్రంగా గాయపడిన తుమ్మల ధనమ్మ, చెవుల రోషమ్మను మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.



ధనమ్మ పరిస్థితి విషమించి చనిపోయింది. రోషమ్మ పరిస్థితి కూడా విషమంగానే ఉన్నట్టు సమాచారం. నిరుపేదలైన కూలీలు పొట్ట కూటి కోసం పనికి వెళ్లి ప్రాణం కోల్పోవడంతో కుటుంబాలు కన్నీరుమున్నీరవుతున్నాయి. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగింది. కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. మృతదేహాలను కోదాడ ఆస్పత్రికి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ నరేశ్ తెలిపారు.

ప్రమాద స్థలాన్ని ఎస్పీ రాజేంద్రప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ తప్పిదాలు. అజాగ్రత్త వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. లారీ డ్రైవర్ తప్పిదం వల్లే ఈ ప్రమాదం జరిగిందన్నారు. ఎస్పీ వెంట కోదాడ డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి, మునగాల సర్కిల్ సీఐ ఆంజనేయులు, ఎస్ఐ లోకేష్, సిబ్బంది ఉన్నారు

సంపాదకీయం


ఈ చీకటిని చెరిపేద్దాం

"X=Y
చీకటి పడింది
చీకటి పడింది
చీకటి పడింది

వెతకాలిక వెలుతురు దారులనూ, ద్వారాలనూ..." అంటూ నిన్నటి సంఘటనకు స్పందించాడు ప్రముఖ కవి సీతారాం. చీకటి పడుతూ వస్తూన్న స్థితి నుండి ఇప్పుడంతా చీకటి కమ్మేసింది. ఇది ఏ ఒక్కరికో

ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపైకి ఉసిగొల్పి కక్ష తీర్చుకోవటం ఈ ప్రభుత్వకాలంలో మరింత నగ్నంగా జరుగుతోంది. సి.బి.ఐ., ఈడీ, ఐటీ కేసులలో 95శాతం విపక్షనేతలపైనే కావటం యాదృచ్ఛికం కాదు. ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా ఏ పార్టీతో గెలిచినా తనవైపునకు తిప్పుకునేందుకు వీటిని నిర్లజ్జగా వినియోగించడం చూస్తూనే ఉన్నాం. ఒకవైపు దోచుకుంటున్నవాళ్లకు అండగా నిలుస్తూ, ప్రశ్నించే వారిపై ఇలాంటి దాడులకు పాల్పడటం దుర్మార్గం.

పదుగురికో చెందిన చీకటికాదు. ఎవరైనా అలా అనుకుంటే అమాయకత్వమూ అజ్ఞానమే అవుతుంది. మార్టిన్ నీమోల్లర్ వందేండ్ల క్రితమే జర్మన్‌లో నాజీల గురించి చెప్పిన మాటలు ఇప్పుడు అక్షరాలా వర్తిస్తాయి. "వాళ్ళు మొదట కమ్యూనిస్టుల కోసం వచ్చారు, నేను కమ్యూనిస్టును కాను కాబట్టి మాట్లాడలేదు, తర్వాత వాళ్ళు యూదుల కోసం, ఆ తర్వాత కార్మిక నాయకుల కోసం వచ్చారు, క్యాథలిక్కుల కోసం వచ్చారు, నేను కాదు కాబట్టి మాట్లాడలేదు. చివరికి వాళ్ళు నా కోసం వచ్చారు, అప్పటికి నా కోసం మాట్లాడేందుకు ఎవరూ మిగలలేదు" అని చెప్పారాయన... ఇప్పుడూ అంతే అవుతుంది. అవును... మనం మౌనంగా ఉంటే అదే జరుగుతుంది. వాళ్ళు మనదగ్గరికీ వస్తారు. ఇక గొంతెత్తకపోతే మన బతుకులూ, భవితా విధ్వంసమవుతాయి. దేశంలో ఇప్పటికీ మిగిలివున్న ప్రజాస్వామిక విలువల్ని కాపాడుకోవాలి. నియంతల దుర్మార్గాలకు కాలం చెల్లిందని నిరూపించాలి.



కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీకి సూరత్ కోర్టు రెండేళ్ల శిక్ష విధించిన కారణంగా ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ గెజిట్ విడుదల చేశారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 8కి అనుగుణంగా ఈ నిర్ణయం జరిగిందని లోక్‌సభ సెక్రటరీ పేర్కొన్నారు. దీనితో సభ్యత్వం కోల్పోవటంతో పాటు, ఆరేండ్లు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం వర్తిస్తుంది. అసలు రాహుల్‌పై ఈ కేసులో శిక్షెందుకు పడిందంటే... "దొంగలందరికీ మోడీ అన్న పేరే ఎందుకుంది?" అని ప్రశ్నిస్తూ విమర్శించాడని. కానీ నీరవ్ మోడీ, లలిత్ మోడీ మొదలయిన వాళ్ళు వేల కోట్ల రూపాయలు బ్యాంకులకు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయి, అక్కడే హాయిగా ఉంటున్నారు మరి!

గతంలో ప్రతిపక్షాలు పరిపాలనలోని అవకతవకలను ఎండగడుతూ తీవ్రమైన విమర్శలే చేసేవారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో విమర్శ అత్యంత సహజమైనది. సమర్థత గల ప్రభుత్వమైతే ఎదుర్కోవాలి. లేదా సమాధానం చెప్పాలి. కానీ అసలు ప్రతిపక్షాలను లేకుండా, గొంతెత్తకుండా చేస్తామనుకోవటం నియంతృత్వ లక్షణం. ఇదే తరహాలో కేసులు పెట్టి మూసేయాలనుకుంటే పార్లమెంట్‌లో అనేకమంది సభ్యులు క్రిమినల్ కేసులు ఎదుర్కొంటూ ఉన్నారు. వారందరికీ శిక్ష పడేట్టు చేస్తే సభ సగం ఖాళీ అవుతుంది. ఇక ఆ మధ్య మన జాతిపిత గాంధీ బొమ్మను పిస్తోలుతో మళ్ళీ మళ్ళీ కాల్చి నాధూరాం గాడ్సే అమర్‌రహే అంటూ, గాంధీని దేశద్రోహి అంటూ నినాదాలు చేసిన ఎంపీలు, కాషాయి గుంపులకు ఎలాంటి శిక్షలు పడ్డాయి? చంపుతామని బహిరంగంగానే ప్రకటిస్తున్న వారిని ఏం చేస్తున్నాం మనం? నిజంగానే డబ్బు దోచుకున్న వాళ్ళు పారిపోతే ఎందుకు ఇప్పటి వరకూ తీసుకు రాలేకపోయాము. వేల కోట్ల రూపాయలు బ్యాంకుల నుండి, ఎల్ఐసి నుండి తీసుకున్న సొమ్ము ఒక్కరోజులోనే ఆవిరైపోయిన అదానీ షేర్ మాయాజాలంపై దేశాన్ని కాపాడే ప్రధాని, పాలకులూ మాట్లాడరెందుకు? కనీసం దర్యాప్తు కోసం కమిటీని కూడా వెయ్యటానికి పూనుకోని వాళ్ళు ఎవరికోసం పనిచేస్తున్నట్లు! వీటన్నింటి నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి చేస్తున్న చర్యలే ఇవన్నీ.

ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపైకి ఉసిగొల్పి కక్ష తీర్చుకోవటం ఈ ప్రభుత్వకాలంలో మరింత నగ్నంగా జరుగుతోంది. సిబిఐ, ఈడీ, ఐటీ కేసులలో 95శాతం విపక్షనేతలపైనే కావటం యాదృచ్ఛికం కాదు. ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా ఏ పార్టీతో గెలిచినా తనవైపునకు తిప్పుకునేందుకు వీటిని నిర్లజ్జగా వినియోగించడం చూస్తూనే ఉన్నాం. ఒకవైపు దోచుకుంటున్నవాళ్లకు అండగా నిలుస్తూ, ప్రశ్నించే వారిపై ఇలాంటి దాడులకు పాల్పడటం దుర్మార్గం. మొన్న మొన్నటి వరకూ రాహుల్ గాంధీని పప్పూ అంటూ హేళన చేసిన వారే ఈ రోజు ఆయనకు భయపడే పరిస్థితి వచ్చింది. భారత్ జోడో యాత్రకు వచ్చిన స్పందన కూడా వీరి ఆందోళనకు కారణమై ఉండవచ్చు. ఏది ఏమైనా నియంతలు తమ గోతిని తామే తవ్వుకుంటారన్నట్లుగా ప్రతిపక్షాల ఐక్యతనూ బలాన్నీ పెంచుతున్నారు. రాహుల్ గాంధీపై జరిగిన ఈ దాడిని ప్రతిపక్ష నేతలందరూ ఖండించారు. మోడీ నియంతృత్వానికి ఇది పరాకాష్ట అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, సంఘ్ పరివార్ హింసాత్మకదాడి ఇదని కేరళ ముఖ్యమంత్రి విజయన్ మొదలైన నేతలందరూ గళమెత్తారు. దేశ వ్యాపిత ఆందోళనకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. 'నేను సావర్కర్‌ను కాదు క్షమాపణ కోరడానికి.. నేను రాహుల్ గాంధీని' అని రాహుల్ ప్రతిస్పందించాడు. ఆనాడు నియంతృత్వంతో వ్యవహరించిన ఇందిరాగాంధీని ప్రజలు ఓడించారు. హిట్లర్ లాంటి నియంతలనే మట్టి కరిపించారు. ఇవి చరిత్ర నేర్పుతున్న పాఠాలు. ప్రజలు అవగాహనలోకి రాగానే ఎంతటివారినైనా నిలువరించగలుగుతారు. అందుకు చైతన్య పర్చటమే మన ముందున్న కర్తవ్యం. కమ్మిన చీకట్లు చెదరిపోక మానవు... సూర్యోదయం అనివార్యం.

రాహుల్ అనర్హత వేటులో అదానీ కోణం

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని లోక్‌సభ సభ్యత్వానికి అనర్హుడుగా ప్రకటిస్తూ సెక్రటరీ జనరల్ నోటిఫికేషన్ జారీ చేయడం ప్రధాని మోడీ హయాంలో ప్రజాస్వామ్యం దుర్దశకు తాజా తార్కాణం. కేంద్ర న్యాయశాఖామంత్రి కిరణ్ రిజిజు నిత్యం సుప్రీంకోర్టుపైనే దాడి చేస్తూ ఒత్తిడి పెంచుతుంటే లేదుగానీ, గుజరాత్‌లోని సూరత్‌లో ఒక జిల్లా మెజిస్ట్రేట్ ఇచ్చిన తీర్పును ఆగమేఘాల మీద అమలు చేయాలని హడావుడి పడటం విపరీతమే. అదేమంటే రాజ్యాంగం 102వ అధికరణం, ప్రజాప్రాతినిధ్య చట్టం 8వ సెక్షన్ ప్రకారం ఇది తప్పనిసరి చర్యలని సమర్థనకు దిగుతున్నారు. ప్రజా ప్రతినిధులకు రెండేండ్లు ఆపైన జైలుశిక్ష విధించబడితే, ఆ తీర్పును పై కోర్టులు నిలుపుచేయకపోతే(స్టే) వెంటనే వారి సభ్యత్వం రద్దవుతుందని వాదిస్తున్నారు. లోక్‌సభ ఆ స్థానాన్ని ఖాళీగా ప్రకటించడం, ఎన్నికల సంఘం ఎన్నికలు మొదలెట్టడం తర్వాతి దశలు. ఈ లోగా సుప్రీంకోర్టు లేదా హైకోర్టు గనక మేజిస్ట్రేట్ తీర్పుపై స్టే విధిస్తే అప్పుడు ఈ నోటిఫికేషన్ కూడా నిలచిపోతుంది. పై కోర్టు నేర నిర్ధారణ,శిక్ష అని రెండు భాగాలుంటాయి. ఈ రెండు భాగాలనూ నిలిపేస్తేనే రాహుల్‌కు ఉపశమనం లభిస్తుంది. అలాగాక కేవలం శిక్షను మాత్రమే నిలుపుచేస్తే ప్రయోజనం



తెలకపల్లి రవి

ఏదేమైనా ఇక్కడ సమస్య రాజకీయ నిరంకుశత్వం తప్ప నిబంధనలు కాదు. గతంలో కొంతమంది నాయకులు అవినీతి కేసుల్లో హత్య లైంగికదాడి వంటివాటిలో అనర్హత పాలై ఉండొచ్చు. కాని ఇక్కడ రాజకీయ విమర్శపై పరువు నష్టం తీసుకొచ్చి శిక్షపడ్డాక పై కోర్టుకు వెళ్లేందుకు కూడా వ్యవధి లేకుండా నోటిఫికేషన్ ఇవ్వడం నిస్సందేహంగా రాజకీయ కక్ష సాధింపే. దేశంలోని ప్రతిపక్షాలన్నీ ఈ చర్యను తీవ్రంగా ఖండించాయంటే కారణం అదే. ఇక్కడ సమస్య రాహుల్‌గాంధీదో అనర్హత వేటుదో మాత్రమే కాదు, ఈ సమయంలోనే ఈడీ దుర్వినియోగంపై కూడా 14 పార్టీలు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందు కేసు వేశాయి.

ఉండదని ఒక వాదన. శిక్షాకాలమే అనర్హతకు కొలబద్ద గనక రెండోభాగంతో సంబంధంలేదని మరో వాదన. సూరత్ కోర్టు పై కోర్టుకు వెళ్లడానికి నెలరోజుల వ్యవధినిస్తూ కేవలం శిక్ష అమలును మాత్రమే నిలిపేసింది. నేర నిర్ధారణ(కన్విక్షన్)ను అలాగే ఉంచింది. అయినా పైకోర్టు రెంటిపై స్టే ఇవ్వచ్చు. ఈ అవకాశం ఉన్నా ఆగమేఘాల మీద అనర్హుడుగా ప్రకటించడంలో రాజకీయ కుత్సితం స్పష్టమే. అదానీ మోడీ బంధాలపైన సాగుతున్న చర్చను దారి మళ్లించాలి. వీటినే డైవర్షన్ పాలిటిక్స్ అంటున్నారు. ఈ విషయమై తొలిసారి వివరంగా స్పందించిన రాహుల్ గాంధీ కూడా అనర్హత వేటు గురించి కన్నా కూడా అదానీని కప్పిపుచ్చి కాపాడే పన్నాగాలపైనే మాట్లాడారు.

అదే కారణమా?

మోడీ ప్రభుత్వ ఆశీస్సులు అనుబంధంతో హఠాత్తుగా ఆకాశానికి పడగలెత్తిన అదానీ వ్యాపార సామ్రాజ్యం హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత ఒక్కసారిగా కుదేలైంది. ఒక దశలో కొందరు భారతీయ బడా వ్యాపారులు పెట్టుబడులు పెట్టి ఆదుకున్నా అది చాలలేదు. మరింత దిగజారుతున్న సమయంలో అమెరికాలోని సిజిక్యుటి అనే అనే ఫైనాన్స్ సలహా కంపెనీ అధినేత రాజీవ్‌జైన్ రూ.15వేల కోట్లకు పైగా పెట్టుబడిపెట్టి ఆదుకున్నారు. ఈయన కంపెనీ పెట్టింది 2016లోనే కావడం గమనార్హం. తన లావాదేవీలతో మూడు రోజుల్లో వేల కోట్లు ఆర్జించిన వ్యాపార మాయాజాలం ఈయన స్వంతం. మరి ఈయన పతనమవుతున్న అదానీ కంపెనీలో ఎందుకు ఇంత భారీగా నిధులు సమకూర్చారు? డొల్ల కంపెనీల నుంచి ఇంత భారీ సహాయం అందడం వెనక ఎవరున్నారు? అనేది రాహుల్‌గాంధీ ప్రశ్న. ఈ ప్రశ్న తాను లోక్‌సభలో వేయడానికి ప్రయత్నిస్తే అవకాశం రాలేదని రాహుల్ చెబుతున్నారు. తర్వాత స్వయంగా స్పీకర్ ఓం బిర్లాను కలిసి అభ్యర్థించినా తానే ఆ అనుమతించలేనని ఆయన జవాబిచ్చారట. అదానీమోడీ బంధం గురించి మాట్లాడుతున్నాను కనుకనే, తన దగ్గర ఆ ఇరవై వేల కోట్ల వెనక ఎవరున్నారో చెబుతాను గనకనే వరుసగా అనేక అస్త్రాలు ప్రయోగించారని రాహుల్ విమర్శ. లండన్‌లో ఏదో మాట్లాడాననీ, మోడీ పేరిట బీసీలను అవమానించానని, సభను అగౌరవపరిచానని రకరకాల ఆరోపణలు అందుకే చేస్తున్నారని స్పష్టం చేశారు. లండన్‌లో భారత ప్రజాస్వామ్య సవాళ్లలో విదేశీ జోక్యాన్ని తాను కోరలేదని తొలిసారి సూటిగా స్పష్టం చేశారు. ఆ ప్రసంగం చూసిన వారెవరికైనా ఇది తెలుస్తుంది. ఇది మా అంతర్గత సమస్య మేము చూసుకోవాలసింది అని మాత్రమే ఆయనన్నారు. బీజేపీ మోడీని వెనకేసుకురావచ్చు గాని భ్రష్టుడైన వ్యాపారవేత్త అదానీ కొమ్ముకాయడమెందుకని ఆయన ప్రశ్న. దేశంలో ప్రజాస్వామ్యం ఎంతటి ప్రమాదం ఎదర్కొంటున్నదో చెప్పడానికి ఈ అనర్హత ప్రహసనం చాలని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంలో తనకు అండగా నిలిచి మోడీ ప్రభుత్వ కక్ష పూరిత వైఖరిని ఖండించిన ప్రతిపక్షాలకు కృతజ్ఞతలు తెలిపారు. తనను ఎనిమిదేళ్ళు కాదు జీవితమంతా అనర్హుడిగా ప్రకటించినా ఎంతకాలం జైలులో పెట్టినా లొంగిపోకుండా పోరాడుతుంటానని దృఢంగా సవాల్ చేశారు. ఒక విలేకరి వేసిన ప్రశ్నకు స్పందిస్తూ మీరు కావాలంటే బీజేపీ బ్యాడ్జి తగిలించుకుని మాట్లాడండి గాని మీడియా ముసుగులో వారి తరపున మాట్లాడొద్దని ఆగ్రహించారు. గతంలోవలె మీడియా ప్రజాస్వామ్యం కోసం పోరాటంలో తోడుగావుండేవనీ, ఇప్పుడు ఆ పరిస్థితిలేదు గనక నేరుగా ప్రజల దగ్గరకు వెళ్లటమే మిగిలిన మార్గమని అన్నారు

అర్జంటు ప్రకటన అనివార్యమా?

ఈ మొత్తం మీడియా గోష్టిలో రాహుల్ కోర్టు తీర్పు తదుపరి చర్యల గురించి మాత్రం సూటిగా ప్రస్తావించకపోవడం యాదృచ్ఛికం కాదు. అందులో మళ్లీ ఏదైనా నెరుసు పట్టుకోవడానికి అవకాశమివ్వకుండా జాగ్రత్త పడివుండొచ్చు. అనర్హత అంశానికి వస్తే ఈ రోజున సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. రెండేండ్లు ఆపైన శిక్ష పడితే ప్రజాప్రతినిధులకు అనర్హత ప్రాప్తిస్తుందనే గత తీర్పును సవరించుకోవాలని ఇందులో కోరారు. ఎందుకంటే వాస్తవంగా రాజ్యాంగం 102వ అధికరణం గానీ, ప్రజాప్రాతినిధ్యచట్టం 8 గాని తీర్పురాగానే అనర్హత సంక్రమిస్తుందని సూటిగా చెప్పడం లేదు. షల్ బి డిస్‌క్వాలిఫైడ్ అంటే అనర్హులను చేయాలి అని మాత్రమే ఉంది. ప్రజాప్రాతినిధ్యచట్టం సెక్షన్8(4) కింద అనర్హత పాలైన ఎంఎల్ఏలు, ఎంపీలు పై కోర్టులో అప్పీలు చేసేందుకు మూడు మాసాల వ్యవధి ఉండేది. ఈ లొసుగును అడ్డుపెట్టుకుని గతంలో ప్రభుత్వాలు ఆ చర్యను చాలా కాలం సాగదీస్తూ వచ్చేవి. ఈ పరిస్థితి లాలూప్రసాద్ వర్సెస్ లిల్లీథామస్ కేసులో సుప్రీం కోర్టు విచారించింది. క్రిమినల్ కేసుల్లో శిక్ష పడిన వారికే వెంటనే అనర్హత రావాలని సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ ఖాన్‌విల్కర్ తీర్పునిచ్చి 8(4) కొట్టివేసింది. ఇందులో చిక్కులు ఉన్నాయనే భావనతో నాటి మన్మోహన్ సింగ్ యూపీఏ ప్రభుత్వం ఒక సవరణ ఆర్డినెన్సు తీసుకొచ్చింది. ఉన్నఫళాన అనర్హత అనే అంశాన్ని అందులో మార్చే ప్రయత్నం చేసింది. ఆ తరుణంలో లాలూ ప్రసాద్ యాదవ్, జయలలితతో సహా పలువురు ప్రముఖులు అనర్హత పాలైన పరిస్థితి. వారిని కాపాడటానికే ఈ ఆర్డినెన్సు తెచ్చారని వ్యాఖ్యలు విమర్శలు వచ్చాయి. యూపీఏ సర్కారులో చేరకపోయినా బయటనుంచే ఆధిపత్యం చలాయిస్తున్న రాహుల్‌గాంధీ మీడియా ముందే ఆ ఆర్డినెన్సును చించిముక్కలు చేయడం ఒక సంచలనమైంది. ఆ ఆర్డినెన్సుపై అప్పటి రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ కూడా అసంతృప్తిగా ఉన్నారని



కథనాలున్నాయి. అందుకే ప్రధాని మన్మోహన్ కూడా రాహుల్ చర్యకు హతాశుడైనా మళ్లీ తీసుకురాలేదు. ఆ చర్య వల్లనే ఇప్పుడు రాహుల్‌గాంధీ చిక్కుల్లో పడ్డారనిపించినా వాస్తవంలో కీలక సమస్య మోడీ సర్కారు కక్షసాధింపు. ప్రజాస్వామ్య విలువలను ప్రతిపక్షాల స్థానాన్ని దెబ్బతీస్తున్నతీరు. లలిత్‌మోడీ, నీరవ్‌మోడీ వేల కోట్ల కుంభకోణాలను ప్రస్తావిస్తూ దొంగలందరికీ ఇదే ఇంటిపేరు ఉందేమిటని రాహుల్‌గాంధీ అనడం రాజకీయ విమర్శ ప్రధాని మోడీపై ఎక్కుపెట్టింది. దాన్ని వెనక్కు తీసుకోవడానికి గానీ, క్షమాపణలు చెప్పడానికి గాని సిద్ధపడలేదు. 2019లో కర్నాటకలోని కోలార్‌లో ఎన్నికల సభలో చేసిన ఆ ప్రసంగాన్ని గుజరాత్‌లోని సూరత్ కోర్టులో సవాలు చేయడం, బీజేపీ మాజీమంత్రి పూర్ణేంద్రు మోడీ పరువు నష్టం దావా వేయడంలోని రాజకీయం సుస్పష్టం. మోడీలు బీసీలనేది దానికి జోడించి బీజేపీ నేతలు విమర్శలు గుప్పించారు. ఈ

ఈ మొత్తం మీడియా గోష్టిలో రాహుల్ కోర్టు తీర్పు తదుపరి చర్యల గురించి మాత్రం సూటిగా ప్రస్తావించకపోవడం యాదృచ్ఛికం కాదు. అందులో మళ్లీ ఏదైనా నెరుసు పట్టుకోవడానికి అవకాశమివ్వకుండా జాగ్రత్త పడివుండొచ్చు. అనర్హత అంశానికి వస్తే ఈ రోజున సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. రెండేండ్లు ఆపైన శిక్ష పడితే ప్రజాప్రతినిధులకు అనర్హత ప్రాప్తిస్తుందనే గత తీర్పును సవరించుకోవాలని ఇందులో కోరారు. ఎందుకంటే వాస్తవంగా రాజ్యాంగం 102వ అధికరణం గానీ, ప్రజాప్రాతినిధ్యచట్టం 8 గాని తీర్పురాగానే అనర్హత సంక్రమిస్తుందని సూటిగా చెప్పడం లేదు. షల్ బి డిస్‌క్వాలిఫైడ్ అంటే అనర్హులను చేయాలి అని మాత్రమే ఉంది.

కేసు విచారణ సాగుతుండగా సూరత్ జిల్లామెజిస్ట్రేట్ కోర్టులో పలువురు మారిపోయారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపిస్తున్నారు. ప్రస్తుత జిల్లామెజిస్ట్రేట్ వర్మ ఈ తీర్పు వెలువరించారు.

న్యాయ, రాజకీయ పోరాటం

రెండేండ్లు అంతకుమించి శిక్ష పడితే అన్నారు గనక సమస్య శిక్షాకాలమని కొందరు వాదిస్తున్నారు. పై కోర్టు ఆ శిక్షను తగ్గిస్తే అప్పుడు అనర్హత ఉండదు. అదే కారణం చూపుతూ మేజిస్ట్రేట్ వర్మ తగినంత కాలం ఉంటే గాని శిక్షకు విలువ లేదని వ్యాఖ్యానించి రెండేండ్లు శిక్ష వేశారు. సుప్రీం కోర్టు దీన్ని తగ్గిస్తే అప్పుడు అనర్హత ప్రసక్తే ఉండదు. అంతేగాక రాజ్యాంగం 103వ అధికరణం ఇలాంటి ప్రజాప్రతినిధులు రాష్ట్రపతిని మినహాయింపు కోరే అవకాశం ఉంది. అవన్నీ లెక్కలోకి తీసుకోకుండా క్షణాల మీద అనర్హత ప్రకటిస్తే ఎలాగని కొందరు ప్రశ్నిస్తున్నారు. 102వ అధికరణం లాగే 103ను కూడా కలిపిచూడాలని వారి వాదనగా ఉంది గనక తీర్పు వచ్చీ రాగానే అనర్హత ప్రకటించడం చట్టరీత్యా అవసరమనే బీజేపీ వాదన ఇందుకు పూర్తి విరుద్ధంగా ఉంది. ఏదేమైనా ఇక్కడ సమస్య రాజకీయ నిరంకుశత్వం తప్ప నిబంధనలు కాదు. గతంలో కొంతమంది నాయకులు అవినీతి కేసుల్లో హత్య లైంగికదాడి వంటివాటిలో అనర్హత పాలై ఉండొచ్చు. కాని ఇక్కడ రాజకీయ విమర్శపై పరువు నష్టం తీసుకొచ్చి శిక్షపడ్డాక పై కోర్టుకు వెళ్లేందుకు కూడా వ్యవధి లేకుండా నోటిఫికేషన్ ఇవ్వడం నిస్సందేహంగా రాజకీయ కక్ష సాధింపే. దేశంలోని ప్రతిపక్షాలన్నీ ఈ చర్యను తీవ్రంగా ఖండించాయంటే కారణం అదే. ఇక్కడ సమస్య రాహుల్‌గాంధీదో అనర్హత వేటుదో మాత్రమే కాదు, ఈ సమయంలోనే ఈడీ దుర్వినియోగంపై కూడా 14 పార్టీలు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందు కేసు వేశాయి. తాము 11 రాష్ట్రాలలో పాలనచేస్తున్నామనీ, 42శాతం ఓట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని ఈ పార్టీల నేతలు పేర్కొన్నారు. మరోవైపున దేశమంతటా ప్రజాస్వామ్య రక్షణ పోరాటానిక సిద్ధం కావాలని ప్రతిపక్షాలు నిర్ణయించుకున్నాయి.

రిపోర్టర్స్ డైరీ

కులం ఎందుకు పోలేదంటే..!

కొన్నేండ్ల క్రితం రాజమండ్రి పట్టణంలో కొంత మంది కులాన్ని కాల్చివేయాలంటే ఏం చేయాలని మేథోమథనం చేశారట. అంటరానితనం బుసలు కొడుతున్నది. కులవివక్ష రాజ్యమేలుతున్నది. ఆ పరిస్థితులను మార్చాలి. విద్యార్థులు, యువత, ప్రజల్లో కులవివక్షపై చైతన్యం పెంచాలి. అందుకు నడుం బిగించాలి. అను కున్నారట. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు, ఆయా ముఖ్యమైన కేంద్రాల్లో కమిటీలు వేయాలని నిర్ణయం తీసుకున్నారట. ఆ కమిటీలు బాధ్యత తీసుకుని కులరాకాసిని అంతం చేయాలని తెగ లెక్చర్లు ఇచ్చారట. పొద్దున్నే అనుకున్న నిర్ణయాలను అమలు చేయాలంటూ హుకుం జారీ చేశారట. అందరూ గంగిరెద్దులా తలూ పారట. క్షేత్రస్థాయిలో కమిటీల ఏర్పాటుకు ముందుగా పట్టణస్థాయిలో కమిటీ వేయాలని అనుకున్నారట. రేపు పొద్దున్నే పలానా చోట కలుసుకుందాం అనుకుని వెళ్లిపోయారట. అనుకున్న సమయానికి అందరూ గుమిగూడారట. చర్చలు ప్రారంభమయ్యాయి. కార్యదర్శిగా ఎవరూ ఉండాలనేదానిపై చర్చ ప్రారంభమైందట. దీనిపై చర్చోపచర్చలు జరిగాయట. మిగతా పోస్టులకు పేర్లు రాశారట. కానీ కార్యదర్శి పోస్టుకు ఒక వ్యక్తి పోటీ పడ్డాడు. కానీ ఆయనకు ఇవ్వడం మిగతా సభ్యులకు ఇష్టం లేదు. అయినా ఆ పోస్టు కోసం పట్టువిడవకుండా మొండికేశాడట. చివరకు ఆయనకు కార్యదర్శి పోస్టు దక్కలేదు. దీంతో వారి లక్ష్యం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది. కమిటీలు లేవు, చైతన్యం లేదు. ఇప్పుడు ఆయన్ను ఇదే అంశంపై అడిగితే, ఆనాడు నాకు కార్యదర్శి పోస్టు ఇస్తే కులవివక్ష, అంటరానితనం ఉండేది కాదంటున్నారు. నాకు ఆపోస్టు ఇవ్వలేదు కాబట్టి ఇప్పటికి కుల జాఢ్యం పోలేదని నవ్వుతూ ఆటపట్టిస్తున్నారు. దటీజ్ మనువాదుల మైండ్‌సెట్.

- గుడిగ రఘు

సీన్ రిపీట్!

బంతిని గోడకు ఎంత గట్టిగా విసిరితే... అంతే వేగంగా వెనక్కి వస్తుంది. ఇప్పుడు రాష్ట్రంలో ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ మద్యం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణ ఎదుర్కొంటున్నారు. ఆమె ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ తిరిగి తెలంగాణకు వస్తారో లేదో అనే డౌటనుమానం వెంటాడుతూనే ఉంది. అదిగో అరెస్టు..ఇదిగో అరెస్టు అంటూ సోషల్ మీడియా చేస్తున్న హడావిడి అంతా ఇంతా కాదు. టీవీల్లో కవితక్క లోపలికెళ్లి, బయటకు వచ్చే వరకు చర్చలపై చర్చలు నిర్వహిస్తూ, ఈ పూటకు 'ఐటం' దొరికిందని సంబరపడిపోతున్నాయి. కవిత విషయంలో బీజేపీపై నిప్పులు చెరుగుతున్న బీఆర్ఎస్ రాష్ట్రంలో గురివింద చందంగానే వ్యవహరిస్తున్నది. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చింది. 'మీరు సర్కారుపై చేస్తున్న ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు మాకివ్వండి' అని కోరింది. ఈ విషయంలో రేవంత్‌రెడ్డి అచ్చం ఢిల్లీలో కవిత చేస్తున్న హడావిడి మాదిరే హైదరాబాద్ సిట్ ఆఫీసు దగ్గరా చేశారు. వందలాదిమంది కార్యకర్తల్ని వెంటేసుకొని పోలీస్ కంట్రోల్ రూం దగ్గరకు వెళ్లారు. ఢిల్లీలో కవిత హడావిడికి, హైదరాబాద్‌లో రేవంత్‌రెడ్డి హడావిడికీ పెద్ద తేడా ఏం కనిపించలేదు. అదేదో అంటారు కదా...ఆవు చేలో మేస్తే దూడ....అని...అచ్చం అలాగే లేదూ సీన్!!

-ఎస్ఎస్ఆర్ శాస్త్రి


బండికీ... గుండుకీ ముడి

'అరెస్టు చేయకపోతే ముద్దు పెట్టుకుంటారా?' అంటూ ఎమ్మెల్సీ కవితను ఉద్దేశించి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన కామెంట్స్ రాష్ట్రంలో కాక రేపాయి. దీనిపై బీఆర్ఎస్ నేతలు రోడ్డెక్కి నానా హడావిడి చేశారు. ఇదేదో సానుభూతిగా మారి తన కొంప ముంచేట్టు ఉందని ఊహించిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్...ఆ కామెంట్స్ బండి వ్యక్తిగతం అంటూ కొట్టిపారేసే ప్రయత్నం చేశారు. 'గుండు' నువ్వేం తక్కువోడివి కాదు. గతంలో నువ్వూ ఇట్లానే మాట్లాడావ్ అంటూ బీఆర్ఎస్ మహిళలు శాపనార్థాల చిట్టా విప్పి, అగ్గిలో ఆజ్యం పోశారు. దీంతో బీజేపీలో ఉన్నాడో లేడో తెలీని ఎమ్మెల్యే రాజాసింగ్ స్వీయ మధ్యవర్తిత్వం వహిస్తూ, అటు బండికి, ఇటు గుండుకు హితోక్తులు చెప్పే ప్రయత్నం చేస్తే, అహో...ఆయనేంది చెప్పేది... ఆడు మా పార్టీనే కాదంటూ మరికొందరు బీజేపీ నేతలు ఎదురుదాడికి దిగారు. ఇక్కడ ఎవరికి వాళ్లు సెల్ఫ్ గోల్స్ చేసుకొని, జనానికి మాత్రం 'ఆస్కార్' లెవల్లో మస్తు ఎంటర్‌టైన్‌మెంట్ ఇచ్చారు. ఏమిరా మీ వల్ల ఈ రాష్ట్రానికి ఉపయోగం?

-కెఎన్ హరి

లీకు సాకు షాకు

బండి నిండా క్యాలెండర్లు వస్తున్నాయి. ఓ కార్యకర్త కంగారు పడుతూ పరుగు పరుగున వచ్చాడు. సార్ ఘోరం జరిగిపోయింది. మన క్యాలెండర్ ఎవరో లీక్ చేశారన్నాడు. ఐతేగియితే పేపర్ లీకవ్వాలి కాని క్యాలెండర్ లీకా? అయినా మనమే ఇంకొకటి చూసి కాపీకొడితే దాన్ని లీక్ చేశారా? ఆశ్చర్యపోయాడు. యమలీల సినిమాలో అన్నా నీకోసం పోస్టల్ వ్యాన్ వచ్చిందంటారు తనికెళ్ళ భరణి సహాయకులు. వస్తేగిస్తే నాకోసం పోలీస్ వ్యాన్ రావాలిగాని పోస్టల్ వ్యాన్ ఎందుకొచ్చిందంటాడు భరణి. తేడాలు తగ్గుతున్నాయిప్పుడు.



జంధ్యాల రఘుబాబు

ఉదయం లేచినప్పటినుండి రాత్రి పడుకునేవరకు ఎన్నో క్యాలెండర్ల గురించి వింటుంటాం. ఉగాదికి గంటల పంచాంగమని ఇంకోరకమైన క్యాలెండర్లూ దొరుకుతాయి. గంటగంటకు ఏమి జరుగుతుందో చెబుతారు. కాబట్టి గడియారం చూసుకుంటూ ఉంటారు కొందరు.

మనుషులు పుట్టినప్పటినుండి తమ జీవసంబంధమైన గడియారం ఎలా చెబితే అలా వింటారని కొందరు చెబుతారు. అంటే ఆ బయలాజికల్ క్లాక్ చెప్పినట్టే తినడం, తాగడం, రెస్టు తీసుకోవడం మొదలైన పనులన్నీ చేస్తారనీ చెబుతారు. దీన్నే మేము ఇంకో విధంగా అంటే పుట్టినవారు గిట్టక మానరని, పూర్వ జన్మ పాప ఫలాలే వాళ్ళ జీవితాలని నిర్ణయిస్తాయి అంటే నమ్మరెందుకు అనేవాళ్ళూ ఉన్నారు. దానిపేరే జ్యోతిష్యమని, దానికోసం విశ్వవిద్యాలయాలు పెట్టి మరీ తమ వాదనలకు బలం చేకూరుస్తారు. వాళ్ళ గడియారమూ, క్యాలెండరూ వేరు.


ఈ ఉద్యోగాల ప్రకటనలూ అంతే. వాటికీ ఉద్యోగ క్యాలెండరే కాదు గడియారమూ ఉంటుంది. ఎప్పుడు ప్రకటన ఇస్తారు, అందులో రూల్స్ ఏమేమి పెడతారు, ఆ ప్రకటనపై కోర్టుకు పోవడానికి తగిన కారణాలను జొప్పిస్తారు కూడా. అది గడియారం. ఇది ఏ ఒక్క పార్టీ ప్రభుత్వమో చేస్తుందంటే పొరబాటే, ఏవో కొన్ని ప్రజా ప్రభుత్వాలు తప్ప మిగతావన్నీ సేం టు సేం. తరువాత పరీక్ష జరగడం ఒక ఎత్తు. ఆ పేపర్ లీకైనట్టు చెప్పడం, చెప్పించడం తరువాతి స్టెప్పు. మళ్ళీ చెబుతున్నా, దీనికి ఇప్పుడు జరుగుతున్నదానికి లంకె పెట్టడం లేదు. ఇది కొత్తది కాదు, చివరిదీ కాదు. ఇంకా ఎన్నెన్ని ఎన్ని చోట్ల జరగాలో. అది ఉద్యోగ గడియారం ప్రకారం జరిగిపోతుందంతే. అందరూ ప్రేక్షక పాత్రధారులే. నిస్సిగ్గుగా రాజకీయాలకోసం పనిచేస్తున్నవారికేం తెలుస్తుంది కష్టం, ఉద్యోగంకోసం అహర్నిశలూ చదివి పరీక్షలు రాసేవాళ్ళకు తెలుస్తుంది జీవితమంటే ఏమిటో. ఉద్యోగం కోసం చూసే బదులు ఏదైన వ్యాపారం చేసుకోరాదా అని ఉచిత సలహా పడేసేవాళ్ళు కాదు కావలసింది. ఆ రాజకీయ వ్యాపారమేదో వాళ్ళనే చేసుకోనివ్వండి. ఈ చిన్న జీతాలు ప్రజలకివ్వమనండి చాలు.

ఇంటరులో మా ఇంగ్లీషు ప్రొఫెసరు ఉండేవాడు, ఆ సారే మళ్ళీ మాకు డిగ్రీ మొదటి సంవత్సరానికి వచ్చాడు. మొదటి క్లాసులోనే కళ్ళు దిమ్మతిరిగి మైండు బ్లాక్ అయిపోయే విషయమొకటి చెప్పాడు. అదేమంటే ఇంటరు రెండో సంవత్సరం ఏ ఇంగ్లీషు పేపరు రాసి మేమంతా పాస్ అయ్యామో ఆ ప్రశ్న పత్రం తయారుచేసింది తానేనని. మాకు చెప్పలేదు కద సార్ అంటే నవ్వి అలా ఇవ్వడం నేరమనీ, అంతే కాక తన ఆదర్శం కూడా అలా ఇవ్వడానికి ఒప్పుకోదనీ చెప్పాడు. ఇప్పుడివన్నీ చెబితే హాస్య కథ రాసుకో ఎర్రంసెట్టి సాయికంటే పైకొస్తావనే ఛాన్సుంది. ఆదర్శాలు ఫేకుగా మారినప్పుడు ఇలాంటి లీకులే చూస్తాం. అంతా జరిగాక సాకులెన్నో చూపొచ్చు. జాతి రత్నాలు సినిమాలో అన్నట్టు ఇప్పుడు అసలైన నేరస్తులెవరో బయట



పడతారు అనేలోపు వాళ్ళ పేర్లే వస్తాయి టీవీ వార్తల్లో. అలా ఇప్పుడు గట్టిగా అరిచేటోళ్ళే లోలోన దీనికి కారకులని అప్పుడే వార్తలూ వస్తున్నాయి. ఓట్ల కోసం ఇంత కక్కుర్తి పడాలా అని మనకు అనిపించవచ్చు. తాము రాజకీయాల్లో చేరి పదవులు సంపాదించి, జీతాలు తీసుకొని, ఆ తరువాత పెన్షన్లు కూడా తీసుకొనే వీళ్ళు నిరుద్యోగుల నోర్లు కొడుతున్నారన్న నిజం మేధావులనబడేవాళ్ళు తెలుసుకోవాలి. మతాలను, సెంటిమెంట్లను సాకుగా చూపే వీరి నిజరూపాన్ని తెలుసుకోవాలి ముందు.

మీరంతా ఒక్కటే. మీ రాజకీయ గడియారం కోసం అందులో పావులుగా నిరుద్యోగులను వాడొద్దని మీకు నిరుద్యోగులందరూ మనవి చేస్తున్నారు. మీ పరమపదసోపానంలో ఎక్కవలసిన నిచ్చెనకోసం యువతను పామునోట్లో పెట్టొద్దు. ఉద్యోగాలు



తీయడమే తెలిసినోళ్ళు ఉద్యోగాల క్యాలెండర్ ఇస్తామనడం పెద్ద జోకు. తప్పులు చేస్తూనే ఉన్నోళ్ళు వాటిని కప్పిపుచ్చుకోడానికి పదే పదే అబద్ధాల ప్రకటనలీయంగ లేనిది ఆ విషయాన్ని అందరికీ తెలియడంకోసం పదే పదే రాయవలసి వస్తుంది. తప్పులేదు. తప్పులు చేయొద్దని ఎన్నిసార్లు రాసినా రాసుకున్నా అది తప్పు కాదు.

పాత పెన్షన్ అడగొద్దు, అడిగితే అది నేరమని, ప్రభుత్వ వ్యతిరేకమని చెప్పే నియంతల రాజ్యం నడుస్తోంది. నీవు ఊపిరి పీలిస్తే చట్ట వ్యతిరేకమని చెప్పినట్టుంది. చిన్న పిల్లలు పాలు తాగడం ఎంత సహజమో ఉద్యోగులకు సమ్మె హక్కూ అంతే సహజంగా వచ్చింది. దాన్ని తూట్లు పొడిచే వాళ్ళు జాబ్ క్యాలెండర్ అనడమే హాస్యాస్పదం. నియంత పోకడలు పోయే వారికి ఎక్కడైనా ఎదురుదెబ్బలు తగుల్తాయి. తగలాల్సిందే. ఇది కూడా అంతే సహజం. అందుకే అలాంటి నియంత పోకడలు నీకుంటే అవి మానుకొమ్మని రాజులందరికీ అంటే పాలించేటోళ్ళందరికీ మనవి. లేదంటే గతమైపోతావు, చరిత్రలో మిగలవు గుర్తుపెట్టుకొమ్మని మరీ మరీ గుర్తు చేస్తున్నారు ప్రజలు.

పాత పెన్షన్ అడగొద్దు, అడిగితే అది నేరమని, ప్రభుత్వ వ్యతిరేకమని చెప్పే నియంతల రాజ్యం నడుస్తోంది. నీవు ఊపిరి పీలిస్తే చట్ట వ్యతిరేకమని చెప్పినట్టుంది. చిన్న పిల్లలు పాలు తాగడం ఎంత సహజమో ఉద్యోగులకు సమ్మె హక్కూ అంతే సహజంగా వచ్చింది. దాన్ని తూట్లు పొడిచే వాళ్ళు జాబ్ క్యాలెండర్ అనడమే హాస్యాస్పదం. నియంత పోకడలు పోయే వారికి ఎక్కడైనా ఎదురుదెబ్బలు తగుల్తాయి. తగలాల్సిందే. ఇది కూడా అంతే సహజం.

పాత పెన్షన్ అందరికీ ఇవ్వాలని ధర్నా చెయమని కోరుతున్నారందరూ! అలాగే అన్ని రాష్ట్రాల్లో ఉద్యోగాలు కావాలని ధర్నాలు చేస్తే నిరుద్యోగులంతా కదిలొస్తారు, కేంద్రం కూడా ఉద్యోగాలు పోయే సంస్కరణలు చేయడం ఆపమని ధర్నాలు చేయండి. అప్పుడు అందరూ నమ్ముతారు.

చెప్పలేదంటనకపొయ్యేరు అని పోతులూరి వారు ఎప్పుడో చెప్పారు. ఆయన కాలజ్ఞానాన్ని మాత్రమే తీసుకుంటే సరిపోదు, ఆయన సంఘానికి చెప్పిన మంచిమాటల్ని పాటల్నీ ఇక్కడ గుర్తుచేసుకోవాలి. అప్పుడే ఫేకు మాటలు చెప్పేవాళ్ళెవరో, సాకులు చెప్పేవాళ్ళెవరో చాలా సింపులుగా తెలుసుకోవచ్చు. అలాగే మేడి పండు చూడ అని, ఉప్పుకప్పురంబు అని వేమన కూడా చెప్పాడు. అందుకే ఉప్పేదో కప్పురమేదో ప్రజలూ గ్రహించాలి. చెప్పలేదంటనకపొయ్యేరు అని ప్రజలకూ చెప్పాలి. అది గ్రహిస్తే భవిష్యత్తులో ఎవరు ఎక్కడ ఉంటారన్న విషయం లీక్ అయినట్టే. ఈ విషయం మాత్రం ఫేకు కాదు. అది దిమ్మ తిరిగే షాకు అని గ్రహించాలి.

సెల్: 9849753298

జయించడానికి మార్గాలు..



డిప్రెషన్.. ఇతరులతో చెప్పుకోవడానికి ఇష్టపడని ఆరోగ్య సమస్యల్లో ఇదీ ఒకటి. ఇలా దీని బారిన పడిన వారు దాన్నుంచి బయటపడడం అంత సులభం కాదు. ఆత్మహత్యకు దారి తీసే ముఖ్య కారణాల్లో డిప్రెషన్ కూడా ఒకటి. ఇలా ఈ సమస్య ప్రపంచవ్యాప్తంగా ఎంతోమందిని మానసిక వైకల్యం, ఇతర ఆరోగ్య సమస్యలకు గురి చేస్తోంది.

- భావోద్వేగాల్ని మీలోనే దాచుకుంటూ కుమిలిపోవద్దు. భయపెట్టే సంఘటనలు కావచ్చు.. ఇబ్బందులకు గురి చేసే పరిణామాలు కావచ్చు.. సమస్యలేవైనా.. ఎలాంటివైనా.. సరే ఎప్పటికప్పుడు డైరీలో నోట్ చేసుకోవడం ఉత్తమం. దీనివల్ల చాలా వరకు మానసిక ప్రశాంతత లభిస్తుంది. కొంత భారం తీరినట్లు అనిపిస్తుంది కూడా. వీలైతే మీ స్నేహితులకు, కుటుంబ సభ్యులకు మీ సమస్యల గురించి వివరించండి. దీనివల్ల మనసు తేలికపడే అవకాశమూ లేకపోలేదు.
- మనసుకు మరింత బాధ కలిగినప్పుడు మీరు సాధించిన చిన్న చిన్న విజయాలను నెమరువేసుకోండి. మిమ్మల్ని మీరు ఉన్నతంగా ఊహించుకోండి. అలాగే మీ చిన్ననాటి విశేషాలు గుర్తుకు తెచ్చుకోవడం.. మంచి మ్యూజిక్ వినడం.. ఇలా మీకు నచ్చిన పనిలో నిమగ్నమైపోయి బాధ నుంచి విముక్తి పొందండి. అప్పటికీ ఫలితం లేకపోతే ఓ వారం పాటు నచ్చిన ప్రదేశాలకు వెళ్లి రండి.
- మీరు అమితంగా ఆరాధించే, బాగా ఇష్టపడే వ్యక్తులతో వీలైనప్పుడల్లా మాట్లాడుతూనే ఉండండి.
- మానసికంగా ఆరోగ్యంగా ఉండడానికి, శారీరక ఫిట్‌నెస్‌ను సొంతం చేసుకోవడానికి సరైన వ్యాయామం కూడా కీలకమే. ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయడాన్ని దినచర్యలో భాగం చేసుకోవాలి. దీనివల్ల ఫీల్ గుడ్ ఎండార్ఫిన్లు విడుదలై మనసు ఆనందంగా, ఆహ్లాదంగా ఉండేలా చేస్తాయి. అందుకే వాకింగ్, జాగింగ్, స్విమ్మింగ్, యోగా, ఏరోబిక్స్, టెన్నిస్.. ఇలా నచ్చిన అంశానికి ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు కేటాయించండి. రోజంతా ఆనందంగా గడిపేయండి.
- ఒత్తిడి పెరిగిపోవడం, మానసిక ప్రశాంతత కరువవడం.. ఇలాంటి సమస్యలన్నింటికీ నిద్ర లేకపోవడమే ప్రధాన కారణమని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. అందుకే ప్రతి రోజూ కనీసం ఏడెనిమిది గంటలైనా నిద్రపోవాలని సూచిస్తున్నారు నిపుణులు. ఒకవేళ నిద్ర పట్టకపోతే? అంటారా.. అయితే రాత్రుళ్లు బాగా నిద్ర పట్టాలంటే సాయంత్రం ఆరు తర్వాత కాఫీ, టీ.. వంటి కెఫీన్ ఉండే ఆహార పదార్థాలు తీసుకోకపోవడమే మంచిది.
- సరైన మోతాదులో నీరు తాగడమూ ముఖ్యమేనని మర్చిపోకండి. అలాగని శీతల పానీయాలు, సోడాలు తీసుకోకపోవడం మంచిది. వీటికి బదులుగా పండ్ల రసాలు, కొబ్బరి నీరు, మజ్జిగ.. లాంటివి అటు ఆరోగ్యానికి.. ఇటు మనసుకు హాయినిచ్చే పానీయాలు. అలాగే కాఫీ, టీలను కూడా సాధ్యమైనంత మితంగా తాగడం మంచిది.
- తీసుకునే ఆహారంలో పండ్లు, కూరగాయలు ఎక్కువగా ఉండేలా చూసుకోండి. జంక్ ఫుడ్‌కు సాధ్యమైనంత దూరంగా ఉండడం మంచిది. అలాగే కొవ్వు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు మరింత బద్ధకానికి కారణమవుతాయి. కాబట్టి వీటినీ వీలైనంత దూరం పెట్టడానికి ప్రయత్నించండి.

సిద్ధిపేట పాటల ఐడిల్

మధురమైన స్వరం ఉంటే సరిపోదు... దానికి ఓ గుర్తింపు కావాలి. తమ స్వరానికి గుర్తింపు రావాలని ఎవరు మాత్రం కోరుకోరు. అలాంటి వారి కోసం నేడు ఎన్నో టీవీ షోలు సిద్ధంగా ఉన్నాయి. కానీ అవకాశాలు ఊరికే ఎవరికీ రావు. దానికి కఠోర సాధన కావాలి. పైగా ఈ పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావాలంటే కష్టపడక తప్పదు. అలా రాత్రీ పగలు సాధన చేసింది. ఇప్పుడు ఆహా తెలుగు ఇండియన్ ఐడియల్ సీజన్ 2లో ఎంపికై దుమ్మురేపుతుంది. ఆమే మన సిద్ధిపేట బిడ్డ లాస్య ప్రియ. ఆమెతో మానవి ప్రత్యేక ఇంటర్వ్యూ...



మీ కుటుంబం గురించి చెప్పండి?

నేను పుట్టింది నల్గొండ. అమ్మ చంద్రిక, మా నాన్న వేణుమాధవ శర్మ. ఆయన గవర్నమెంట్ టీచర్. నాన్నకు బదిలీలు ఎక్కువగా ఉండేవి. దాంతో ఆయనకు ఎక్కడకి బదిలీ అయితే మేమూ వెళుతుండేవాళ్ళం. అలా చాలా ప్రాంతాలు తిరిగాం. నేను హైస్కూల్‌కి వచ్చే సరికి మా తాతయ్యకు ఆరోగ్యం బాగోకపోవడంతో సిద్ధిపేటలో ఉండిపోయాము.

సంగీత ప్రపంచంలోకి ఎలా వచ్చారు..?

చిన్నప్పటి నుండి టీవీలో పాటలు వింటూ నాలో నేనే పాడుకుంటూ వుండేదాన్ని. బాగా పాడుతున్నానని మా అమ్మ సంగీతం క్లాసుల్లో చేర్పించింది. అలా చేరిన తర్వాత సంగీతం పట్ల ప్రేమ మరింత పెరిగింది. అయితే మేము ఎక్కడ ఉన్నా సంగీతం క్లాసులకు మాత్రం అమ్మ కచ్చితంగా పంపించేది. స్కూల్లో కూడా ప్రతి ప్రోగ్రామ్‌లో నా పాట కచ్చితంగా ఉండేది.

అంతకు ముందు ఏవైనా టీవీ షోల్లో పాల్గొన్నారా?

నాకు 13 ఏండ్లు ఉన్నప్పుడు బోల్ బేబీ బోల్ అనే ప్రోగ్రామ్‌లో రెండు సీజన్స్‌లో పాల్గొన్నాను. మా మ్యూజిక్ క్లాసుల ద్వారా అక్కడ ఆడిషన్స్ జరుగుతున్నాయని తీసుకెళ్ళారు. ఆడిషన్స్‌లో సెలక్ట్ అయ్యాను. చాలా మందికి మొదటి సారి టీవీలో అనే సారికి భయం ఉంటుంది. కానీ నేనెందుకో ఎలాంటి భయం లేకుండా పాడాను. పైగా అక్కడ బాగా ఎంజాయ్ చేశాను. స్కూల్‌కి వెళ్ళే పనిలేదు. చాలా మంది ఫ్రెండ్స్ అయ్యారు. సరదాగా గడిచిపోయింది. 2014లో సీజన్ 3లో పాల్గొన్నాను. తర్వాత 2016లో సీజన్ 6లో పాల్గొన్నాను. అక్కడకు వెళ్ళిన తర్వాతనే చాలా నేర్చుకున్నాను. మెంటర్స్ కూడా చాలా సపోర్ట్ చేసేవారు. షో కంటే ముందు షో తర్వాత నేను పాడే పాటల్లో చాలా మార్పు వచ్చింది. అసలు పాట ఎలా పాడాలో అక్కడే నేర్చుకున్నాను. సీజన్ 3లో సెమీ ఫైనల్స్ వరకు వెళ్ళాను. సీజన్ 6లో రన్నర్‌గా ఉన్నాను.

బోల్ బేబీ బోల్ తర్వాత అవకాశాలు ఏవైనా వచ్చాయా?

చాలా షోస్ చేసే అవకాశం వచ్చింది. నాకు మొదటి నుండి నేర్చుకోవడం అంటే చాలా ఇష్టం. ఇంట్లోనే ఉండి చాలా ప్రాక్టీస్ చేసేదాన్ని. శ్రీనిహాల్ వద్ద సంగీతంలో శిక్షణ తీసుకున్నాను. అక్కడ మా బ్యాచ్ ఒకటి ఉంటుంది. అక్కడకు వెళితే చాలా హ్యాపీగా, మనసుకు చాలా ఉంటుంది. హైదరాబాద్‌లో ఈ మధ్యనే అనాహట పేరుతో ఓ బ్యాండ్ ప్రారంభించాం. ఇంట్లో ప్రాక్టీస్ చేయడానికి స్టేజ్‌పై పాడటానికి చాలా తేడా ఉంటుంది. బ్యాండ్‌లోకి వెళ్ళిన తర్వాత స్టేజ్‌పై లైవ్ పాడటం నేర్చుకున్నాను. తెలుగు ఇండియన్ ఐడియల్‌కి ఎంపికైన తర్వాత బ్యాండ్‌కి బ్రేక్ తీసుకున్నాను.

తెలుగు ఇండియన్ ఐడిల్ షోలో అవకాశం ఎలా వచ్చింది?

మా ఫ్రెండ్స్ చాలా మంది ఏదైనా షోలో పాల్గొనొచ్చు కదా ఎప్పుడూ అంటుండేవారు. అయితే అప్పట్లో వచ్చే షోలేవి నాకు పెద్దగా నచ్చలేదు. ఆహాలో వస్తున్న సీజన్ 1 చూశాను. చాలా బాగా నచ్చింది, చాలా నేర్చుకున్నాను. పాడుతున్న పాటలు కానీ, విధానం కానీ బాగా నచ్చింది. మనం డెవలెప్ అవ్వడానికి, నేర్చుకోవడానికి కూడా చాలా అవకాశాలు ఉన్నాయని అనిపించింది. అందుకే సీజన్ 2 ఆడిషన్స్‌కు నా వీడియో సాంగ్ పంపించాను. ఎలాగైనా 2లో సెలక్ట్ కావాలని ప్రాక్టీస్ చేశాను. కానీ ఈ ఆడిషన్స్‌లో పది వేల మంది మంది పాల్గొన్నారు. నాకు అవకాశం వస్తుందా లేదా అనే డౌట్. కానీ నా ప్రయత్నం నేను చేద్దామనుకున్నాను. ఆ పది వేల మంది నుండి థియేటర్ రౌండ్‌కి 50 మందిని ఎంపిక చేశారు. అసలు థియేటర్ రౌండ్ వరకు వెళతానని అస్సలు ఊహించలేదు. అందులో సెలక్ట్ కావడమే చాలా గొప్ప అనుకున్నాను. ఇక ఆ యాభై మందిలో కూడా 12 మందిని ఎంపిక చేశారు. ఆ పన్నెండు మందిలో నేనూ ఉన్నాను. పైగా సిద్ధిపేట నుండి నేనొక్కదాన్నే.



షో లో బాలకృష్ణ, తన అమ్మమ్మతో లాస్య

ఆడిషన్స్‌లో ఇప్పటి వరకు మీకు బాగా నచ్చిన పాట?

మొదటిసారి ఆడిషన్స్‌కు ఓ వీడియో సాంగ్ పంపించాను. అది "మనసా వాచా". ఈ పాట నాకు చాలా ఇష్టమైన పాట.

షో లో పాల్గొన్న తర్వాత బాలకృష్ణతో, జడ్జీలతో మీ అనుభవం?

చాలా సంతోషంగా ఉంది. షోలో అందరూ నన్ను సిద్ధిపేట అని పిలుస్తుంటారు. కొన్ని రోజులకు నా పేరు కూడా మర్చిపోతారేమో అనిపిస్తుంది. అందరం మంచి ఫ్రెండ్స్ అయ్యాము. ఒకరి నుండి ఒకరం నేర్చుకుంటూనే ఉంటాం. ఇక బాలయ్యను మొదటి సారి చూడగానే భయం వేసింది. కానీ ఒక్క సారి మాట్లాడిన తర్వాత చాలా ఫ్రీ అయ్యాను. ఆయన కూడా మాతో కలిసిపోయారు. జడ్జిలుగా ఉన్న తమన్, కార్తికేయ, గీతామాధురి కూడా చాలా ఫ్రీగా ఉంటారు.

భవిష్యత్‌లో సంగీతాన్ని కెరీర్‌గా మలుచుకోవాలనుకుంటున్నారా?

ప్రస్తుతం నేను ఫ్రెషర్స్‌లో జాబ్ చేస్తున్నాను. అయితే సంగీతాన్ని మాత్రం వదిలి పెట్టాను. మంచి సంగీతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలి. ఒక మంచి పోయమ్ చదివితే ఒకలా ఉంటుంది. అదే పాడితే మరోలా వుంటుంది. నా గొంతు ఆ స్టోరీకి ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలి. అలాంటి పాటలు పాడాలనేది నా కోరిక.

మీ ఇంట్లో సపోర్ట్ ఎలా వుంది?

ఇంట్లో వాళ్ళకు నాపై చాలా నమ్మకం. నేనేం చేసిన ఆలోచించి చేస్తాను అని వాళ్ళ నమ్మకం. వాళ్ళు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి ఎప్పుడూ ప్రయత్నం చేస్తాను. ఏమన్నా సమస్య వచ్చినా చూసుకోవడానికి మా అన్నయ్య ఉన్నాడు. అది కూడా నాకో ధైర్యం. అందుకే నాకు భయం లేదు.

సంగీతంతో మీ అనుబంధం?

ఒక్క గంట కూడా పాడకుండా ఉండలేను. పాడకపోయినా మెదడులో ఏదో ఒక సంగీతం తిరుగుతూనే ఉంటుంది. ఇప్పుడు కూడా ఇక్కడ మేం 12 మంది ఉన్నాము. ఎప్పుడూ సంగీతం గురించే చర్చ. ఎప్పుడూ సంగీత ప్రపంచంలోనే ఉంటున్నాం కాబట్టి చాలా సంతోషంగా ఉంది.

సినిమాల్లో ఏమైనా పాడారా..?

కొన్ని సినిమాల్లో ట్రాక్స్ మాత్రమే పాడాను. అవి ఇంకా రిలీజ్ కూడా కాలేదు. రికార్డింగ్ స్టూడియోలో అలవాటవుతుందనే ఉద్దేశంతో వాటిని పాడాను.

జాబ్ చేస్తున్నారు, ఈ షో వల్ల అక్కడ ఇబ్బంది ఏమీ లేదా?

వాస్తవానికైతే ఉండాలి. జాబ్‌లో చేరి ఆరు నెలలే అవుతుంది. కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి నిజానికి ఎవరూ పర్మిషన్లు ఇవ్వరు. కానీ మా మేనేజ్‌మెంట్ నాకు చాలా సపోర్ట్ చేస్తున్నారు. వారంలో రెండు రోజులు సెలవు ఇచ్చి షోలో పాల్గొనే అవకాశం ఇచ్చారు. వాళ్ళకు నా హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతున్నాను.

- సలీమ

ప్రతిపక్షాలు లేకుండా చేయాలన్నదే బీజేపీ కుట్ర

(మొదటిపేజీ తరువాయి)

కార్యాలయం (ఏకేజీ భవన్)లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి మీడియాతో మాట్లాడుతూ దేశంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, దర్యాప్తు సంస్థలను ఉపయోగించి ప్రతిపక్ష పార్టీలపై వేటు వేయడంపై సమావేశంలో చర్చించనున్నట్టు ఏచూరి తెలిపారు. రాజ్యాంగ సంస్థల దుర్వినియోగానికి మోడీ ప్రభుత్వం పాల్పడుతోందని విమర్శించారు. ఒకపక్క కేంద్ర ఏజెన్సీలను, మరోవైపు బీజేపీయేతర రాష్ట్రాలపై గవర్నర్లను ప్రయోగిస్తున్నదని వివరించారు. దీంతో దేశంలో సమాఖ్య వ్యవస్థ తీవ్ర దాడికి గురవుతోందని చెప్పారు. త్రిపుర సహా రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై సమీక్ష జరగనున్నదన్నారు. ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా అనర్హత వేటు వేస్తున్నారనీ, ఈడీ, సీబీఐ వేధింపులకు పరాకాష్టే అనర్హత మార్గమని స్పష్టం చేశారు. 2024 ఎన్నికలకు ముందు ప్రతిపక్షాలు లేకుండా చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందనీ, సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్షాలు లేకుండా ముందుకు వెళ్లాలని యోచిస్తోందని ధ్వజమెత్తారు. ఇది పూర్తిగా ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేసే చర్య అని అభివర్ణించారు. దీన్ని తాము ఖండిస్తున్నామనీ, అలాగే ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం ప్రతిపక్ష పార్టీలన్ని ఏకతాటిపైకి రావాలనీ, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీపై అనర్హత వేటు చర్యను సీతారాం ఏచూరి ఖండించారు. సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సమావేశంలో ప్రకాశ్ కరత్, మాణిక్ సర్కార్, బీవి రాఘవులు, పినరయి విజయన్, బృందా కరత్, సుభాషిణీ అలీ, ఎండి సలీం, సూర్యాకాంత్ మిశ్రా, జి.రామకృష్ణన్, ఎంవి గోవిందన్, తపన్ సేన్, నీలోత్పల్ బసు, ఎంఎ బేబి, అశోక్ ధావలే, రామచంద్ర డోమ్, ఎ.విజయరాఘవన్ తదితరులు పాల్గొన్నారు.

రూ.33 కోట్ల నౌహేరా షేక్ ఆస్తులు ఈడీ జప్తు

- ఇప్పటి వరకు స్వాధీనపర్చుకున్న ఆస్తులు విలువ రూ. 400 కోట్ల పైనే..!

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

అధిక మొత్తంలో వడ్డీలు చెల్లిస్తానంటూ వేల కోట్ల రూపాయల మేరకు డిపాజిటర్ల నెత్తిన కుచ్చుటోపి తొడిగిన నౌహేరా షేక్‌కు చెందిన మరో రూ. 33 కోట్ల ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే ఆమెకు చెందిన రూ. 363 కోట్ల ఆస్తులను ఈడీ జప్తు చేసింది. ఈడీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన వేలాది మంది డిపాజిటర్ల నుంచి నౌహేరా షేక్‌కు చెందిన హీరా సంస్థ వేలాది కోట్ల రూపాయలను సేకరిచింది. తాము డిపాజిట్ చేసిన డబ్బుకు 36 శాతం అధికంగా వడ్డీని చెల్లిస్తానంటూ తెలిపిన నౌహేరా షేక్.. తర్వాత వేలాది మంది డిపాజిటర్లకు మొండి చేయి చూపింది. దీంతో వందలాది మంది డిపాజిటర్లు రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లో నౌహేరా షేక్‌పై మోసపోయామంటూ కేసులు నమోదు చేశారు. దీనిపై తొలుత హైదరాబాద్ సీసీఎస్‌లో కేసును నమోదు చేసి పోలీసులు దర్యాప్తును నిర్వహించారు. అనంతరం నౌహేరా షేక్ భారీ మొత్తంలో విదేశాల నుంచి కూడా డబ్బులను సేకరించి మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఈడీ రంగంలోకి దిగి కేసు నమోదు చేసింది. దర్యాప్తును ముందుకు కొనసాగించి నౌహేరా షేక్‌ను అరెస్టు కూడా చేసింది. అనంతరం కోర్టు అనుమతితో నౌహేరా షేక్‌కు చెందిన ఆస్థులు రూ. 363 కోట్ల మేరకు రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లో సీజ్ చేసింది. తాజాగా మరో రూ. 33 కోట్ల మేరకు నౌహేరాకు చెందిన ఆస్థులను ఈడీ స్వాధీన పర్చుకున్నది.

నా పేరు సావర్కర్ కాదు..గాంధీ

(మొదటిపేజీ తరువాయి)

తెలియజేశాను. లోక్‌సభలో నా ప్రసంగాన్ని కేంద్రం కావాలనే తొలగించింది. స్పీకర్‌కు అన్ని ఆధారాలు ఇచ్చా. స్పీకర్‌ను కలిసి మాట్లాడేందుకు నాకు సమయం ఇవ్వమంటే నవ్వి వదిలేశారు. నేను ఎవ్వరికీ భయపడను. అదానీ డొల్ల కంపెనీల్లోకి పెట్టుబడులు ఎవరు పెట్టారు? దీనిపై ప్రధాని మోడీ సమాధానం చెప్పాలి. అదానీ కంపెనీలో పెట్టుబడులు పెట్టిన డొల్ల కంపెనీలు రక్షణ రంగంతో ముడిపడి ఉన్నాయి. ఒక చైనా జాతీయుడికి కూడా ఈ పెట్టుబడులతో సంబంధం ఉంది. అందుకే ఆ పెట్టుబడుల వివరాలేంటో చెప్పాలని అడిగాను. నా గురించి కేంద్ర మంత్రులు పార్లమెంటులో అబద్ధాలు చెప్పారు. లండన్ ప్రసంగంపై మంత్రులు తప్పుడు ప్రచారం చేశారు. గుజరాత్ సీఎంగా మోడీ ఉన్నప్పటి నుంచే, అదానీతో మోడీకి సంబంధాలున్నాయి. ఇది ఓబీసీల వ్యవహారం కాదు. ఇది మోడీ–అదానీల వ్యవహారం. దానినుంచి దృష్టి మళ్లించడం కోసం విదేశాల్లో నా వ్యాఖ్యల గురించి మాట్లాడతారు. అనర్హత అంశాన్ని తీసుకొస్తారు. ఇప్పుడు ఓబీసీ అంటారు" అని ధ్వజమెత్తారు.

మోడీ, అదానీ దేశాన్ని ఎలా వంచిస్తున్నారో జనానికి తెలియజేస్తా..

అదానీ వంటి వ్యక్తులు ప్రధానితో తమకున్న సంబంధాలతో దేశాన్ని ఎలా వంచిస్తున్నారో ప్రజల ముందుకు వెళ్లి వివరిస్తానని అన్నారు. "నాపై అనర్హత వేటు వేసినా.. జైలుకు పంపినా తగ్గేదేలే..



ఆటంకాలు సృష్టించినా వెనకడుగు వేసేది లేదు. నాకు జైలు శిక్షా..? ఐ డోంట్ కేర్..అనర్హతలు లాంటివి నన్ను ఏమి చేయలేవు. ఇలాంటి వాటిని నేను పట్టించుకోను. నా పోరాటాన్ని యధావిధిగా కొనసాగిస్తాను. మోడీని ప్రశ్నిస్తూనే ఉంటాను. నేను నిజం మాట్లాడతాను. మాట్లాడుతూనే ఉంటాను. ప్రజల్లోనే ఉంటాను. భారత్ జోడో యాత్రలో ప్రజల్లోకి వెళ్లాను. నేను దేశ ప్రజాస్వామ్యం కోసం పోరాడాను. పోరాడుతూనే ఉంటాను. ప్రజాస్వామ్యాన్ని కాపాడే వ్యక్తివే అయితే నాకు మాట్లాడే అవకాశం లేకుండా ఎందుకు చేస్తున్నావు? ప్రజల ప్రజాస్వామిక గొంతు వినిపించేందుకు, కాపాడేందుకు నేనిక్కడ ఉన్నాను. రాజకీయ పార్టీలకు గతంలా మీడియా సంస్థల నుంచి లభించిన మద్దతు ఇప్పుడు లేదు. అందుకే ప్రతిపక్షాలు ప్రజల దగ్గరకు వెళ్లడం తప్ప మరో మార్గం లేదు" అని స్పష్టం చేశారు.

దేశమంటే అదానీయేనా?

"ప్రధాని ప్రతిపక్షాలకు ఒక గట్టి ఆయుధాన్ని ఇచ్చారు. ప్రధాని చర్యలతో ఆయన చేసిన తప్పు గురించి చర్చ జరుగుతోంది. అదానీ ఒక అవినీతి, అక్రమార్కుడని ప్రజలందరికీ తెలిసిపోయింది. అలాంటి వ్యక్తిని ప్రధాని మోడీ ఎందుకు కాపాడాలని చూస్తున్నారని జనం చర్చించుకుంటున్నారు. అదానీ గురించి అడిగితే.. దేశంపై దాడి అంటున్నారు. అంటే అదానీయే దేశమని ప్రధాని చెబుతున్నారా?" అని రాహుల్ గాంధీ విమర్శించారు. "దేశం నాకు ప్రేమ, ఆప్యాయత సహా అన్ని ఇచ్చింది. దేశం కోసం పోరాడతా. నేను దేశ న్యాయవ్యవస్థను గౌరవిస్తాను. నాకు సంఘీభావం, మద్దతు ప్రకటించిన ప్రతిపక్షాలకు కృతజ్ఞతలు. అందరం కలసికట్టుగా పనిచేద్దాం. నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నా, లేకున్నా. పార్లమెంటులో ఉన్నా, బయట ఉన్నా. నన్ను జైల్లో పెట్టినా. శాశ్వతంగా అనర్హుడిగా ప్రకటించినా సరే నా పని నేను చేసుకుంటూనే పోతాను. పార్లమెంటులో ఉన్నానా? లేనా? అనేది ప్రశ్న కాదు. దేశం కోసం పోరాటం సాగిస్తూనే ఉంటాను" అని పేర్కొన్నారు. తన పేరు సావర్కర్ కాదని, గాంధీ అని, బీజేపీ ఎంపీల డిమాండ్ మేరకు క్షమాపణలు చెప్పే ప్రసక్తే లేదని రాహుల్ స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రులు అశోక్ గెహ్లాట్, భూపేష్ బఘేలా, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు కెసి వేణుగోపాల్, జైరాం రమేష్‌లు ఉన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

కోరారు. రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీతో ముఖ్యమంత్రి కేసీఆర్ చర్చలు జరిపి వారి సమస్యల పరిష్కారానికి పూనుకోవాలని సూచించారు. గతేడాది ఏప్రిల్ నుంచి వేతన ఒప్పందం జరగాల్సి ఉండగా, నేటికీ ఆ ఊసే లేకపోవడంతో సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు తీవ్ర నిరాశలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 2021 అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా 23 వేల మందిని రెగ్యులర్ చేసామంటూ ముఖ్యమంత్రే స్వయంగా ప్రకటించారని గుర్తు చేశారు. కానీ ఆచరణలో కాంట్రాక్టు కార్మికుల నుంచి ఆర్టిజన్లుగా మాత్రమే గుర్తించారు తప్ప వారిని రెగ్యులరైజ్ చేయలేదని తెలిపారు. నాలుగేండ్లకోసారి ఇచ్చే ఫిట్‌మెంట్‌ను కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

రాహుల్‌పై అనర్హత వేటు అప్రజాస్వామికం

ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తున్న మోడీ నియంతృత్వ చర్యలను సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఖండించింది. పరువునష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై సూరత్‌కోర్టు రెండేండ్ల జైలు శిక్ష విధించిందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తీర్పు అమలుపై నెలరోజుల్లో పై కోర్టుకు వెళ్లడానికి కూడా అవకాశమిచ్చిందని గుర్తు చేశారు. అయినప్పటికీ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆదేశాలతో రాహుల్‌గాంధీని పార్లమెంట్ సభ్యత్వానికి అనర్హుడిగా ప్రకటిస్తూ ఆ సీటు ఖాళీ అయినట్టు లోక్‌సభ సచివాలయం ప్రకటించడం అప్రజాస్వామికమని విమర్శించారు. దేశంలో రాజకీయ ప్రతిపక్షాలను, ప్రతిపక్ష ప్రభుత్వాలను, మోడీకి వ్యతిరేకంగా మాట్లాడే వ్యక్తులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నదని తెలిపారు. రాజ్యాంగ సంస్థలైన ఈడీ, సీబీఐని కేంద్రం తన చేతుల్లోకి తీసుకుని దాడులు చేయిస్తూ, అక్రమ కేసులతో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నదని విమర్శించారు. బీజేపీలో చేరినవారి కేసులకు క్లీన్‌చిట్ ఇస్తూ, లొంగనివారిని అరెస్టులు చేయిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నదని పేర్కొన్నారు. దేశ సంపదను కొల్లగొడుతున్న అదానీపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేయాలంటూ పార్లమెంట్‌లో అన్ని ప్రతిపక్షాలూ నిలదీస్తుంటే, దాన్ని దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఈ దురహంకార వ్యవహారంలో భాగంగానే రాహుల్‌గాంధీపై నేరపూరిత పరువునష్టం మార్గాన్ని ఎంచుకుని, పార్లమెంట్ సభ్యత్వాన్ని తొలగించే దుశ్చర్యకు బీజేపీ ప్రభుత్వం పూనుకున్నదని విమర్శించారు. ఈ నిరంకుశ, ఫాసిస్టు పాలనవల్ల దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని పేర్కొన్నారు. బీజేపీ-ఆర్‌ఎస్‌ఎస్ అప్రజాస్వామిక చర్యలను ప్రజలు, ప్రజాస్వామికవాదులు ఖండించాలని ఆయన కోరారు.

చిన్నారుల్లో పోషకాహారలోపం

(మొదటిపేజీ తరువాయి)

25.6 శాతం మంది ఉన్నారు. కేంద్రపాలిత ప్రాంతం చండీగఢ్‌లో తక్కువగా 8.4 శాతం మంది ఉన్నారు. తక్కువ బరువున్న చిన్నారుల సంఖ్య బీహార్‌లో అత్యధికంగా 41 శాతంగా ఉన్నది. ఈశాన్య రాష్ట్రం మిజోరంలో ఈ సంఖ్య తక్కువగా 12.7 శాతంగా ఉన్నది.

దేశంలోని చిన్నారులు, మహిళల ఆరోగ్యం విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన శ్రద్ధ వహించాలని సామాజిక కార్యకర్తలు, ఆరోగ్య నిపుణులు సూచించారు. సంబంధిత విభాగాలకు అధిక నిధులను కేటాయించి, పథకాలు సక్రమంగా అందేలా చూడాలన్నారు. ముఖ్యంగా పేద చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజాస్వామ్య భావనపై దాడి

(మొదటిపేజీ తరువాయి)

సింగ్‌లు కూడా పాలుపంచుకున్నారు.

ఎన్‌ఆర్‌ఈజీఏలో తీసుకొచ్చిన ఆన్‌లైన్ హాజరు విధానం, ఆధార్ ఆధారిత చెల్లింపులు వంటి మార్పులకు వ్యతిరేకంగా గత నెల పాటుగా ఉపాధి కార్మికులు, కార్యకర్తలు నిరసనలు చేస్తున్నారు. సామాజిక కార్యకర్త సోమ్‌నాథ్, యూఎస్ నుంచి వచ్చిన విద్యార్థి, ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన పలువురు విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని ఎన్‌ఆర్‌ఈజీఏ సంఘర్ష్ తెలిపింది. వారిని నగర మౌరీస్ నగర్ సైబర్ సెల్ పోలీసు స్టేషన్‌కు తరలించారని చెప్పింది. పేదలకు కఠినంగా మారే అంశాలపై బహిరంగా చర్చ జరగడానికి యత్నిస్తున్న శాంతియుత నిరసనకారుల హక్కును యంత్రాంగాలు అణచివేస్తున్నాయని ఆరోపించింది. ప్రజా సమస్యపై బహిరంగంగా చర్చించే హక్కును పౌరులు కలిగి లేరా? అని ఎన్‌ఆర్‌ఈజీఏ సంఘర్ష్ మోర్చా తన ట్వీట్‌లో ప్రశ్నించింది. "తమ ప్రాథమిక హక్కులను వాడుకున్న విద్యార్థులు, కార్యకర్తలు, కార్మికులను ఎందుకు అరెస్టు చేస్తున్నారు? ఇది ప్రజాస్వామ్య భావనపై దాడి" గా అభివర్ణించింది.నిరసనలు శాంతికి విఘాతం కలిగిస్తాయనే భయాన్ని వ్యక్తం చేస్తూ యూనివర్సిటీ.. తమను ఆశ్రయించిందని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. అయితే దీనికి సంబంధించి ఎఫ్ఐఆర్ మాత్రం నమోదు కాలేదనీ, స్పాట్ వద్ద గుమిగూడిన 11 మంది విద్యార్థులను "శాంతియుతంగానే తరలించాం" అని చెప్పారు. నిరసన చేసుకోవడానికి తమకు ముందస్తు అనుమతి ఉన్నప్పటికీ.. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళనలో ఉన్న ఎన్‌ఆర్‌ఈజీఏ కార్మికులను అక్కడి నుంచి బలవంతంగా తరలించారని సామాజిక కార్యకర్తలు తెలిపారు. ఆప్, బీజేపీ లు నిర్వహించే ర్యాలీలు, కార్యక్రమాల కోసం దారి ఇవ్వాలనీ, నిరసన చేస్తున్న ప్రదేశాన్ని విడిచి వెళ్లాలని ఆ సమయంలో తమకు ఆదేశాలు జారీ అయ్యాయని ఎన్‌ఆర్‌ఈజీఏ సంఘర్ష్ మోర్చా ఆరోపించింది.

పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్-లెఫ్ట్ కూటమి సత్తా

- హల్దియా డాక్ అసోసియేషన్ పోల్‌లో క్లీన్‌స్వీప్



కోల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లోని హల్దియా డాక్ అసోసియేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్–లెఫ్ట్ కూటమి తన సత్తా చాటింది. అన్ని స్థానాలనూ గెలిచి క్లీన్‌స్వీప్ చేసింది. దీంతో రాష్ట్రంలోని అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)కు షాకిచ్చి కూటమి ఘన విజయాన్ని సొంతం చేసుకున్నది. టీఎంసీ, బీజేపీలు ఖాతా తెరకుండా సున్నాకే పరిమితమయ్యాయి. హల్దియా డాక్ అసోసియేషన్ పోల్‌లో మొత్తం 19 సీట్లకు గానూ 19ని లెఫ్ట్–కాంగ్రెస్ కూటమి గెలుచుకున్నది. ఈ ఎన్నికల్లో 13 ఏండ్ల తర్వాత టీఎంసీ తుడిచిపెట్టుకొని పోవడం గమనార్హం. బీజేపీ కీలక నేత సువేందు అధికారి కోటలో బీజేపీ సున్నా స్థానాలకే పరిమితమైంది.

పత్తాలేని టీఆర్టీ, గురుకుల నోటిఫికేషన్లు

- రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి
- ఉపాధ్యాయ అభ్యర్థుల్లో నిరాశ

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

ఉపాధ్యాయ పోస్టుల భర్తీ పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహించి ఏడాది దాటినా ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్టీ), గురుకుల నోటిఫికేషన్లు పత్తా లేకుండా పోయాయి. 80 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన విషయం తెలిసిందే. వాటిలో గురుకుల ఉపాధ్యాయ పోస్టులు 12 వేలు, టీఆర్టీ ద్వారా మరో 12 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నట్టు వెల్లడించింది. నాలుగు లక్షల మంది ఉపాధ్యాయ అభ్యర్థులు టెట్‌లో ఉత్తీర్ణత పొంది టీఆర్టీ, గురుకుల నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారు. గురుకుల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చి పది నెలలు దాటింది. ఇప్పటి వరకు నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం పట్ల అభ్యర్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ బడుల్లో ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి సంబంధించి ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వలేదు. దీంతో ఉపాధ్యాయ అభ్యర్థులు ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీఆర్టీ, గురుకుల నోటిఫికేషన్లను విడుదల చేయకపోవడం పట్ల తీవ్ర నిరాశలో ఉన్నారు. ఇంకోవైపు ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ఇప్పట్లో పూర్తయ్యే అవకాశం లేదు. వేసవి సెలవుల్లోనే పూర్తి చేసే అవకాశమున్నది. కానీ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. రాష్ట్రంలో నాలుగు లక్షల మంది ఉపాధ్యాయ అభ్యర్థుల మనోవేదనను అర్థం చేసుకుని వెంటనే టీఆర్టీ, గురుకుల నోటిఫికేషన్ల విడుదల చేయాలని డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రజల మధ్య మతం పేరుతో విద్వేషాలను రెచ్చ గొడుతున్న మోడీ సర్కారు

- కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఐక్యంగా తిప్పికొడదాం
- సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర బృంద నాయకులు
- గోదావరిఖనిలో భారీ బైక్ ర్యాలీ, బహిరంగ సభ



స్వాగతం పలుకుతున్న నాయకులు



పాదయాత్ర ద్వారా గోదావరిఖని చౌరస్తాకు వెళ్తున్న యాత్ర నాయకులు



గోదావరిఖని బహిరంగ సభలో మాట్లాడుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య

నవతెలంగాణ - గోదావరిఖని: కేంద్రంలోని మోడీ సర్కారు ప్రజల మధ్య మతం పేరుతో విద్వేషాలను రెచ్చ గొడుతున్నదని సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర బృంద నాయకులు అన్నారు. కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ బీజేపీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలందరూ గ్రహించి ఐక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ నెల 23న ఆదిలాబాద్ నుండి ప్రారంభమైన జన చైతన్య యాత్ర శనివారం రోజు మధ్యాహ్నం పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోకి ప్రవేశించింది. ఈ యాత్రకు సీపీఐ(ఎం) పెల్లి జిల్లా కమిటీ ఘన స్వాగతం పలికింది. ఈ సందర్భంగా గోదావరి బ్రిడ్జి నుంచి 2వేల మందితో ప్రారంభమైన బైక్‌ర్యాలీ మున్సిపల్ కార్యాలయం మీదుగా భారీ జన ప్రదర్శనతో గోదావరిఖని మెయిన్ చౌరస్తాకు చేసుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభకు పెద్దపల్లి సీపీఐ(ఎం) జిల్లా అధ్యక్షుడు వై.యాకయ్య అధ్యక్షత వహించారు. బృంద నాయకులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్, పి.ఆశయ్య పి.స్కైలాబ్ బాబు, పి.విజయలక్ష్మి, అడివయ్య బిక్షమయ్య, భూపాల్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సభలో మాట్లాడారు. బీజేపీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు లేని నిరుపేదలందరికి సొంత ఇల్లు నిర్మాణానికి సహకారం చేస్తానని ఇచ్చిన మాట మరిచిపోయి మోడీ మాత్రం వేల కోట్ల రూపాయలతో ఇంద్ర భవనం లాంటి ఇల్లు నిర్మించుకున్నారన్నారు. పేదవాడు కట్టుకోవడానికి జానెడు బట్ట కూడా భవిష్యతులో కొనుక్కునే పరిస్థితులు లేకుండా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా అనేక సంస్కరణలు తీసుకువస్తూ... ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతూ వారి జీవన విధానాన్నే ప్రశ్నార్థకంగా మారుస్తున్నాడని ధ్వజమెత్తారు. భవిష్యతులో తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు అతను తప్పు దోవ పట్టించే విధంగా, మాటలతో ప్రజల్లో చిచ్చుపెట్టి రెచ్చగొడుతున్నాడన్నారు. రానున్న కాలంలో కేంద్రం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధాలను వ్యతిరేకిస్తూ ప్రజలు బీజేపీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

13సార్లు గ్యాస్ ధరలు పెంచిన ఘనత మోడీదే : ఎమ్మెల్యే కోరుకంటి చందర్

బహిరంగ సభలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 13సార్లు గ్యాస్ ధరలు పెంచిన ఘనత మోడీ సర్కారుదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నదన్నారు. నిత్యం ధరలను పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక వర్గానికి వ్యతిరేకంగా నాలుగు నల్ల చట్టాలను తీసుకువచ్చిందన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను అదానీ, అంబానీలాంటి ప్రైవేట్, కార్పొరేట్ శక్తులకు దారదత్తం చేస్తూ వారికి ఊడిగం చేస్తుందని మండిపడ్డారు. సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు సంస్థకు సంబంధించిన బొగ్గు బ్లాక్‌లను వేలం వేస్తూ బీజేపీ కుట్రలు చేస్తున్నదని తెలిపారు. బీజేపీ నాయకులు మత విద్వేశాలను రెచ్చ గొడుతూ రాజకీయ చేస్తున్నారన్నారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ రాష్ట్రంపై కేంద్రం అక్కసు కక్కుతుందని, ఈడీ విచారణ పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నదన్నారు. రాబోయే రోజుల్లో మోడీ సర్కారుకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. బీజేపీ హటావో... గరీబ్ బచావో అంటూ నినాదించారు. సీపీఐ(ఎం) చేస్తున్న భూ పోరాటానికి మద్దతు ప్రకటిస్తూ పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. ఈ బహిరంగ సభలో సీపీఐ(ఎం) పెద్దపెల్లి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యంరావు, ఎ.మహేశ్వరి, ఎం. రామాచారి, వి.కుమారస్వామి, సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.జ్యోతి, మెండె శ్రీనివాస్, ఉల్లి మొగిలి, ఎస్ వెంకన్న, ఈ కుమార్, మేదరి సారయ్య, ఆసరి మహేష్, అన్నం శ్రీనివాస్, ఆరెపల్లి రాజమౌళి, ఎస్కే గౌస్, ఎన్.శంకర్, లావణ్య, బూడిద గణేష్, నామని బిక్షపతి, జి లక్ష్మారెడ్డి, కే సాగర్, సిహెచ్ ఓదెలు, లక్ష్మీనారాయణ, సిహెచ్ ఉపేందర్, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

మోడీ, అమిత్‌షా నాయకత్వంలో రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే కుట్ర

నవతెలంగాణ - పెద్దపల్లి : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని ప్రధాని మోడీ, అమిత్‌షాల నాయకత్వంలో ధ్వంసం చేయాలనే కుట్ర జరుగుతున్నదని జనచైతన్యయాత్ర బృంద నాయకుడు, సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య ఆందోళన వ్యక్తం చేశారు. జనచైతన్య యాత్రలో భాగంగా పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి యాత్ర బృందం నాయకులు ఎస్.వీరయ్య సభ్యులు పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఎస్.వీరయ్య మాటాడుతూ.. కులాలు, మతాల పేరుతో దేశంలో ఉన్మాదాన్ని సృష్టించాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసం ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.



బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్



బహిరంగ సభలో అభివాదం చేస్తున్న నాయకులు



గోదావరిఖని : బహిరంగ సభలో పాల్గొన్న ప్రజలు, నాయకులు, కార్యకర్తలు



పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో జన చైతన్య యాత్ర బృంద సభ్యులు

కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం.. కార్మికులకు శాపం..

- అరకొర నిధులు.. అటకెక్కిన రైలు పట్టాలు
- కానరాని కేంద్రీయ విద్యాలయ నిర్మాణం
- అంతా ఎంపీ బండి వైఫల్యమే..?

నవతెలంగాణ - సిరిసిల్ల

కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం రాజన్న సిరిసిల్ల జిల్లా కార్మికలోకానికి శాపంగా మారింది. రాజన్న సిరిసిల్ల జిల్లా అనగానే కార్మిక క్షేత్రంగా అందరికీ తెలుసు.. ఈ జిల్లాలో బీడీ కార్మికులు, నిర్మాణారంగ కార్మికులు, అసంఘటిత కార్మికులు ఎక్కువగా ఉండే ప్రాంతం. ఈ రంగాల్లో ఉండే వారికి కార్మికుల భీమా వర్తించి కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే ఈఎస్ఐ హాస్పిటల్‌లో పూర్తిస్థాయి వైద్యాన్ని ఉచితంగా అందిస్తారు. అయితే సిరిసిల్ల జిల్లాలో ఈఎస్ఐ హాస్పిటల్‌కు శంకుస్థావన చేసి ఏండ్లు గడుస్తున్నా నిర్మాణం మాత్రం శంకుస్థాపన శిలాఫలకం దగ్గరే ఉండిపోయింది. ఈ హాస్పిటల్ మంజూరు కూడా కరీంనగర్ ఎంపీగా పొన్నం ప్రభాకర్ బోయిన్పల్లి వినోద్ కుమార్లు ఉన్నప్పుడు చేసిన కష్టానికి అని చెప్పుకోవచ్చు. కానీ కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ గెలిచి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఈఎస్ఐ హాస్పిటల్‌పై దృష్టి సారించకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అనే చందంగా మారింది. ఈ ఎస్ ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణం పూర్తయితే కార్మిక వర్గానికి 100పడకల ఆసుపత్రి అందుబాటులోకి వస్తుంది. కార్మిక రంగాల్లో ఉన్న వేలాది కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుంది. కానీ ఎంపీ వైఫల్యం కారణంగా ఒక్క అడుగు కూడా ముందు పడలేదు. ఒక ఈఎస్ఐ హాస్పిటల్ ఒక్కటే కాకుండా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నడిచే కేంద్రీయ విద్యాలయం పరిస్థితి కూడా అలానే ఉంది.

ఎంపీ వినోద్ కుమార్ చరవతో సిరిసిల్ల జిల్లా కేంద్రానికి కేంద్రీయ విద్యాలయం మంజూరై తరగతులు అద్దె భవనం నడుస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయానికి స్థలం సేకరించి కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చినప్పటికీ నిధులు కేటాయించకపోవడంతో నిర్మాణం ఆగిపోయింది.ఈ కేంద్ర విద్యాలయంపై ఎంపీ బండి సంజయ్ నాలుగేండ్లలో కనీసం పట్టించుకోవడంలేదని జిల్లాలో తీవ్ర విమర్శలున్నాయి.

అటకెక్కిన రైలు పట్టాలు..

రాజన్న సిరిసిల్ల జిల్లా చిరకాల వాంఛ అయిన రైల్వే మార్గం ఎంపీ బండి సంజయ్ పుణ్యమా అని అటకెక్కింది. రైలెక్కాలన్న జిల్లా వాసుల కళ, ఎంపీ నిర్లక్ష్యంతో దూరమవుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కరీంనగర్ ఎంపీగా ఉన్న సందర్భంలో 2007లో కొత్తపెల్లి మనోహరాబాద్ రైల్వే మార్గ సర్వేకు అనుమతులు లభించాయి. బోయిన్పల్లి వినోద్ కుమార్ ఎంపీగా ఉన్న సందర్భంలో కేంద్రంపై ఒత్తిడితేవడంతో రూ.1160కోట్ల వ్యయంతో అంచనాలు వేశారు. కానీ ఈ రైల్వే లైన్‌కు 33శాతం వాటా రాష్ట్ర ప్రభుత్వం భరించాలనే కేంద్ర ప్రభుత్వం నిబంధనకు ఒప్పుకున్న రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.380 కోట్ల రాష్ట్ర వాటాను భూ సేకరణ చేసి ఇవ్వడానికి ఒప్పుకుంది.2016ఆగస్టు 7న దేశ ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేశారు. కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే మార్గం మొత్తం 151కిలోమీటర్లు, దీనిని నాలుగు విభాగాలుగా విభజించి మొదటి దశలో గజ్వేల్-మనోహరాబాద్ వరకు, రెండవ దశలో గజ్వేల్ -దుద్దెడ వరకు, మూడవ దశలో దుద్దెడ-సిరిసిల్ల, నాలుగో దశలో సిరిసిల్ల - కొత్తపల్లి వరకు, పూర్తి చేయాలని ఉద్దేశంతో పనులు ప్రారంభించారు.
కేంద్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో కేటాయిస్తున్న అరకొరా నిధులతో ఈ రైల్వే లైన్ నత్తనడకన సాగుతోంది. గడిచిన ఎనిమిది ఏండ్లలో నిధులు లేక కేవలం రెండవ దశ వరకే పూర్తి చేసి పనులు ఆగిపోయాయి. మూడవ దశ దుద్దెడ - సిరిసిల్ల వరకు, నాలుగో దశ సిరిసిల్ల - కొత్తపల్లి వరకు నిర్మాణం చేపట్టాల్సి ఉంది. నిధుల లేమితో ఇప్పటికే పూర్తయివాల్సిన రైలు పట్టాలు కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం, స్థానిక ఎంపీ బండి సంజయ్ నిర్లక్ష్యంతో, పట్టింపులేనితనంతో, నత్త నడకన సాగుతోంది.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైలు మార్గం కోసం 724.30 ఎకరాల భూమి అవసరం ఉండగా, 38 కిలోమీటర్ల మేర రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ పూర్తి చేసి, రూ.75కోట్లు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించి, రైల్వే మార్గ పనులకు ఏ ఆటంకం లేకుండా సుగమం చేసింది. ఇప్పటికైన ఎంపీ బండి సంజయ్ నిర్లక్ష్యం వీడి శ్రద్ధ వహించి,కార్మికులు ప్రయోజనాల కోసం శిలాఫలకానికి పరిమితమైన ఇఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం ఒత్తిడి తేవాలని,కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి, రైల్వే లైను నిర్మాణానికి చొరవచూపాలని సీపీఐ(ఎం) సిరిసిల్ల జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.

నేడు రాజన్న సిరిసిల్ల జిల్లాలో..

సీపీఐ(ఎం) జనచైతన్య యాత్ర, బహిరంగ సభ



నవతెలంగాణ - సిరిసిల్ల

బీజేపీ అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి చైతన్యం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ చేపట్టిన జనచైతన్య యాత్ర ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటించనుంది. మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న లేబర్ అడ్డా వద్ద బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య పాల్గొంటున్నారని, రాజన్న సిరిసిల్ల జిల్లా కార్మిక, కర్షక, ప్రజానీకం బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని శనివారం విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మూషం రమేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన చైతన్య యాత్రకు సిరిసిల్ల జిల్లాలోని బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ పార్టీలు మద్దతు తెలియజేస్తూ ఆదివారం జరిగే బహిరంగ సభలో పాల్గొంటున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, ఎర్రవెల్లి నాగరాజు, కోడం రమణ, సూరం పద్మ, మల్లారపు ప్రశాంత్, మోర అజయ్, నక్క దేవదాస్, రమేష్ చంద్ర, గడ్డం రాజశేఖర్, ఎలిగేటి రాజశేఖర్ పాల్గొన్నారు.

నర్మాల గురుకుల వసతి గృహంలోని సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కల్యాణ్ కుమార్

నవతెలంగాణ - గంభీరావుపేట : గంభీరావుపేట మండలం నర్మాలలోని గురుకుల వసతి గృహాన్ని ఎస్ఎఫ్ఐ నాయకులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కలిసి పలు సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కల్యాణ్ కుమార్ మాట్లాడుతూ గురుకుల హాస్టల్ చుట్టుపక్కల ఉన్న ప్రహరీ గోడ ఎత్తు చిన్నదిగా ఉండటంతో, చుట్టుపక్కల ప్రాంతం ఆటవీ ప్రాంతం కావడంతో వన్య ప్రాణులు అడివిపందులు రోడ్డు దాటుకుంటూ పోయేలా భయంకరంగా ప్రహరీ గోడ మారిందన్నారు. ప్రహరీ గోడకు మరమ్మతులు చేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులను కోరినా ఫలితం లేదన్నారు. తక్షణమే అధికారులు స్పందించి ప్రహరీ గోడకు మరమ్మతులు చేపట్టి సోలార్ ఫెన్సింగ్ అమర్చాలని డిమాండ్ చేశారు.

మిల్లెట్ ఫుడ్‌పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ - గంభీరావుపేట : గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలకు, యూత్ గ్రూప్‌నకు మిల్లెట్ ఫుడ్‌పై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. రక్త హీనత లోపాలను అధిగమించేందుకు చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్లు తినాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుండి మంథనిలో క్రైస్తవ సభలు

నవతెలంగాణ - మంథని : మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో క్రైస్తవ వార్షిక సభలు ఏర్పాటు చేసినట్లు పాస్టర్లు వల్లూరి ప్రభాకర్, వాసాల జాన్ తెలిపారు. ఈ నెల 27నుండి 29వరకు మంథని పట్టణంలోని పవర్ హౌస్ కాలనీ సీయోను ప్రార్థన మందిరంలో వార్షిక సభలు ఉంటాయని చెప్పారు. మంథని నియోజకవర్గంలోని పాస్టర్లు, సంఘ పెద్దలు, విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులకు పరీక్షా ప్యాడుల పంపిణీ

నవతెలంగాణ - మంథని : మంథని మండలం కన్నాల, కమాన్‌పూర్ మండలం జూలపల్లి జడ్పిహెచ్‌ఎస్ సెకండరీ పాఠశాలలో శనివారం విద్యార్థులకు సింగిల్ విండో చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి సూచన మేరకు యూత్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో సభ్యుడు ఇజ్జగిరి సాకేత్ పరీక్ష ప్యాడులు, పెన్నులు, జామెట్రి బాక్కులు అందజేశారు. . కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణం ప్రారంభం



నవతెలంగాణ - ఓదెల : ఓదెల మండలం పిట్టల ఎల్లయ్యపల్లి గ్రా మంలో క్రీడా ప్రాంగ ణాన్ని శనివారం సర్పంచ్ పిట్టల సరితరవికుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేల్పుల సరోజన, కార్యదర్శి చంద్రశేఖర్, వార్డు సభ్యులు వేల్పుల వనిత, మానస, కో ఆప్షన్ సభ్యుడు చిక్కుడు కొమరయ్య పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలను పరిశీలన

నవతెలంగాణ - సుల్తానాబాద్ : సుల్తానాబాద్ పట్టణంలోని 2, 13, 14 వార్డులలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను శనివారం మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ భాస్కర్ పరిశీలించారు. అంగన్వాడీల పనితీరు మెరుగ్గా ఉందని, రెండో వార్డులో బిల్డింగ్, 13, 14 వార్డులలో మూత్రశాలలు లేకపోవడంపై రిపోర్టు పై అధికారులకు పంపిస్తున్నట్లు తెలిపారు.

జనరంజకమైన పాలన అందిస్తున్న సీఎం కేసీఆర్

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



మాట్లాడుతున్న కోరుకంటి చందర్

నవతెలంగాణ - గోదావరిఖని : తెలంగాణలో సీఎం కేసీఆర్ జనరంజకమైన పాలన అందిస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం గోదావరిఖని తిలక్‌నగర్ డౌన్‌లోని విశ్వం ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి, టీఎస్ఎంఎస్ఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ టీఎస్‌టీఎస్ మాజీ చైర్మన్ డాక్టర్ చిరుమిల్ల రాకేశ్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా రమేష్ నగర్ చౌరస్తా నుంచి విశ్వం కమ్యూనిటీ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో రామగుండం అభివృద్ధి కుంటుపడిందని, ప్రజలు అనేక ఇబ్బందులకు గురి కావడంతోపాటు వారి జీవన విధానం అస్తవ్యస్తంగా తయారైందన్నారు. ప్రస్తుతం రామగుండం నియోజవరంలో అన్ని విధాలుగా అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ సంపదను అదానీ, అంబానీలకు దోచిపెడుతూ దేశ ఆర్థిక భవితవ్యాన్ని ప్రధాని మోడీ నాశనం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలతో దేశంలోనే నెంబర్ వన్‌గా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. రాష్ట్ర ప్రజలంతా సంక్షేమం బాటలో జీవితాన్ని కొనసాగిస్తుంటే ఓర్వలేని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు విషపు ప్రచారాలు చేస్తున్నాయన్నారు. ఈసారి దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ క్రియాశీలంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెంట రాజేష్, కొమ్ము వేణు, పాముకుంట్ల భాస్కర్, దాతు శ్రీనివాస్, నాయకులు మూల విజయారెడ్డి, పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, తోడేటి శఅంకర్ గౌడ్, అడప శ్రీనివాస్, మెతుకు దేవరాజ్, నడిపల్లి మురళీధర్ రావు, జెవి రాజు, అదర్ సండే సమ్మారావు, సిరాజుద్దీన్, ప్యారేమియా, ఈదునూరి శ్రీకాంత్, బండి చంద్రమౌళి, దొమ్మేటి వాసు తదితరులున్నారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



నవతెలంగాణ - సిరిసిల్ల

సైబర్ నేరాల పట్ల అవగాహన లేకపోవడం వల్లే నేరాలు అధికమగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం సిరిసిల్లలో ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ఆశ, భయం అనే రెండు అంశాల మీద సైబర్ నేరాలు చేస్తున్నారన్నారు. ఒక వ్యక్తికి ఏదైనా ఆశ చూపించి తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు వస్తాయని అతని నుండి వ్యక్తిగత సమాచారం తీసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, భయం అనే పద్ధతిలో ఏదైనా ఒక వ్యక్తికి సంబంధించిన బ్యాంక్ అకౌంట్ గాని పాన్ కార్డు గాని ఇతర అకౌంట్లు బ్లాక్ అవుతుందని భయపెట్టి వారి వ్యక్తిగత సంవత్సరం తీసుకొని సైబర్ నేరాలు చేస్తున్నారన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో పంచకూడదని నేరగాళ్లు అలాంటి అవకాశాల కోసం ఎదురు చూస్తారని, అందువల్ల మొబైల్ వాడేటప్పుడు జాగ్రత్త పడాలన్నారు. సైబర్ అటాక్ జరిగితే వెంటనే 1930కి కాల్ చేస్తే మీరు పోగొట్టుకున్న నగదును తిరిగి పొందేలా చేయవచ్చని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత వారం రోజుల్లో చాలా సైబర్ నేరాలు జరిగాయని తెలిపారు.



సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

నవతెలంగాణ - గోదావరిఖని : ఇంటర్నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ (ఐఎస్‌టిఎస్‌ఓ)లో ఎన్టీపీసీ ఏరియాలోని శ్రీ చైతన్య విద్యార్థులు తమ సత్తా చాటారు. ఒలింపియాడ్ పరీక్షలో 43 మంది విద్యార్థులు ద్వితీయ స్థాయిలో కూడా అర్హత సాధించారు. ప్రథమ బహుమతి యశ్ సింగ్ రాణా, నాలుగవ బహుమతి జాయ్ దాస్ గుప్తా, ఐదవ బహుమతి బి.అభిలాష్, 11 విద్యార్థులు కన్సోలేషన్ బహుమతులు గెలుచుకున్నారు. అంతేకాకుండా మ్యాథమెటిక్స్‌లో 9మంది విద్యార్థులు, ఇంగ్లీషులో 10విద్యార్థులు, జనరల్ నాలెడ్జ్‌లో 4మంది విద్యార్థులు, అర్థమెటిక్‌లో 12మంది, సైన్స్‌లో 8మంది విద్యార్థులు అర్హత సాధించారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన ఈ విజయానికి కారణమని పాఠశాల ప్రిన్సిపాల్ రవికాంత్ కొనియాడారు. విజేతలైన విద్యార్థులను అకాడమిక్ డీన్ తేజేశ్వర్‌రావు, ఏఓ నమ్రత, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న మోడీ సర్కార్

ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్



నవతెలంగాణ - గోదావరిఖని : మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నదని ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్ అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీపై అనర్హతవేటు వేయడంపై ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో శనివారం అర్థనగ్న ప్రదర్శన నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ రాహుల్ గాంధీపై లోక్ సభ తీసుకున్న చర్య అప్రజాస్వామికమని, భావ ప్రకటనా స్వేచ్ఛను హరించడమే అన్నారు. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సమానత్వం, లౌకికవాద రక్షణ కోసం రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా చేసిన భారత్ జోడో యాత్ర ఆయన ఇమేజ్‌ను అమాంతం పెంచిందని, అది ఓర్వలేకనే ఫాసిస్టు, ఫ్యూడల్ లక్షణాలతో మోడీ సర్కార్ భయంతో రాహుల్ గాంధీపై ఇలా చర్యలు తీసుకుందని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రజాస్వామ్య పద్ధతిలో ఆలోచించి అనర్హత వేటును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గుమ్మడి కుమారస్వామి, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంచార్జి వికాస్, నాయకులు తదితరులున్నారు.

మోడీ దిష్టి బొమ్మ దహనం

నవతెలంగాణ-పెగడపల్లి

పెగడపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మోడీ దిష్టి బొమ్మను శనివారం దహనం చేశారు. కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరితో పరిపాలన చేస్తుందని ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర రాములుగౌడ్, లింగాపూర్ సర్పంచ్ ఈరెల్లి శంకర్, ఉపాధ్యక్షుడు తడగొండ రాజు,ప్రధానకార్యదర్శి చాట్ల విజయభాస్కర్, సురకంటి సత్యనారాయణ రెడ్డి, అధికార ప్రతినిధి పూసాల తిరుపతి, వెంగళాయిపేట సింగిల్ విండో డైరెక్టర్ తోట మల్లేశం,పట్టణ యూత్ అధ్యక్షులు వడ్లూరి ప్రవీణ్ కుమార్, ఎస్సీ సెల్



అధ్యక్షుడు చాట్ల ప్రశాంత్,యూత్ జిల్లా ప్రధానకార్యదర్శి కొండం మధుసూదన్ రెడ్డి,కార్యదర్శులు తడగొండ తిరుపతి,బొమ్మగోని జితేందర్ గౌడ్. కొత్త నరేందర్ రెడ్డి. వొలుపుల నరేందర్ రెడ్డి. అలువాల మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ -జగిత్యాల

సారంగాపూర్ మండలం కోనాపూర్ గ్రామంలో రూ.15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ భూమి పూజ చేశారు. అనంతరం గ్రామంలోని కంకాలమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుర్రాల రాజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ మల్లారెడ్డి, సర్పంచ్ ఆకుల జమున, వైస్ ఎంపీపీ సురేందర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సుధాకర్‌రావు పాల్గొన్నారు.

చిన్నారుల తల్లిదండ్రులకు శుభవార్త

- ఏడాది పాటు ఉచిత ఓపి వైద్య సేవలు
- సాయిసింధు హాస్పిటల్ డాక్టర్ వి.సతీష్‌రెడ్డి

నవతెలంగాణ-కరీంనగర్



డాక్టర్ .వి. సతీష్‌రెడ్డి

వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడే చిన్నారుల తల్లిదండ్రులకు శుభవార్త. నగరంలోని సాయిసింధు పిల్లల హాస్పిటల్‌లో అనారోగ్య సమస్యలతో బాధపడే పిల్లలకు ఏడాది పాటు ఎలాంటి కన్సల్టేషన్ ఫీజు తీసుకోకుండా, ఉచితంగా ఓపి సేవలు అందిస్తున్నట్టు ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్.వి. సతీష్‌రెడ్డి సింధుర ప్రియాంక తెలిపారు. ఈ మార్చి నెల నుండి సేవలు ప్రారంభమైనట్టు చెప్పారు. ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ వి.సతీష్‌రెడ్డి దంపతులకు మొదటిసారిగా పాప జన్మించిన సందర్భంలో ఈ పథకం అమలులోకి తెచ్చినట్టు తెలిపారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న తమ ఆసుపత్రికి ఉచిత వైద్య పరీక్షల కోసం తీసుకువచ్చి, తాము అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే తమ హాస్పిటల్‌లో అన్ని ప్రముఖ ఇన్సూరెన్స్‌ల క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్, గవర్నమెంట్ రీఇంబర్స్‌మెంట్ సౌకర్యం ఉన్నట్లు పేర్కొన్నారు.

చైన్ స్నాచర్‌కు దేహశుద్ధి

పోలీసులకు అప్పగింత

నవతెలంగాణ-జగిత్యాల

పట్టణంలోని బైపాస్ రోడ్‌లో కృష్ణానగర్‌కు చెందిన రంగ లలిత అనే మహిళ తన స్నేహితులతో కలిసి సాయిబాబా గుడిలో జరుగుతున్న అఖండ సాయి నామ సప్తాహంలో పాల్గొని తిరిగి ఇంటికి వెళ్తోంది. ఈ క్రమంలో బైపాస్ రోడ్‌లో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి ఆమెను అడ్డగించి, మెడలో ఉన్న పుస్తెలు తాడును లాక్కొని పారిపోతుండంగా స్థానికులు నిందితులను వెంబడించారు. దొంగ బైపాస్ రోడ్డు నుంచి శివసాయి లాడ్జి వరకు దొంగ పరిగెత్తుకుంటూ పారిపోయే ప్రయత్నం చేయగా, స్థానికులు దొంగలు పట్టుకొని దేహశుద్ధి చేసి పట్టణ సీఐ కిషోర్‌కు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దొంగను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్‌లో గ్రాడ్యుయేషన్ డే

నవతెలంగాణ-కొత్తపల్లి

మండలంలోని సెయింట్ జార్జ్ పాఠశాలలో సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్(సిబిఎస్ఇ) కెజి -2 విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డేను శనివారం నిర్వహించారు. చిన్నారి గ్రాడ్యుయేట్‌లతో పాటు వారి అధ్యాపక బృందం, చైర్మన్, ఇన్‌చార్జిలతో పాటు తల్లిదండ్రులతో ఆడిటోరియం నిండిపోయింది. కేజీ-2 విద్యార్థులు నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చైర్మెన్ డాక్టర్ పి. ఫాతిమారెడ్డి, సర్టిఫికేట్లను అందజేశారు.

పెండింగ్ కేసులు తగ్గించాలి

నవతెలంగాణ- కరీంనగర్ క్రైమ్

పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్‌హెచ్‌ఓలు పెండింగ్ కేసులు తగ్గించేందుకు ప్రత్యేక ప్రాధాన్యతనివ్వాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు ఆదేశించారు. పెండింగ్ కేసులు పరిమిత సంఖ్యకు లోబడి ఉండాలని చెప్పారు. కరీంనగర్‌లోని పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో ఎస్‌హెచ్‌ఓలు, కోర్టు డ్యూటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. నేరాలను ఛేదించడాన్ని సవాల్‌గా తీసుకోవడంతోపాటు నియంత్రణకు పగడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు.

తొలిమెట్టు కార్యక్రమాన్ని తనిఖీ చేసిన రాష్ట్ర పరిశీలకులు

నవతెలంగాణ-కోరుట్ల



ఉపాధ్యాయులతో బృందం

కోరుట్ల మండలంలోని ఐలాపూర్, ధర్మారం పాఠశాలలను తొలిమెట్టు నిర్వహణను రాష్ట్ర పరిశీలకురాలు కె. శ్రీలతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు, తరగతి వారీగా బోధన, వ్యక్తిగతంగా విద్యార్థుల పఠన, రాత సామర్థ్యాలను, మూల్యాంకనం, గ్రేడ్ల వారీగా విద్యార్థుల పురోగతిపై ప్రత్యక్షంగా పరిశీలించారు. రాష్ట్ర పరిశీల కురాలు కె. శ్రీలత రావు మాట్లాడుతూ.. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు అభ్యసనాస్థాయి మెరుగుపడిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ సంధ్య, వి.గంగారెడ్డి, ఎ.వెంకటరమణ, బి.మోహన్, సిఆర్పి జ్యోతి ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీ కొన్ని మహిళలకు గాయాలు

నవతెలంగాణ-శంకరపట్నం: శంకరపట్నం మండల పరిధిలో కేశవపట్నం గ్రామానికి చెందిన, గూడూరి రాధ అనే మహిళ శనివారం తమ గేదెను తీసుకుని రోడ్డుపై నుంచి వెళ్తుండగా ద్విచక్ర వాహనం మైనర్ బాలుడు ద్విచక్ర వాహనం డ్రైవ్ చేస్తూ మహిళను ఢీకొట్టగా తీవ్ర గాయాలయి. స్థానికులు వెంటనే 108కి సమాచారం అందించగా 108 అంబులెన్స్ పైలట్ ఖలీలుల్లా, ఈఎంటి సురేష్‌ఘటన స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స అందించి, కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చినట్లు తెలిపారు.

అల్ఫోర్స్ ఆరంభోత్సవం వేడుకలు

నవతెలంగాణ -జగిత్యాలటౌన్



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

విద్యార్థులకు కలల పట్ల అవగాహన ఉండాలని, వాటిలో నైపుణ్యం పొందే విధంగా ప్రోత్సాహాన్ని అందించి వారికి అన్ని రకాలుగా చేయుతనివ్వాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక ఒక వేడుక మందిరంలో మల్యాల ఎక్స్ రోడ్లో గల అల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్ ఆరంభోత్సవ పేరుతో నిర్వహించినటువంటి వార్షిక వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందని, విద్యా విధానాన్ని ఉత్తేజపరుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ మొబైల్ ఫోన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాటి వాడుకను తక్కువ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు

ప్రజాచైతన్య యాత్రను విజయవంతం చేయాలి

సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

నవతెలంగాణ-జమ్మికుంట

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న కరీంనగర్ జిల్లాలో జరిగే సీపీఐ(ఎం) ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. శనివారం జమ్మికుంట సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో జోన్ కమిటీ సభ్యులశాఖ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద కార్పొరేట్ విధానాలను అనుసరిస్తుందని, ఈ బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజ్యాంగ పరిరక్షణ కోసం లౌకికత్వం కోసం సామాజిక లక్ష్యం దిశగా ఆలిండియా కమిటీ పిలుపు మేరకు ఈ రాష్ట్రంలో 3 బస్సు జాతాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ బస్సు జాతాలు ఆదిలాబాద్ నుండి వివిధ జిల్లాలు తిరుగుతూ ఈనెల 26న కరీంనగర్ సరిహద్దు ఓద్యారం వద్ద జిల్లాలోకి వస్తుందని తెలిపారు. ఈ జిల్లా సరిహద్దు దగ్గర బైక్ ర్యాలీలతో స్వాగతం పలికి, కరీంనగర్ గీతా భవన్ చౌరస్తా వద్ద నుండి కోతి రాంపూర్ చెన్నమనేని గార్డెన్‌లో భారీ బహిరంగ సభ జరగబోతోంది అని చెప్పారు. ఈ బహిరంగ సభ




సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

అనంతరం మళ్లీ 400 బైకులతో ర్యాలీ మొదలై దేవక్కపల్లి సిద్దిపేట జిల్లా సరిహద్దు వద్ద బైక్ ర్యాలీ వీడ్కోలు పలకడం జరుగుతుందన్నారు. ఈ జన చైతన్య యాత్రను జయప్రదం కోసం ప్రతి ఒక్క కార్యకర్త ,మేధావు లు, ప్రజలు జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం సినిమా నటుల పైన సినిమాల పైన రచయితలు ప్రజాస్వామ్యవాదులు ప్రశ్నించే వ్యక్తులపైన తమకేవు సంస్థలు అనుకుంటున్నా ఈడి గాని ఐటీ గాని సిబిఐ లాంటి సంస్థలను పురి గొల్పుతూ తద్వారా ఈ రాజ్యాంగాన్ని పరిహాసం చేసే విధంగా వ్యవహరిస్తుందని దీన్ని మొత్తం కూడా ప్రజలను చైతన్యం చేయడమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. ఆకలి సూచికలో 150 స్థానం దాటిందని మరోవైపు శిశు మరణాలు రేటు పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జమ్మికుంట జోన్ కార్యదర్శి శీలం అశోక్, జోన్ కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, రాములు, జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్ ,తిప్పర బోయిన శ్రీకాంత్ నాయకులు కన్నం సదానందం, బైరం సమ్మయ్య ,గడ్డం శోభన్ , రాజకుమారి పాల్గొన్నారు.

కాళేశ్వరం లింక్2 పనుల్లో నిర్లక్ష్యం

- ఇష్టానుసారంగా బోరు బ్లాస్టింగ్
- నిబంధనలు పాటించని మేఘా కంపెనీ
- ప్రజల ప్రాణంలతో చెలగాటం
- భయాందోళనలో సమీప గ్రామాల ప్రజలు





నవతెలంగాణ-వెల్గటూర్

మండల కేంద్రంలోని పెద్ద వాగులో మేఘా కంపెనీ చెపడుతున్న కాళేశ్వరం లింక్-2 పనుల్లో మేఘా కంపెనీ నిర్లక్ష్యంగా స్పష్టంగా కనిపిస్తోంది. కనీస నిబంధనలు పాటించకుండా కరీంనగర్ రాయపట్నం రాష్ట్ర రహదారి పైన వెళ్లే ప్రయాణికులతో పాటు రాజక్కపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ పక్కన సిమెంట్ బ్రిక్స్‌లో కార్మికులు నిత్యం పని చేస్తుంటారు. అయితే మెగా కంపెనీ ఇష్టానుసారంగా మోతదుకు మించిన బోర్ బ్లాస్టింగ్‌తో, నిత్యం భూ ప్రకంపాలను తలపించేలా ఎప్పుడు పడితే అప్పుడు బ్లాస్టింగ్ పెడుతున్నారు. దీంతో ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా పోయింది. బ్లాస్టింగ్ వల్ల లేచిన రాళ్ల ముక్కలతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రజలు బతుకుతున్నారు. రాళ్లు, దుమ్ము కారణంగా శ్వాసకోస సంబంధ వ్యాధులు వస్తాయోనని ఆందోళన చెందున్నారు. శనివారం సాయంత్రం పెట్టిన బోర్ బ్లాస్టింగ్ వల్ల పలువురు ప్రాణాలతో బయట పడినట్లు రోడ్డు వెంట వెళ్లే వారు, అక్కడే సిమెంట్ ఇటుకల తయారు చేస్తున్న కార్మికులు భయాందోళన చెందారు. ఒక్కసారి ఏమి చేయాలో ఎటు వెళ్లాలో తోచలేదు.

తృటిలో బయట పడ్డాం..



నా పేరు వేముల నరేష్ నేను నా స్నేహితుడు హరీష్ ఇద్దరం కలిసి వెల్గటూర్ వెళ్లి ఇంటికి తిరుగు ప్రయాణంలో మెగా కంపెనీ కాళేశ్వరం లింక్2 పనుల్లో పెట్టిన బ్లాస్టింగ్ వాల్ల తృటిలో ప్రాణాపాయం నుండి బయటపడ్డాం. వెల్గటూర్ బ్రిడ్జి వద్దకు రాగానే బ్లాస్టింగ్ పెట్టడంతో అరకిలో మీటర్ దూరం వరకు 4ఎంఎం సైజులో ఉండే రాళ్లు మా వైపు దూసుకువచ్చాయి. గమనించి ద్విచక్ర వాహనాన్ని పక్కకు తిప్పినం, కానీ అక్కడ పని చేస్తున్న సిబ్బంది ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదు. కనీసం సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. రాళ్లు తగిలి ప్రజలు ప్రాణం పోతే ఎవరు బాధ్యులు, బ్లాస్టింగ్ పెట్టు సమయంలో హారన్ ఇవ్వడంతో పాటు రహదారి పైన వచ్చే వాహనాలు ఆపితే ఆగమా ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారని మండిపడ్డారు.

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ

నవతెలంగాణ -జగిత్యాలటౌన్



నిరసన తెలుపుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుంచి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ జెండాలు పట్టుకుని తహసీల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రోడ్డుపై బైటాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రధాని మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని యావత్ భారత దేశం ఖండిస్తోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న పాలకులకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు గిరి నాగభూషణం, బండ శంకర్, కొత్త మోహన్, తటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, కల్లేపల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, నక్క జీవన్, పులి రాము, గుండా మధు, మన్సూర్, నేహాల్, చాంద్ పాషా, రఘువీర్, గోపి, మహిపాల్ పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఓరుగంటి ఆనంద్

నవతెలంగాణ-మానకొండూర్

తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ మానవత్వం చాటుకున్నారు. శంకరపట్నం మండలం పర్యటనలో భాగంగా శనివారం ఆనంద్ తన వాహనంలో వెళ్తున్నారు. ఈ క్రమంలో మానకొండూరు మండలంలోని ఈదులగట్టెపల్లి విద్యుత్ ఉపకేంద్రం ముందు సిరిసిల్లకు చెందిన భార్యభర్తలు తమ ద్విచక్రవాహనంపై కరీంనగర్ వైపు ప్రయాణిస్తుండగా గర్భిణీతో ఉన్న భార్య ఒక్కసారిగా ఎండ తీవ్రత తట్టుకోలేక ఫిట్స్ వచ్చి ద్విచక్ర వాహనంపై నుంచి రోడ్డుపై కింద పడింది. అటుగా వెళ్తున్న ఆనంద్ గమనించి వెంటనే తన కారు ఆపి బాధితురాలు వద్దకు వెళ్లి ముందుగా ఆమెకు ప్రథమ చికిత్స అందించారు. వెంటనే అంబులెన్స్ వాహనానికి ఫోన్ చేసి సమాచారం అందించారు. అంబులెన్స్ వచ్చేంతవరకు అక్కడే ఉండి బాధితురాలును 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. స్పందించి బాధితురాలికి సహాయం చేసి మానవత్వం చాటిన ఆనంద్ ను పలువురు అభినందించారు

'శ్రీ చైతన్య'లో వైద్య శిబిరం

నవతెలంగాణ-తిమ్మాపూర్



తిమ్మాపూర్ స్థానిక శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల వైద్య శిబిరాన్ని కరీంనగర్ సివిల్ హాస్పిటల్ సిబ్బంది, కళాశాల ఎన్.ఎస్.ఎస్ వారి సౌజన్యంతో కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. రక్తహీనత ఉన్నవారు వైద్యుల సలహాలు- సూచనలు తీసుకుని తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు, కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ హెల్త్ అండ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిల్పారెడ్డి , ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఓ. మధు, డాక్టర్ డి. సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్

నవతెలంగాణ-మానకొండూర్

ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షాలకు మొక్కజొన్న, వరి, మామిడి పంటలు నష్ట పోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని పరిహారం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయికంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని అన్నారం గ్రామంలో దెబ్బతిన్న మామిడి తోటలను పరిశీలించి మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు ప్రకతి వైపరీత్యం వల్ల నష్టపోవడం బాధాకరమన్నారు. అధికారులు నష్టపోయిన రైతుల పంటలను పరిశీలించి నష్టం వాటిల్లిన అంచనా నివేదికలను ప్రభుత్వానికి సమర్పించాలని కోరారు. పంట నష్ట పోయిన రైతులు దిక్కు తోచని స్థితిలో ఆత్మహత్యలే శరణ్యం అన్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పంటలకు నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

అనీమియాపై అవగాహన పెంపొందించుకోవాలి

కరీంనగర్ కలెక్టర్ ఆర్వీకర్ణన్


నవతెలంగాణ-తిమ్మాపూర్



రక్తహీనత వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై ప్రతి మహిళా అవహగాన కలిగి ఉండాలని కరీంనగర్ కలెక్టర్ ఆర్వీకర్ణన్ సూచించారు. శనివారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని వాగేశ్వరి కళాశాలలో పోషణ్ అభియాన్‌లో భాగంగా జనాందోళన్ క్యాంపైన్‌లో వాగేశ్వరి ఫార్మసీ విద్యార్థునులకు అనీమియా రక్త పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రోజు తీసుకునే ఆహారం, రోజు వారి అలవాట్లతో పాటు మిమ్మల్ని నిరాశపరుస్తూ, మీలోని ఏకాగ్రతను దెబ్బతీసే రక్త హీనతపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు జిల్లాలో 2 లక్షల 30 వేల మందికి అనీమియా పరీక్షలను నిర్వహించినట్టు తెలిపారు. రక్తహీనత సమస్యను ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరూ ఐరన్, మిల్లెట్ ఫుడ్‌ను ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. సమస్య తీవ్రతను బట్టి డాక్టర్‌ను సంప్రదించి మందులను వాడాలని పేర్కొన్నారు. రక్తహీనత కారణంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని తమ కుటుంబ సభ్యులతో పాటు ఇతర మహిళలకు అవగాహనా కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి సబితాకుమారి, తహసీల్దార్ కనకయ్య, వైద్యాధి కారులు, సిడిపిఓలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ -మెట్‌పల్లి



మెట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే తనయుడు బీఆర్ఎస్ యువనాయకుడు డాక్టర్ సంజయ్ కుమార్ లబ్దిదారులైన సింగిరెడ్డి లావణ్య,మకురి రాజేశం, అంబటి వణిత, అంజయ్యలకు రూ.72వేల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు.నల్ల తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం రాజరెడ్డి,పిసు తిరుపతిరెడ్డి, కట శ్రీధర్,ఆరెళ్ళ రాజగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన సెర్ఫ్ ఉద్యోగులు

నవతెలంగాణ-జగిత్యాల



ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న ఉద్యోగులు

రాష్ట్ర ప్రభుత్వం సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ ప్రకటించినందుకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను శనివారం సెర్ప్ ఉద్యోగులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో పని చేస్తున్న ఉద్యోగుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యేను వారు సన్మానించారు. జగిత్యాల జడ్పీ చైర్‌పర్సన్ దావా వసంత సురేశ్‌ను సెర్ప్ ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.సెర్ప్ ఉద్యోగులకు జీవో నెంబర్ 11 వర్తింప చేస్తూ పే స్కేలు అమలు చేసినందుకు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సెర్ప్ ఏపీఎంలు వోదెల గంగాధర్, శ్రీనివాస్, చక్రవర్తి, రవ్వ, చంద్రకళ, డి.సమత, కె.త్రివేణీ, షేక్ అహ్మద్. హుస్సేన్, సీసీలు సత్యం, రవీందర్, గంగారాం, సాగర్, మరియా పాల్గొన్నారు.

కుల సంఘాల అభివృద్ధే ధ్యేయం

రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

నవతెలంగాణ-పెగడపల్లి



ప్రొసీడింగ్ అందిస్తున్న మంత్రి ఈశ్వర్.

కుల సంఘాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పెగడపల్లి మండల పరిధిలోని ఆరవెల్లి గ్రామంలో యాదవ సంఘం భవనం నిర్మించుకోవడానికి మంజూరు చేసిన రూ.5 లక్షల నిధుల ప్రొసీడింగ్ పత్రాన్ని సంఘం నాయకులకు కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు దబ్బేటి కొమురయ్య, సర్పంచ్ ఉప్పులంచ లక్ష్మణ్, ఎంపీటీసీ మీసాల గంగేశ్వర్, ఉప సర్పంచ్ బాబురావు, మాజీ సర్పంచ్ అన్నెమల్ల కాంతయ్య, సంఘ నాయకులు గాలిపెల్లి సత్తయ్య, సూత్రపు శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-జగిత్యాలటౌన్



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

జగిత్యాల పట్టణంలో తీన్ ఖని నుంచి జామా మజీద్ వరకు రూ.77 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్ శంకు స్థాపన చేశారు. పట్టణంలో రూ.4 కోట్ల20 లక్షలతో సమీకృత మార్కెట్ నిర్మాణం జరుగుతుందన్నారు. రూ.17 కోట్లతో బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు చేశామని త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ డాక్టర్ నరేష్, స్థానిక కౌన్సిలర్లు పంబాల రాంకుమార్, మేక పద్మావతి పవన్, ఫర్దోస్ తరున్నం, దుర్గయ్య, ఫర్వీన్ సుల్తానా, పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, ఎంఐఎం అధ్యక్షులు నదీమ్ నాయకులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గురిగిలో వెండినాణేలు లభ్యం

నవతెలంగాణ-తిమ్మాపూర్



నాణేలు పరిశీలిస్తున్న అధికారులు

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ పని చేస్తుండగా కూలీలకు గురిగిలో వెండి నాణాలు లభ్యం అయినట్లు తహసీ ల్దార్ కనుకయ్య తెలిపారు. కూలీలు గోడను పగలగొట్టగా గోడలో గురిగి దొరికిందని, గురిగిని పగలగొట్టి నానాలను కూలీలు పంచుకున్నారని చెప్పారు. అధికారులకు విషయం తెలవడంతో శుక్రవారం ఉపాధి పని దగ్గరకి వచ్చిన తహసీల్దార్ విచారణ చేసి నాణేలు ప్రభుత్వానికి అప్పగిం చాలని కోరారు. గురిగిలో మొత్తం 27 వెండి నాణేలు దొరికినట్లు ఉపాధి హామీ కూలీలు తెలిపారు.నాణేల కోసం గ్రామంలోకి ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి నాణాలు కోసం తహసీల్దార్ కనకయ్య, ఎస్ఐ ప్రమోద్‌రెడ్డి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఆర్ఐ అనీలా కూలీల వద్ద నుండి సేకరించారు. ఈ నాణేలు మీర్ మహబూబ్ అలీ నవాబ్ ఖాన్ కాలంలో 1869 నుంచి 1911 వరకు చలామణిలో ఉన్నాయని పురావస్తు శాఖ వారు తెలిపారు.

భూముల పరిశీలన

నవతెలంగాణ-శంకరపట్నం

శంకరపట్నం మండల పరిధిలోని మెట్టుపల్లి గ్రామంలో శనివారం ట్రైనింగ్ కలెక్టర్ నవీన్ నికోలస్ గ్రామంలో ఇంటి స్థలానికి కేటాయించిన సర్వేనెంబర్ 23లో గల 3 ఎకరాల 20 గుంటల ఇంటి స్థలాల భూములను 1985లో, ఇండ్లకు కేటాయించిన భూములను శనివారం ట్రైనింగ్ కలెక్టర్, తహసీల్దార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గూడూరి శ్రీనివాసరావు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బాలో ఆయుష్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

నవతెలంగాణ-గంగాధర



పంపిణీ చేస్తున్న సర్పంచ్ జమున

గంగాధర మండలం న్యాలకొండన్నపల్లి కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థినులకు శనివారం ఆయుష్ న్యూట్రిషన్ కిట్లను కొండన్నపల్లి సర్పంచ్ రేండ్ల జమున-శ్రీనివాస్ పంపిణీ చేశారు. స్థానిక హోమియో వైద్యశాల వైద్యాధికారి సంయుక్త రాణి ఆధ్వర్యంలో ఈ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేండ్ల జమున, వైద్యాధికారి సంయుక్త రాణి మాట్లాడుతూ న్యూట్రిషన్ విద్యార్థినులకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఆల్ఫా-అల్ఫా, కాల్ కెరియా వంటి హోమియో మందులు విద్యార్థినులు వేసుకోవడం ద్వారా జ్ఞాపకశక్తి, రోగ నిరోధకశక్తి పెరుగుతుందన్నారు. కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలోని 150 మంది విద్యార్థినులకు రాగి లడ్డూలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ పూర్ణిమ గౌతమి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కమ్మరిపేట గ్రామానికి జాతీయ అవార్డు

నవతెలంగాణ-మేడిపల్లి

ఉమ్మడి మేడిపల్లి మండలంలోని కమ్మరిపేట గ్రామం జాతీయ పంచాయతీ అవార్డుకు ఎంపికైంది. న్యాయమైన గ్రామంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారంలో ప్రథమ స్థానంలో నిలిచింది. కమ్మరిపేట గ్రామస్తులు, సర్పంచ్ పిట్టల లక్ష్మీ రాజిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రథమ స్థానంలో ఉండడం చేత స్థానిక ఎంపీపీ ఉమాదేవి రాజా రత్నాకర్ రావు, జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు చేతుల మీదుగా సర్పంచ్ పిట్టల లక్ష్మీ రాజిరెడ్డి, ఉపసర్పంచ్ గంగారెడ్డిలను సన్మానించి ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, ఎంపీటీసీ పల్లి అర్జున్, ఉప సర్పంచ్ ఎ. గంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాట ర్యాలీ

నవతెలంగాణ -సైదాపూర్

మండలంలోని గోడిశాల గ్రామంలో శనివారం సీపీఐ ఆధ్వర్యంలో భూ పోరాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు మాట్లాడుతూ... పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వ భూముల్లో సిపిఐ ఆధ్వర్యంలో జెండాలు పాతినట్టు చెప్పారు. ఈ ర్యాలీలో సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యురాలు గూడెం లక్ష్మి, మండల నాయకులు జడల రాజేశం, ఓజ్జా కొమురయ్య మాజీ ఎంపీటీసీ లబ్ధిదారులు మిడిదొడ్డి కిరణ్, మిడిదొడ్డి భాగ్య, వేల్పుల ఎల్లేష్, మేకల కిషోర్, పర్ణానంది, సంజీవ్ చల్లూరి సంపత్ పాల్గొన్నారు.

విపక్షాలను వేధించడమే బీజేపీ లక్ష్యమా.?

టీపీసీసీ అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం విమర్శ

నవతెలంగాణ-గంగాధర :

అధికార బలంతో విపక్ష పార్టీల నేతలను వేధించడమే కేంద్రంలోని బీజేపీ పాలకులు లక్ష్యంగా పెట్టుకున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం విమర్శించారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ శనివారం గంగాధర (మధురానగర్) చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి పీఎం మోడీ, ప్రభుత్వ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేస్తూ బీజేపీ పాలకులు, ప్రధాన మంత్రి నరేంద్రమోడి నిర్ణయం తీసుకోవడం ప్రజాస్వామ్యానికి చీకటి దినమేనని అన్నారు.



. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇప్ప శ్రీనివాసరెడ్డి, తిరుపతి, ప్రవీణ్, రమణారెడ్డి, రమేశ్, రాజశేఖర్ రెడ్డి, రాయమల్లు, తోట కరుణాకర్, మహేశ్, సంతోష్, మల్లేశం, ప్రభాకర్‌తోపాటు ఆయా మండలాల నుండి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో గ్రామ అభివృద్ధి

- సర్పంచ్ సోమ ప్రభాకర్

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని సర్పంచ్ సోమ ప్రభాకర్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూర్ గ్రామంలో శనివారం సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. రూ.5 లక్షలతో రోడ్డు నిర్మాణం చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజన్న, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ ధర్నా, రాస్తారోకో

నవతెలంగాణ-హుజురాబాద్

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రభుత్వం అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ శనివారం హుజూరాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ప్రధాని మోడీ,హో మంత్రి అమీత్‌షా దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార సీనియర్ నాయకులు కసుబోజు వెంకన్న ,ఇమ్మడి దయాకర్ తునికి రవి పాల్గొన్నారు.

డైనమిక్ లైటింగ్ సిస్టం పనులు పూర్తి చేయాలి

కరీంనగర్ కలెక్టర్ ఆర్వీ కర్ణన్

నవతెలంగాణ-కరీంనగర్



కేబుల్ బ్రిడ్జీ డైనమిక్ లైటింగ్ సిస్టం పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్వీ కర్ణన్ కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆర్అండ్ బీ అధికారులు, కాంట్రాక్టర్లతో కలసి కేబుల్ బ్రిడ్జీపై ఏర్పాటు చేస్తున్న డైనమిక్ లైటింగ్ పనులను అప్రోచ్ రోడ్డు, బ్రిడ్జ్ లింకేజీ పను లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..డైనమిక్ లైటింగ్ పనులను అదనంగా మిషనరీ, కూలీలను ఉపయోగించి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఈఈ సాంబశివరావు, కాంట్రాక్టర్ జమాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట పెన్షనర్ల ధర్నా

నవతెలంగాణ-కరీంనగర్

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గడ్డం అశోక్ మాట్లాడుతూ..పెన్షనర్లకు నెల మొదటి తేదీనే పెన్షన్లు చెల్లించాలని, పెండింగ్ డీఆర్‌లు వెంటనే విడుదల చేయాలని, ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెన్షన్‌పై ఆదాయ పన్ను రద్దు చేయాలని, సీపీఎస్ రద్దు చేయాలని, ఓపీఎస్‌ని పునరుద్ధరించాలని కోరారు. తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షుడు సిహెచ్.రమణాచారి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగభూషనాచారి, మల్లయ్య, రాజరెడ్డి, మల్లయ్య, రామయ్య, రామరాజు, సిహెచ్ మారుతి తదితరులు పాల్గొన్నారు.

సర్వేలు చేపట్టి త్వరితగతిన నివేదికలివ్వండి

వ్యవసాయాధికారులకు సుంకె పిలుపు



నవతెలంగాణ-గంగాధర

యుద్ధప్రతిపాదికన వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న పంటల సమగ్ర సర్వే చేపట్టి నివేదికలివ్వాలని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వ్యవసాయాధికారులను ఆదేశించారు. గంగాధర మండలం బూర్గుపల్లి గ్రామంలోని తన నివాస కార్యాలయంలో శనివారం చొప్పదండి నియోజక వర్గంలోని ఆరు మండలాల ఏవోలు, ఏఈవోలతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడారు. ఊరూరా, ప్రతి చేను తిరిగి వడగళ్ల వర్షంకు దెబ్బతిన్న పంటల సమగ్ర సర్వే చేపట్టాలని, త్వరితగతిన నివేదికలు అందిస్తే ప్రభుత్వానికి నివేదిస్తానని అన్నారు. వరితోపాటు ఏ పంటలు దెబ్బతిన్న ప్రతిది సర్వే నివేదికలో చేర్చాలని, తద్వారా రైతులకు నష్ట పరిహారం చెల్లింపు జరుగుతుందన్నారు. దెబ్బతిన్న ప్రతి ఎకరాకు రూ. 10 వేల నష్ట పరిహారాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో తిరిగి నిష్పక్షపాతంగా సర్వేను చేపట్టాలని, తద్వారే రైతాంగానికి న్యాయం జరుగుతుందన్నారు. సర్వే నిర్వహించడంలో ఎవ్వరు నిర్లక్ష్యం వహించిన ఉపేక్షించేదిలేదని, త్వరితగతిన నివేదికలు ఇవ్వాల్సిందేనని సుంకె స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో చొప్పదండి, గంగాధర, రామడుగు, కొడిమ్యాల, మల్యాల, రామడుగు, బోయినపల్లి మండలాల్లోని వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాలకు అర్థాలే వేరులే.!

- పార్టీ శ్రేణులే కాదు.. ఆత్మీయుల్లో 'అంగన్‌వాడీలు'
- కొత్త ఒరవడికి 'సుంకె' శ్రీకారం
- ఆత్మీయ సమ్మేళనంలో 3 మండలాల అంగన్‌వాడీలు

నవతెలంగాణ-గంగాధర





అంగన్‌వాడీతో ఎమ్మెల్యే సుంకె

బీఆర్ఎస్ 'బలగం' పటిష్టతకే కాదు.. ప్రతి ఒక్కరు ఆత్మీయులేనంటూ 'ఆత్మీయ సమ్మేళనాలకు' ఓ ఎమ్మెల్యే కొత్త నిర్వచనం చూపారు. అంగన్‌వాడి టీచర్లు, ఆయాలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన 'సుంకె' తీరుపై పార్టీ శ్రేణులు, ప్రజల్లో చర్చానీ యాంశంగా మారింది. అసలు విషయాల్లోకి వెళితే..రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్ శ్రేణులతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకోవాలని సీఎం కేసీఆర్, ఆ పార్టీ అధిష్టానం పిలుపు నిచ్చింది. అలకలు, విబేధాలు, చిన్న, చితక పొరపాట్ల దిద్దుబాటుకు నడుం బిగించాలని ఎమ్మెల్యేలకు సీఎం కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు. ఈ అంశాన్ని తు.చ తప్పక అనుసరిస్తూ చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తన నియోజకవర్గంలోని గంగాధర మండల కేంద్రంలో తొలుత ఆత్మీయ సన్నాహక సమ్మేళనాన్ని శుక్రవారం నిర్వహిం చారు. అనుకున్న తీరులో పార్టీ శ్రేణులు హాజరు కాకపోవడంతో మరోసారి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తామంటూ సుంకె ప్రకటిం చారు. అయితే కొత్త ఆలోచనలు, కొత్త ఒరవడిని అనుసరించే 'సుంకె' తన మదిలో మెదిలిన ఆలోచనను ఆలస్యం చేయకుండా శనివారమే అమలు చేశారు. ఆత్మీయులంటే బీఆర్ఎస్ పార్టీ శ్రేణులే కాదు.., తనను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలు, అధికారులు, అనధికారులు, అంగన్‌వాడీలు, స్వశక్తి సంఘాల మహిళలు, యువతీ, యువకులు ఆత్మీయులేనంటూ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కొత్త నిర్వచనానికి నాంది పలికారు. తొలుత చొప్పదండి నియోజక వర్గంలోని గంగాధర, చొప్పదండి, రామడుగు మండలాల అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు, ఆ శాఖ సిబ్బంది, ఆ సంస్థ యూనియన్ నాయకులకుతో కలిసి శనివారం గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని శుభమస్తు ఫంక్షన్ హాలులో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించి ఔరా అనిపించుకున్నారు.

-నినాదం ఒక్కటే..గెలుపే ధ్యేయం

బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాల్లో అలకలు, విబేధాలు, పొరపాట్ల దిద్దుబాటు చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. కాని అంగన్‌వాడి ఆత్మీయ సమ్మేళన సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లాలని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయానికి, తన గెలుపుకు నడుం బిగించాలంటూ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంతో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల వేతనాలు పెంచిన ఘనత సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానిదని, దీన్ని దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలవాలంటూ 'సుంకె' సవినియంగా విన్నవించుకున్నారు. అంగన్‌వాడీల పక్షాన సమస్యల సాధన కోసం ఉద్యమించే యూనియన్ నేతలు కూడా బీఆర్ఎస్‌ను మరోసారి అధికారంలోకి వచ్చేలా తోడ్పడాలంటూ పిలుపు నిచ్చారు.

-రుచికర భోజనంబూ..పసందైన వంటకాలు

చొప్పదండి నియోజక వర్గంలోని చొప్పదండి, రామడుగు, గంగాధర మండలాల్లోని గ్రామ గ్రామం నుండి ఆత్మీయ సమ్మేళనాలకు హాజరైన అంగన్‌వాడీలు, ఆయాలకు పసందైన వంటకాలతో రుచికర భోజనం పెట్టించి భుజించిన తర్వాత ఆనందంతో ఇళ్లకు వెళ్లేలా 'సుంకె' అనుచరులు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. నిన్న, మొన్నటి వరకు ఆత్మీయ సమ్మేళనాలంటే తమ కోసమేనని బీఆర్ఎస్ శ్రేణులు భావిస్తే..అందుకు భిన్నమైన ఆలోచనతో ఆత్మీయ సమ్మేళనం కొత్త పుంతలు తొక్కేలా ఆలోచనకు పదును పెట్టిన సుంకె తీరుతో ప్రతి ఒక్కరు ఖంగు తిన్నారు.

న్యాయవ్యవస్థపై నమ్మకాన్ని కల్పించే బాధ్యత న్యాయమూర్తులదే..

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జాల్ బుయాన్

నవతెలంగాణ -మెట్‌పల్లి



గౌరవ వందనం స్వీకరిస్తున్న న్యాయమూర్తి



మొక్కనాటుతున్న న్యాయమూర్తి

ప్రజలకు న్యాయవ్యవస్థపై నమ్మకం కలిగించాల్సిన బాధ్యత న్యాయమూర్తులపై ఉందని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జాల్ బుయాన్ అభిప్రాయపడ్డారు. శనివారం మెట్‌పల్లి కోర్టు ఆవరణంలో నిర్మించిన సబ్ కోర్టును న్యాయమూర్తులు నవీన్ రావు, సంతోష్ కుమార్‌లతో కలిసి ప్రారంభించారు. మెట్‌పల్లికి వచ్చిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పోలీసులు గౌరవ వందనం సమర్పించగా, స్థానిక ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు న్యాయ మూర్తులకు పుష్పగుచ్చం ఇచ్చి ఆహ్వానం పలుకారు. అనంతరం కోర్టు హాల్‌ను ప్రారంభించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకం సడల కుండా చూడాల్సిన బాధ్యత న్యాయమూర్తులపై ఉందన్నారు. హైకోర్టులో ఉన్న ప్రధాన న్యాయమూర్తుల్లో ముగ్గురు తెలంగాణ ప్రాంతం వారు ఉండటం మనకు గర్వకారణం అన్నారు. కోర్టుల్లో న్యాయ విచారణ సందర్భంగా వచ్చే సాక్షులకు అసౌకర్యం కలగ కుండా చూడాలన్నారు.సాక్షులను పలుమార్లు కోర్టు చుట్టు తిప్పకుండా వారి సాక్షన్ని రికార్డు చేయాలని తద్వారా వారికి న్యాయవ్యవస్థపై నమ్మకం కలుగుద్దన్నారు. న్యాయమూర్తులు అధికారులను ఉపయోగించుకొని ప్రజలకు సత్వర న్యాయన్ని అందించాలన్నారు. కొన్ని సార్లు కేసుల పరిష్కరంలో జర్నలిస్టుల పాత్ర ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా, అర్డీఓ వినోద్ కుమార్,జిల్లా ఫస్ట్ క్లాస్ అడిషనల్ జడ్జి వీరయ్య సీనియర్ సివిల్ జడ్జ్ ప్రసాద్, జగిత్యాల పోర్టు పోలియో జడ్జ్ అనుపమ చక్రవర్తి,హైకోర్టు జడ్జ్ పుల్ల కార్తీక్,జువ్వాడి శ్రీదేవి, ప్రిన్సిపాల్ జిల్లా జడ్జి నీలిమ,బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి,ఉపాధ్యక్షుడు ఎలుమల రాంబాబు, జనరల్ సెక్రెటరీ ఆనంద్, సిఐ,ఎస్ఐ,మల్లాపూర్ ఎస్సై, కోరుట్ల, మెట్‌పల్లి బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వాడివేడీగా సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ కథలాపూర్



మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు

కథలాపూర్ మండల సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. శనివారం ఎంపీపీ జవ్వాజి రేవతి అధ్యక్షతన మండల సభ సమావేశం నిర్వహించారు. వివిధ శాఖలకు సంబంధించిన ప్రతిపాదనలు ఆయా అధికారులు చదివి వినిపించారు. విద్యుత్ లోడ్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆయా గ్రామాల సర్పంచ్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో 33 కేవి లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు దీంతో లోడ్ ప్రభావం తగ్గనున్నట్లు అధికారులు తెలిపారు. ఆయా గ్రామల పాఠశాలలో అటెండర్స్ లేక ఇబ్బందులు పడుతున్నామని జీతాలు చెల్లించలేకపోతు న్నామని అన్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు సరిగా రావడం లేదని అంబారిపేట సర్పంచ్ గోపు శ్రీనివాస్, కలికోట సర్పంచ్ సరోజ సీతారాం సభ దష్టికి తీసుకొచ్చారు. భూషణ్రావు పేట సర్పంచ్ మాట్లాడుతూ గ్రామా అభివద్ధి సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెల్దామంటే అందుబాటులో లేరని అసహనం వ్యక్తం చేశారు.అనంతరం ఆజాదీక అమత్ మహోత్సవ్ కార్యక్రమల్లో ఉత్తమ పంచాయతీగా పంచాయతీ పురస్కార్‌లను ఆయా గ్రామాల సర్పంచ్, కార్యదర్శులకు అందజేసి సన్మానించారు. జెడ్పీటీసీ నాగం భూమయ్య, వైస్ ఎంపీపీ కిరణ్ రావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలి

- ఎంపీపీ చిలుక రవీందర్

నవతెలంగాణ-చొప్పదండి

వర్షపు నీటిని వృథా కాకుండా భూగర్భ జలాలు నింపడానికి ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని చొప్పదండి ఎంపీపీ చిలుక రవీందర్ అన్నారు. చొప్పదండి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నవతరం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నీటిని ఒడిసి పట్టడం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ చిలుక రవీందర్ హాజరై మాట్లాడారు. నీటిని జాగ్రత్తగా ఒడిసిపట్టాలన్నారు. శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ, నవతరం యూత్ అసోసియేషన్ అధ్యక్షు లు జాగిరి సాయి గణేష్, అధ్యాపకురాలు సుప్రియ, నవతరం యూత్ క్లబ్ సభ్యులు అనుకారి సాయి కృష్ణ, అనూష్, గంగు సంపత్, ఏముండ్ల సంపత్, పెద్ది సంపత్ పాల్గొన్నారు.

వితంతు పింఛన్లు మంజూరు చేయండి

- సర్వసభ్య సమావేశంలో సర్పంచుల ఫోరం

మండల అధ్యక్షురాలు నేమూరి లత ఎమ్మెల్యేకు విజ్ఞప్తి

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం



మాట్లాడుతున్న సర్పంచ్

గ్రామాల్లో వితంతు, బీడీ, పింఛన్ల కోసం ప్రజలు గ్రామాల్లో ఉన్న సర్పంచులను పదేపదే అడుగుతున్నారని వాటిని ఎలాగైనా మంజూరు చేయాలని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు దృష్టికి తీసుకొచ్చారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఎజెండా అంశాలు చదివి వినిపించగా యూరియా కొరత ఉందని ఎంపీటీసీ వివేకవర్ధిని తెలిపారు. ప్రయివేట్ వ్యక్తులకు యూరియా తొందరగా పంపుతున్నారు కానీ సొసైటీలకు మాత్రం ఆలస్యం చేస్తున్నారని సింగిల్ విండో చైర్మన్ అంకతి రాజన్న ఎమ్మెల్యేకు వివరించారు. మెట్‌పల్లి మేనేజర్‌ను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులు ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు. క్రీడ ప్రాంగణాలు ఏర్పాటు చేసి నెలలు గడుస్తున్న బిల్లులు రావడం లేదని. ఆర్థికంగా నష్టపోతున్నామని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, డిప్యూటీ తహసీలాదర్ పద్మ, ఎంపీ ఓక్యపాకర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు పొనకంటి వెంకట్, సర్పంచులు సోమ ప్రభాకర్, సంఘం సాగర్, లింగంపల్లి గంగాధర్, కల్లెడ లక్షణ, దొంతుల శ్యామల, ఎంపీటీసీలు దేశెట్టి శాంతి, జలేష్, తిమ్మని రాములు, మమత, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంజన్నను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తులు

నవతెలంగాణ-మల్యాల



ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు

మల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానానికి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఈవీ వేణుగోపాల్, జస్టిస్ కే.లలిత లు విచ్చేసి, అంజన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయాధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారితో పాటు అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డీఎస్పీ ప్రకాష్, ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, సూపరింటెండెంట్ సునీల్, అర్చకులు, హైకోర్టు సిబ్బంది, పోలీసులు తదితరులున్నారు

చిరుధాన్యాలపై అవగాహన

నవతెలంగాణ-మల్యాల

మల్యాల మండలంలోని కస్తూరిబా బాలికల హైస్కూల్‌లో కిశోర బాలికలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. పిల్లలకు రక్త పరీక్షలు చేసి, రక్తహీనత గల కిశోర బాలికలకు ఐరన్ మాత్రలు ఇచ్చారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమలలో మెడికల్ ఆఫీసర్స్, సీడీపీఓ, కస్తూరిబా ప్రిన్సిపాల్, ఆశాలు, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-సైదాపూర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌బాబు

మండలంలో గోడిశాల గ్రామంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అధ్యక్షతన బీఆర్ ఎస్ ఆత్మీయ సమ్మేళనం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే శ్రీరామ రక్ష అని, ఆత్మీయ సమ్మేళనాలు నాయకులు, కార్యకర్తల మధ్య ఆత్మీయ అను బంధాన్ని బలోపేతం చేస్తాయన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు క్షేత్ర స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి, శ్రేణుల్లో ఉత్తేజాన్ని నింపి చైతన్య పరి చేందుకు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం ఖాయం అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకం కావాలి అని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు, జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ పొన్నం అనిల్‌కుమార్ నాయకులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న హైకోర్టు మెజిస్ట్రేట్

నవతెలంగాణ- ధర్మపురి



తీర్థ ప్రసాదాలు అందజేస్తున్న ఈవో

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురిలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.వి శ్రవణ్ కుమార్, కుటుంబ సభ్యులతో సతీ సమేతంగా స్వామివారిని శనివారం దర్శించుకున్నారు. దేవాలయ ప్రాంగణంలో జడ్జికి పోలీసు శాఖ వారు ఏర్పాటు చేసిన గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం దేవాలయ సాంప్రదాయ ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కుటుంబ సభ్యులతో నరసింహస్వామిని దర్శించుకున్న తర్వాత ఆలయ పండితులు వేదమంత్రాల మధ్య ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, మెజిస్ట్రేట్ దంపతులకు స్వామివారి శేష వస్త్రాన్నిక లడ్డు తీర్థ ప్రసాదాలను అందజశారు. వారి వెంట స్థానిక కోర్టు మెజిస్ట్రేట్ శ్యాం ప్రసాద్, ఆలయ ఈవో సంకటాల దేవస్థాన వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్ కుమార్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాస చార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, స్థానిక ఎస్సై రామకృష్ణ, వెలకటూరు ఎస్సై నరేష్, ఏ ఎస్ ఐ సూర్యనారాయణ రాజు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ వర్కర్స్‌కు రూ.26వేలు అమలు చేయాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు

నవతెలంగాణ-కరీంనగర్



కరపత్రం ఆవిష్కరిస్తున్న రాజమల్లు, కార్మికులు

ఫ్రంట్ లైన్ వారియర్ మున్సిపల్ వర్కర్స్‌కి రూ.26వేలు నిర్ణయించి అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజ మల్లు అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో ఛలో ఢిల్లీ ఏప్రిల్ 5కు సంబంధించిన పోస్టర్, కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జనగాం రాజమల్లు మాట్లాడుతూ..అనేక సంవత్సరాలుగా మునిసిపాలిటీల్లో పని చేసే ఉద్యోగ, కార్మికులు చాలీచాలని వేతనాలతో కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. కరోనా కాలంలో ముందుండి ఫ్రంట్ లైన్ (వారియర్) కార్మికులుగా పని చేసిన కార్మికులకు రూ.26వేల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాల ప్రజలపై భారాలు మోపుతూ నియంతృత్వ పాలన చేస్తున్నారని ఆరోపించారు. పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. మతోన్మాద పేరుతో అనుకూల విధానాలను, రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలని అఖిల భారత సంఘాల పిలుపులో భాగంగా రాష్ట్రంలో సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ సంఘాల అధ్వర్యంలో ఏప్రిల్ 5న జరిగే 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని ఉద్యోగ, కార్మికులు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు దాసరి రాజమల్లయ్య, కవ్వంపెల్లి రవి, దేవునూరి శ్యామ్ సుందర్, జంగం రవీందర్, మునుపాటి మల్లేశం, కార్మికులు పాల్గొన్నారు.

కళలపై అవగాహన ఉండాలి

- అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

నవతెలంగాణ-కరీంనగర్



నృత్యం చేస్తున్న విద్యార్థులు

విద్యార్థులకు కలల పట్ల అవగాహన ఉండాలని, వారిలో నైపుణ్యం పొందే విధంగా ప్రోత్సాహాన్ని అందించి వారికి అన్ని రకాలుగా చేయూతనివ్వాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. నగర శివారులోని ఒక వేదిక మందిరంలో ఆకాశమే హద్దుగా ఆనందోత్సవాల మధ్య సంస్థ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుందని, విద్యా విధానాన్ని ఉత్తేజ పరుస్తుందన్నారు. వేడుకలలో భాగంగా వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించిన పలు పరీక్షలలో రాణించిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులకు అత్యుత్తమ ఫలితాలు అందించడంలో అల్ఫోర్స్‌కు ధీటుగా ఎవరు లేరని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన కూచి పూడి నృత్యం చూపరులకు అలరింపజేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దళితబంధు యూనిట్ ప్రారంభం

నవతెలంగాణ-జమ్మికుంట

జమ్మికుంట మండలంలోని మడిపెల్లి గ్రామానికి చెందిన మ్యాకమళ్ల అరుణ-ఎల్లయ్యలకు దళితబంధు ద్వారా మంజూరైన అరుణ ఎలక్ట్రికల్ షాప్‌ను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామ సర్పంచ్ మూగలపరుశురాం నాయకులు అంబాల ప్రభాకర్, వీరబద్రం శ్రీనివాస్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎకరాకు రూ.25వేల నష్టపరిహారాన్ని ఇవ్వాలి

నవతెలంగాణ రామడుగు : అకాల భారీ వడగళ్ళ వర్షానికి చేతికచ్చిన పంట దెబ్బతిని రైతాంగానికి తీరని, నష్టం వాటిల్లింది. నష్టపోయిన ప్రతి రైతుకు వెంటనే రూ.25వేల నష్టపరిహారాన్ని రైతుల ఖాతాల్లో వేయాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి తడగొండ సత్యరాజ్ వర్మ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రామడుగు మండల అధ్యక్షుడు దాసరి రవిశాస్త్రి ఆధ్వర్యంలో రైతులతో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీమకుర్తి లక్ష్మణ్, రైతు సంఘం నాయకులు బూత్కూరి లచ్చయ్య, తూర్పాటి వెంకటేశం,బత్తుల అంకుశం,జన్నయ్య రాజు, గంట అంజి, మామిడి సుదర్శన్,గంగాధర బొందమ్మ, వెంకటేశం,లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

వెంకటపూర్ గ్రామానికి అవార్డుల పంట

నవతెలంగాణ-కోరుట్ల



మండలంలోని వెంకటపూర్ గ్రామానికి దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పురస్కార్‌లో భాగంగా పేదరిక నిర్మూలనా విభాగంలో ప్రథమ బహుమతి, సామాజిక భద్రత విభాగంలో తృతీయ బహుమతి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శుక్రవారం రాత్రి సర్పంచ్ శారద లింగారెడ్డికి అందజేశారు. ఎంపీపీ తోట నారాయణ సర్పంచ్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచయతీ కార్యదర్శి నరేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నీటిని విడుదల చేయాలని రైతుల ధర్నా


ధర్నా చేస్తున్న రైతులతో మాట్లాడుతున్న అధికారులు

నవతెలంగాణ - చందుర్తి : పంటలకు నీరు విడుదల చేయాలని మండలంలోని నర్సింగాపూర్ గ్రామ రైతులు శనివారం ఆందోళన చేవారు. మూడపల్లి బస్టాండ్ వద్ద కోరుట్ల - వేములవాడ ప్రధాన రహదారిపై బైటాయించారు. ఈ సందర్భంగా నీరు లేక పంటలు ఎండుతున్నాయని వాపోయారు. వెంటనే అధికారులు ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గంట పాటుగా ధర్నా చేయడంతో వాహనాలు నిలిచి పోయాయి. సమాచారం అందుకున్న తహశీల్దార్ మజీద్, ఎస్సై రమేష్ అక్కడికి చేరుకుని మాట్లాడారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ఏఈతో ఫోన్లో మాట్లాడగా వారంలో నీటిని విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

జిల్లా కోర్టును సందర్శించిన హైకోర్టు జడ్జి

నవతెలంగాణ - పెద్దపల్లి : రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ ఎన్వి శ్రావణ్ కుమార్ పెద్దపల్లి జిల్లా కోర్టును శనివారం సందర్శించారు. జ్యుడీషియల్ కాన్ఫరెన్స్‌లో భాగంగా జిల్లా కోర్టుకు వచ్చారు. కోర్టులో ఉన్న పెండింగ్ కేసులను ఇతర వివరాలను జిల్లా జడ్జిని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా జడ్జిలకు సూచించారు. ఆయనవెంట ప్రిన్సిపాల్ డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జి పెద్దపెల్లి ఎం.నాగరాజు, పెద్దపల్లి సీనియర్ సివిల్ జడ్జి ఎం.అర్జున్, గోదావరిఖని సీనియర్ సివిల్ జడ్జి ఆర్.రాజకుమార్, మంథని సీనియర్ సివిల్ జడ్జి భారతి, మంథని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీధర్ మందాని, గోదావరిఖని జూనియర్ సివిల్ జడ్జి భార్గవి, పెద్దపల్లి జూనియర్ సివిల్ జడ్జ్ ఎం. రాణి, సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రియాంక ఉన్నారు.

జిల్లాస్థాయి అవార్డు అందుకున్న రత్నాపూర్ సర్పంచ్


అవార్డు అందజేస్తున్న మంత్రి

నవతెలంగాణ - రామగిరి : రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం పెద్దపల్లి జిల్లా స్థాయి అవార్డును రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు అవార్డును కలెక్టర్ సంగీత సత్యనారాయణ, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్, గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్ సమక్షంలో మంత్రి చేతుల మీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆరెల్లి దేవక్కకొమురయ్య, జడ్పిటీసీ మ్యాదరబోయిన శారద కుమార్, రామగిరి ఎంపీడీవో ఇనుముల రమేష్, ఎంపీవో కాటం భాస్కర్, ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, సెక్రటరీ పెండ్లి రమ్య, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో యువత భాగస్వాములు కావాలి

నవతెలంగాణ - వేములవాడ : యువత సేవా భావాన్ని అలవరచుకొని, సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామ సర్పంచ్ చెన్నమనేని స్వయంప్రభ సూచించారు. స్థానిక అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ 1, 2 విభాగాల ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్, డాక్టర్ నన్నపనేని రమాదేవి ఆధ్వర్యంలో శనివారం మారుపాక గ్రామంలో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ అధ్యక్షతన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా ముఖ్య అతిథిగా సర్పంచ్ హాజరై మాట్లాడారు. గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అందరి సమిష్టి కృషితోనే గ్రామానికి అవార్డు



నవతెలంగాణ - వేములవాడ రూరల్
అధికారులు, ప్రజాప్రతినిధుల అందరి సమిష్టి కృషి వల్లే గ్రామానికి దీన్ దయాల్ ఉపాధ్యాయ సంసాద్ వికాస్ అవార్డులు వచ్చాయని వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామ సర్పంచ్ తంపుల సుమన్ అన్నారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నాగయ్యపల్లె గ్రామస్తులు, బీఆర్ఎస్ యూత్ నాయకుడు ఏముండ్ల పరుశురాం ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీ ఎంపికైన సందర్భంగా గ్రామ సర్పంచ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుమన్ మాట్లాడారు. కార్యక్రమంలో కోరే రాజు, మాసం విష్ణు, బండి కొండయ్య, గోపు సంజీవ్, సుర పరశురాములు, జంగం దేవరాజు, చంద్రమౌళి, జిందయ్య, మహేష్ శ్రీకాంత్, రజనీకాంత్ పాల్గొన్నారు.

హెల్ప్ లైన్ సేవలపై అవగాహన



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖి కేంద్రం ఏర్పాటు చేసి అవగామన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిచయము, సఖి సేవలు, జెండర్, లింగ వివక్షణత, సేఫ్ టచ్ అన్ సెఫ్ టచ్, ప్రేమ ఆకర్షణ గల తేడాలు, బాలికలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం, పిఓసిఎస్ఓ యాక్ట్ , టోల్ ఫ్రి నెంబర్లు 181, 100, 1098 మెబైల్ అతిగా వాడటం ద్వారా నష్టాలు, ఫోటోలు ఇమేజెస్ షేర్ చేయడం, భవిష్యత్తులో ఎదుర్కొనబోయే ఇబ్బందులు, వాటి ద్వారా జరిగే సైబర్ క్రైమ్స్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యా యులు, సఖి సెంటర్, అడ్మినిస్ట్రేటర్ బి.రోజా, పారామెడికల్ సంతోషి పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక డంప్ చేస్తే కఠిన చర్యలు

వేములవాడ పట్టణ సీఐ వెంకటేష్

జయవరం శివారులో 50 ట్రాక్టర్ల ఇసుక డంప్ స్వాధీనం

నవతెలంగాణ - వేములవాడ : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను అక్రమంగా డంప్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వేములవాడ పట్టణ సీఐ వెంకటేష్ హెచ్చరించారు. శనివారం ఇసుక అక్రమ రవాణా, డంప్‌లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో జయవరం వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 50 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక డంపులను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇసుక అక్రమ రవాణా, అక్రమ నిల్వ కి సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే మెసేజ్ యువర్ ఎస్పీ వాట్సప్ నెంబర్ 6303922572 నేరుగా సమాచారం అందించవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

బీపీ మండల్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్తాం

పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్


పాట్నాలో నివాళులర్పిస్తున్న పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్

నవతెలంగాణ - మంథని : బీసీ సమాజహితం కోసం బీసీ కమిషన్ చైర్మన్‌గా బీపీ మండల్ చేసిన పోరాట స్ఫూర్తితోనే ముందుకెళ్తామని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. బీహర్ రాష్ట్రంలోని పాట్నా అసెంబ్లీ, రాజ్‌భవన్ దగ్గర ఏర్పాటు చేసిన బీపీ మండల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి నివాళ్లర్పించిన ఆయన బీపీ మండల్ జన్మస్థలమైన మురో గ్రామంలోని వారి ఇంటిని సందర్శించారు. అనంతరం బీపీ మండల్ మనుమడు అనంద్ మండల్‌తో కలిసి బీపీ మండల్ సమాధిని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ బీసీల చైతన్యం కోసం మంథని నియోజకవర్గంలో పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. ఆయనవెంట బహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు కె యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తగరం శంకర్‌లాల్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు.

గ్రామీణ అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

జిల్లా స్థాయిలో పంచాయతీలకు అవార్డుల ప్రదానం


అవార్డు అందజేస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

నవతెలంగాణ - పెద్దపల్లి
గ్రామీణ అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, గ్రామాలలో పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులతో జాతీయ అవార్డులు వస్తున్నాయని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. శనివారం పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ సతత్ పంచాయతీ వికాస్ పురస్కారం కింద 9 అంశాల్లో ఎంపికైన పంచాయతీలకు జిల్లా స్థాయి జాతీయ పంచాయతీ అవార్డులు ప్రదానం చేశారు. కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డితో కలిసి మంత్రి అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రారంభించిన పల్లె ప్రగతి కార్యక్రమాన్ని అధికారులు, ప్రజా ప్రతి నిధులు సమిష్టిగా కృషిచేసి విజయవంతం చేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో 20 ఉత్తమ గ్రామ పంచాయతీలను ప్రకటిస్తే అందులో 19 గ్రామ పంచాయతీలు తెలంగాణ రాష్ట్రానికి చెందినవి కావడం గర్వకారణమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలు రాష్ట్రంలోనే టాప్ 3లో ఉంటున్నాయని, దీనికి ప్రధాన కారణం ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో చిత్తశుద్ధితో పనిచేయడమని అన్నారు. ఇదే స్ఫూర్తి కొనసాగించా సూచించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, మహిళా కమిషన్ సభ్యురాలు కటారి రేవతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ రేణుక, ఎంపీడీవోలు, సర్పంచులు, జడ్పిటిసిలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు కాంట్రాక్టర్ విద్యుత్ చౌర్యం




నవతెలంగాణ - మంథని
మంథని మున్సిపల్ పరిధిలో సీసీ రోడ్డు నిర్మించిన ఓ కాంట్రాక్టర్ విద్యుత్ చౌర్యానికి పాల్పడినట్లు మంథనిలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఓవైపు బొక్కల వాగులో కరెంటుతో చేపల వేటలు.. మరోవైపు బొక్కల వాగు కట్టపై సిమెంట్ రోడ్డులో వైబ్రేటర్‌కు అక్రమంగా విద్యుత్ వినివేస్తూ పనులు చేస్తున్నట్లు పట్టణ ప్రజల ఆరోపణలు ఉన్నాయి. మంథని మున్సిపల్ పరిధిలోని బొక్కల వాగు కట్టపై దాదాపు రెండు కోట్ల రూపాయల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనుల్లో భాగంగా ప్రభుత్వానికి ఎలాంటి టాక్స్‌లు చెల్లించకుండా, ఎటువంటి అనుమతి లేకుండా కాంట్రాక్టర్ వాడుతున్న వైబ్రేటర్ కోసం అక్రమంగా త్రీ ఫేస్ కరెంటును చౌర్యం చేస్తూ పనులు నిర్వహిస్తున్నారని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. మరోవైపు పక్కనే ఉన్న బొక్కల వాగులో చేపల వేట కోసం కొందరు అక్రమంగా వాగులో కరెంటు వేస్తూ చేపలను వేట సాగిస్తున్నా కూత వేటు దూరంలో ఉన్న సంబంధిత అధికారులకు కానరావడం లేదా అని ప్రజల ప్రశ్నిస్తున్నారు. ఈ విషయాన్ని కొందరు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన అధికారులు విద్యుత్ చౌర్యం చేస్తున్న పరికరాలను తొలగించి తీసుకెళ్లినట్టు సమాచారం.

ఫెర్టిలైజర్ షాపులో తనిఖీ



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్
పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలోని ఫెర్టిలైజర్ షాపులో శనివారం మండల ఏవో అలివేణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్, రికార్డులు పరిశీలించారు.

పరిమితికి మించి ప్రయాణికులకు తీసుకెళ్లొద్దు

నవతెలంగాణ - వేములవాడ రూరల్ : ఆటోలతో పాటు ఇతర రవాణా వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లొద్దని వేములవాడ రూరల్ ఎస్సై నాగరాజు అన్నారు. నాగయ్యపల్లి వద్ద శుక్రవారం ఇంటర్మీడియట్ విద్యార్థినులతో వెళ్తున్న ఆటో బోల్తా ప్రమాద ఘటనలో ఆటో డ్రైవర్ లక్ష్మీ నారాయణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపాడు. శనివారం పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ డ్రైవర్లకు పలు సూచనలు, హెచ్చరికలు జారీ చేశారు. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైద్యానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ - వేములవాడ : వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ అక్బర్ పాషా రోజువారి కూలీగా పని చేసుకుంటూ ప్రస్తుతం వేములవాడ పట్టణంలో అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో అక్బర్ పాషా కుమారుడు సాదిక్ పాషాకు బ్లడ్ క్యాన్సర్ సోకి ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. ఆపరేషన్ కోసం దాదాపు రూ.15 లక్షల వరకు ఖర్చు అవుతుందని అక్కడి వైద్యులు తెలిపారు. దీంతో రెక్కాడితే గాని డొక్కనిండని పరిస్థితిలో ఉన్న అక్బర్ పాషా తన కుమారుడి వైద్య ఖర్చులకు సాయం అందించాలని దాతల సాయం కోసం ఎదురుచూస్తున్నాడు. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు సభ్యులు వెంటనే స్పందించి దాతల నుండి విరాళాలు సేకరించి శనివారం సాధిక్ పాషా కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. విరాళాలు అందించే దాతలు ట్రస్టు ఫోన్ పే నంబరు 8985588060 ద్వారా అందించాలని ట్రస్టు సభ్యుడు నగుబోతు రవీందర్ కోరారు.

దుప్పిని కాపాడిన గ్రామస్తులు

నవతెలంగాణ - కొనరావుపేట : మండలంలోని మరిమడ్ల గ్రామ సమీపంలోనికి వచ్చిన ఒక దుప్పిని కుక్కలు వెంబడించి దాడి చేశాయి. అది గమనించిన గ్రామస్తులు కుక్కల బారి నుండి దుప్పిని సురక్షితంగా కాపాడి ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు. ఉన్నతాధికారులు స్పందించి అడవులలో నీటి తోటలను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ - ముస్తాబాద్ : మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శరత్‌రావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గోపాల్‌రావు, జడ్పిటిసి నరసయ్య, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సహజ వనరులపై రైతులకు అవగాహన



నవతెలంగాణ - తంగళ్ళపల్లి : సహజ వనరుల సద్వినియోగంపై రైతులకు వ్యవసాయ విద్యార్థినుల అవగాహన కల్పించారు. శనివారం వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో రైతులతో కలిసి వివిధ కార్యాక్రమాలు చేపట్టారు. జగిత్యాలకు చెందిన వ్యవసాయ కళాశాల విద్యార్థినిలు జిల్లా ఏరువాక కేంద్రం, వ్యవసాయ పరిశోధనలో భాగంగా గ్రామ పటం గీసి సహజ వనరులు గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సిలివేరి ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో పంటలకు నష్టం



నవతెలంగాణ - కొనరావుపేట
మండలం మరిమడ్ల గ్రామంలో శనివారం కురిసిన వడగండ్లవర్షంతో చేతికి అందిన మామిడి, టమాట, వరి పంటలు దెబ్బతిన్నాయి. ఈదురుగాలతో కొందరు ఇండ్లపై ఉన్న రేకులు కొట్టుకుపోయాయి. నష్టపోయిన రైతన్నలను ప్రభుత్వమే ఆదుకోవాలని, నష్టపోయిన రైతుల వివరాలను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో సేకరించింది ప్రభుత్వానికి నివేదిక పంపాలని గ్రామ సర్పంచ్ మాట్ల అశోక్ కోరారు.

క్రమశిక్షణతో చదువుకోవాలి



నవతెలంగాణ - సుల్తానాబాద్
విద్యార్థులు చిన్ననాటికంటే మంచి క్రమశిక్షణతో చదువుకొని వారి ఉజ్వల భవిష్యత్తుకు బాట వేసుకోవాలని సుల్తానాబాద్ సిఐ ఇంద్రసేనారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని వివేకానంద పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సీఐ మాట్లాడుతూ విద్యార్థులు చదువు పై శ్రద్ధ చూపాలని చెప్పారు. ఎస్సై ఉపేందర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు బాలకృష్ణప్రసాద్, పాఠశాల డైరెక్టర్ రవీందర్‌సుజాత, ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ చందు, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ కిరణ్ పాల్గొన్నారు.

కటికనపల్లి గ్రామానికి

ఉత్తమ గ్రామపంచాయతి అవార్డు



నవతెలంగాణ - ధర్మారం
జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులో భాగంగా పెద్దపల్లి జిల్లాలో ధర్మారం మండలంలోని కటికనపల్లి ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైంది. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా సర్పంచ్ కారుపాకల రాజయ్య, పంచాయతీ కార్యదర్శి గొడుగు సమ్మయ్య ప్రశంసాపత్రం స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ముత్యాల కరుణశ్రీబలరాంరెడ్డి, ఎంపీడీవో భీమ జయశీల, ఎంపీఓ రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పంపిణీ



నవతెలంగాణ - రామగిరి : మండలంలోని బేగంపే ట హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులు 49మందికి వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవిబాస్కర్ శనివారం పరీక్షాప్యాడ్‌లు, పెన్నులు అందజేసి ఆల్‌ది బెస్ట్ చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శారదకుమార్‌యాదవ్, సర్పంచ్ బుర్ర పద్మశంకర్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

షుగర్ టెస్ట్ మిషన్లను అందజేత



నవతెలంగాణ - రామగిరి : రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కన్నూరి శ్రీశైలం మహదేవ్ తన తండ్రి కన్నూరి మల్లేష్ స్మారకార్థం షుగర్ టెస్ట్ మిషన్లను గ్రామ సర్పంచ్ పాశం ఓదెలుకు శనివారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఉగ్గే కుమార్, నూనె లింగయ్య, కన్నూరి కైలాసం, సంపత్ పాల్గొన్నారు.

'సీపీఆర్'పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

పెద్దపల్లిలో శిక్షణా కార్యక్రమం ప్రారంభం



నవతెలంగాణ - పెద్దపల్లి : ప్రజల ప్రాణాలు సంరక్షించేందుకు ఉపయోగపడే సీపీఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీపీఆర్ శిక్షణా కార్యక్రమాన్ని కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటీవల ఆకస్మికంగా గుండెపోటు వచ్చి చాలామంది మరణిస్తున్నారని, యువకులు కూడా గుండె పోటుతో మరణించడం విషాదకరమని అన్నారు. ఆకస్మిక గుండెపోటు సమయంలో సీపీఆర్ చేయడం వల్ల ప్రాణాలు సంరక్షించే అవకాశాలు 50 శాతం మెరుగవుతాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వైద్యారోగ్య శాఖలో మంత్రి హరీశ్‌రావు నాయకత్వంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రతి జిల్లా కేంద్రం ఆసుపత్రులను అభివృద్ధి చేస్తూ 57 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించేలా టీ డయాగ్నస్టిక్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య దాదాపు 70 శాతం చేరిందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని హెల్త్ వర్కర్స్, స్వశక్తి మహిళా సంఘాలు, పోలీస్ సిబ్బంది, షాపింగ్ మాల్స్, అపార్ట్మెంట్ నిర్వాహకులు, ఉపాధ్యాయులు, మొదలగు వివిధ వర్గాల ప్రజలకు సీపీఆర్ శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించినట్టు తెలిపారు. సీపీఆర్ చేసే విధానంపై కార్యక్రమంలో వైద్యాధికారులు విపులంగా వివరించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, మహిళా కమిషన్ సభ్యురాలు కటారి రేవతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ రేణుక, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సహకార సంఘాలతో వ్యాపార వైవిధ్యం సాధ్యం

మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



నవతెలంగాణ - మంథని
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారానే వ్యాపార వైవిధ్యం సాధ్యమవుతుందని మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శనివారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యాపార పరంగా నూతన ఒరవడి సృష్టిస్తూ సంఘాన్ని మరింత పరిపుష్టం చేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా నాగారం శివారులో రైస్ మిల్లు ఏర్పాటు, సంఘంలో బాటిల్ వాటర్ ప్లాంటు నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సంఘం ద్వారా రూ.2కోట్లు 75లక్షల 76వేలు రైతులకు రుణాలుగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎంపికైన తర్వాత మొదటిసారిగా సంఘానికి వచ్చిన ఎక్కటి అనంతరెడ్డికి పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ముందుగా సంఘ సీఈఓ మామిడాల అశోక్ కుమార్ సంఘ జమ ఖర్చులు చదివి వినిపించారు. సమావేశంలో ఎంపీపీ కొండ శంకర్, జెడ్పిటిసి తగరం సుమలత, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షుడు ఆకుల కిరణ్, కేడిసిసి బ్యాంక్ మేనేజర్ దుమ్మని లక్ష్మణ్, సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్‌రెడ్డి, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధికి కృషి : ప్యాక్స్ చైర్మన్ రామగిరి సుధీర్‌రావు



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : రైతుల సంక్షేమానికి పాటుపడుతూ వారికి ఇబ్బందులు లేకుండా పని చేస్తున్నామని తిమ్మాపూర్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు రామగిరి సుధీర్‌రావు అన్నారు. తిమ్మాపూర్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం మహాజన సభ ఆయన అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సొసైటీలోని పలువురు రైతులకు రూ.కోటీ 85లక్షల దీర్ఘకాలిక రుణాలు, రూ.50లక్షల స్వల్ప కాలిక రుణాలను అందించి వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడ్డామని తెలిపారు. అలాగే రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం ద్వారా సకాలంలో కొనుగోలు చేశామని ధాన్యం విక్రయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాంలో కొరత లేకుండా అందించామన్నారు. రుణాలు పొందిన రైతులు సకాలంలో రుణాన్ని చెల్లించి సంఘం అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు రానవేణి లక్ష్మణ్, గుర్రాల సత్తిరెడ్డి, మాలోతు నరహరి, మాలోతు శ్రీరామ్, తిమ్మాపూర్ సర్పంచ్ రవి, ఎంపిటిసి వరద బాబు, సిఈవో కొండ శశివర్ధన్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

పుస్తకాలు విద్యార్థుల్లో పఠనా శక్తిని పెంపొందిస్తాయి

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పత్తిపాక మోహన్

ప్రకాశం గ్లోబల్ ఎన్నారై ఫోరం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పుస్తకాలు వితరణ


మాట్లాడుతున్న కవి, రచయిత పత్తిపాక మోహన్

నవతెలంగాణ - సిరిసిల్ల : పుస్తకాలు విద్యార్థుల్లో పఠనాశక్తిని పెంపొందిస్తాయని అన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పత్తిపాక మోహన్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని శివనగర్ కుసుమరామయ్య జడ్పీహెచ్ బాలుర పాఠశాల గ్రంథాలయానికి ప్రకాశం గ్లోబల్ ఎన్ఆర్ఐ ఫోరం స్వచ్ఛంద సంస్థ రూ.50వేల విలువగల వెయ్యి పుస్తకాలను శనివారం వితరణ చేశారు. కార్యక్రమానికి సిరిసిల్ల జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, కవి రచయిత పత్తిపాక మోహన్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. పుస్తకాలు బాగా చదవడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెంపొందుతుందన్నారు. అనంతరం పత్తిపాక మోహన్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మారసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగొండ రవి, 29 వార్డ్ కౌన్సిలర్ గెంట్యల శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ మాదాసు దేవయ్య, స్టాఫ్ సెక్రెటరీ మల్లార పురుషోత్తం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీరామ కల్యాణం వైభవంగా నిర్వహిస్తాం

రాజన్న ఆలయ ఈవో కృష్ణప్రసాద్

నవతెలంగాణ - వేములవాడ : తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధ శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 30న శ్రీ సీతారాముల కల్యాణ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఆలయ ఈవో కృష్ణప్రసాద్ తెలిపారు. కల్యాణ ఏర్పాట్లపై శనివారం ఆలయ ఈవో గెస్ట్ హౌస్‌లో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ కల్యాణ వేదిక, రథోత్సవం జరిగే ప్రదేశాలతో పాటు రద్దీ ఉన్న ప్రాంతంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసర ప్రాంతాల్లో పారిశుద్య నిర్వహణ, తాగునీరు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఆర్‌టీసీ, విద్యుత్, అగ్నిమాపక శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో తహసీల్దార్ రాజిరెడ్డి, టౌన్ సీఐ వెంకటేష్, స్థానాచార్యుడు అప్పాల భీమాశంకర్, ఏఈఓలు బి.శ్రీనివాస్, జయకుమారి, ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, శేఖర్, పర్యవేక్షకులు నటరాజు, తిరుపతిరావు, శ్రీరాములు, వరి నరసయ్య, అల్లి శంకర్, లక్ష్మణ్‌రావు, గోలి శ్రీనివాస్, అరుణ్ పాల్గొన్నారు.

రాజన్న సేవలో హైకోర్టు చీఫ్ జస్టిస్ కుటుంబ సభ్యులు

నవతెలంగాణ - వేములవాడ : వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామిని శనివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భుయన్ కుటుంబ సభ్యులు, హైకోర్టు రిజిస్టర్ జనరల్ జస్టిస్ సుజన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వారికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం గావించి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. వారివెంట రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్జి ప్రేమలత, స్థానిక మెజిస్ట్రేట్ ప్రతీక్ సీహగ్ తదితరులు ఉన్నారు. వాస్తవానికి ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం చీఫ్ జస్టిస్ రాజన్న దర్శనానికి వస్తాడని ప్రకటించినప్పటికి అనివార్య కారణాల వల్ల చివరి నిమిషంలో చీఫ్ జస్టిస్ వేములవాడ పర్యటన రద్దయినట్లు జిల్లా అధికారులు ప్రకటించారు.

డ్రయినేజీ నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : పెద్దపల్లి పట్టణంలోని 26వార్డులో రూ.13లక్షలా 60వేల జనరల్ ఫండ్‌తో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణానికి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అమ్రేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, మేనేజర్ శివ ప్రసాద్, ఏఈ సతీష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య



రాష్ట్రంలో బీజేపీ అంటు కూడా ఉండొద్దు

సింగరేణి బొగ్గు గనులను అమ్మబోమని.. ఇప్పుడు వేలం వేస్తున్నారు : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య

- మంచిర్యాల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో సాగిన జన చైతన్య యాత్ర
- అడుగడుగునా పార్టీ శ్రేణులు, ప్రజల నీరాజనం

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి (బండోజు శ్రీకాంత్)

'మతం పేరుతో ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతూ రాజకీయ లబ్ది పొందుతున్న బీజేపీకి రాష్ట్రంలో చోటు ఇవ్వకూడదు. బీజేపీ అంటు కూడా దగ్గరికి రానివ్వొద్దు. దేశ ప్రజల సొమ్మును కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ.. అడ్డగోలు ధరలతో ప్రజలను దిగజార్చుతున్నారు. మతం పేరిట హిందువుల ఓటు బ్యాంకుతో గెలుస్తూ వస్తున్న బీజేపీ.. ఆ హిందువుల పైనే పన్నుల భారాన్ని మోపుతున్న విషయాన్ని ప్రజలందరూ గ్రహించి ఐక్యంగా తిప్పి కొట్టాలి' అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య పిలుపునిచ్చారు.

ఈ నెల 23న ఆదిలాబాద్ నుంచి ప్రారంభమైన సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర శనివారం మంచిర్యాల నుంచి పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోకి ప్రవేశించింది. ఈ యాత్రకు పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వందలాది బైక్‌లతో ర్యాలీ తీసి ఘన స్వాగతం పలికారు. గోదావరి బ్రిడ్జి నుంచి 2వేల మందితో ప్రారంభమైన బైక్‌ర్యాలీ మున్సిపల్ కార్యాలయం మీదుగా భారీ జన ప్రదర్శనతో మెయిన్ చౌరస్తాకు చేరుకుంది. అనంతరం నిర్వహించిన బహిరంగ సభకు సీపీఐ(ఎం) పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు వై.యాకయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్.వీరయ్య మాట్లాడుతూ.. డిసెంబర్ 31నాటికి దేశంలో ఏ ఒక్క కుటుంబం కూడా ఇల్లు లేకుండా ఉండకూడదని, అందరికీ పక్కా ఇల్లు నిర్మిస్తామని ప్రధాని మోడీ మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పటికీ ఇల్లు లేని నిరుపేదలకు 50గజాల స్థలం కూడా ఇవ్వకపోగా, కనీసం స్థలం ఉన్న వారికి ఇల్లు నిర్మించేందుకు రూపాయి ఇవ్వలేదన్నారు.

సింగరేణి సంస్థలో 16,000 మంది కార్మికులు ఉంటే అందులో 8,000 మంది వలస కార్మికులు ఉన్నారని, ఇప్పుడు ఆ వలస కార్మికుల చట్టాన్ని ఎత్తేసి వారి హక్కులను కాలరాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో కార్మిక చట్టాలన్ని రద్దుచేసి ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ప్రతిరోజూ ఏడు గంటల పనితో, వారానికి ఐదు రోజులు మాత్రమే పని దినాలు ఉండాలని సీపీఐ(ఎం) పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

దేశ చరిత్రలో ఏ రోగం వచ్చినా.. ఏ వైరస్ దాడి చేసినా అన్ని ప్రభుత్వాలు ప్రజలందరికీ ఉచితంగా వ్యాక్సిన్ ఇచ్చాయని, మోడీ సర్కారు మాత్రం కరోనా వ్యాక్సిన్‌ను అమ్ముకుందన్నారు. ప్రధాని మోడీ లెక్క ప్రకారం రోజుకు రూ.176 కంటే తక్కువ వేతనం ఇచ్చే యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని చెబుతున్నారని, అసలు ఆ వేతనంతో జనం బతుకుతారా? అని ప్రశ్నించారు. గతంలో గోదావరిఖనికి వచ్చిన ప్రధాని మోడీ పచ్చి అబద్దాలు మాట్లాడారని గుర్తు చేశారు. రాష్ట్రంలోని సింగరేణి బొగ్గు గనులును తాము అమ్మటం లేదని, అమ్మేందుకు తమకు అధికారం లేదని మాట్లాడిన మోడీ.. సింగరేణి బొగ్గు గనుల బ్లాక్‌లను ఇప్పుడు వేలం వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇప్పటికే సత్తుపల్లి, శ్రీరాంపూర్, మందమర్రి, మంచిర్యాల, ఖమ్మం ప్రాంతాల్లో బొగ్గు బ్లాకులను వేలం వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి అవసరమయ్యే బొగ్గులో 25శాతాన్ని ఉత్పత్తి చేస్తున్న సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారన్నారు. ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉన్నప్పటికీ ప్రయివేటు బొగ్గును 10శాతం కొనుగోలు చేయాలని బీజేపీ సర్కార్ చెప్పడం ఆ పార్టీ విధానాలను స్పష్టం చేస్తున్నదన్నారు.

పెద్దపల్లికి చేరుకున్న యాత్ర పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అక్కడి నుంచి జగిత్యాలకు చేరుకోగా, పార్టీ జిల్లా కన్వీనర్ తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఆయా బహిరంగ సభల్లో ఎస్.వీరయ్యతోపాటు బృంద నాయకులు, రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్, పి.ఆశయ్య, పి.స్కైలాబ్ బాబు, పి.విజయలక్ష్మి, అడివయ్య, బిక్షమయ్య, భూపాల్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రసంగించారు. కాగజ్‌నగర్ నుంచి బెల్లంపల్లి మీదుగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో నిర్వహించిన బహిరంగ సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే దివాకర్‌రావు ప్రసంగించారు.

కోలాటాలు, బతుకమ్మ ఆట పాటలు, నత్యాలతో పెద్ద ఎత్తున టపాకాయలు కాలుస్తూ జన చైతన్య యాత్ర నాయకులు గోదావరిఖని ప్రధాన చౌరస్తాకు పాదయాత్రగా చేరుకున్నారు. కళారూపాలు ఆకట్టుకున్నాయి. డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, సీఐటీయూ, సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్, రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బహిరంగ సభ, బైక్ ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీజేపీని ఓడించి తీరుతం

అదానీ అంటే ప్రధానే.. ఆ ఇద్దరికీ ఎర్రజెండా అంటే భయం

- కేరళలో బీజేపీ ప్రభుత్వ సంస్థలు అమ్ముతుంటే.. సీపీఐ(ఎం) ప్రభుత్వం నిలబెడుతుంది: సంగారెడ్డి సభలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్
- మెదక్, సంగారెడ్డిలో జన చైతన్య యాత్రకు అపూర్వ స్పందన
- రెడ్ షర్ట్‌లు ధరించి వేలాది మంది కార్మికుల భారీ ప్రదర్శన

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి (మేకల కృష్ణ)

'మీ వెనకాల అదానీ, అంబానీలుండొచ్చు. మా వెనకాల దేశ ప్రజలున్నరు. మీరు అనుసరిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ విధానాల్ని ప్రజల్లో ఎండగట్టి వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడించి తీరుతం. తెలంగాణ గడ్డపై మోడీ ఆటలు సాగవు. రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుధర్మ శాస్త్రాన్ని తీసుకురావాలనే మీ కుట్రల్ని తిప్పికొడ్తం. దేశంలో పరిస్థితి అదానీ అంటే ప్రధానీ.. ప్రధానీ అంటే అదానీలా మారింది. ఈ ఇద్దరికీ ఎర్రజెండా అంటే భయం. దేశ సంపదైన ప్రభుత్వ రంగ సంస్థల్ని తెగనమ్ముతూ ప్రజలపై ధరల భారాలు మోపుతూ దేశాన్ని రాచరికం వైపు తీసుకెళ్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని తిప్పికొట్టేందుకు దేశంలోని విపక్షాలన్నీ ఏకమవుతున్నాయి' అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ అన్నారు. సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర శనివారం మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కొనసాగింది. అపూర్వ స్పందన లభించింది. జన చైతన్య యాత్రకు మెదక్ జిల్లాలో సీపీఐ జిల్లా కార్యదర్శి తాలిక్, మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, నర్సాపూర్ ఎంపీపీ, బీఆర్ఎస్ నాయకులు నర్సింగ్‌రావు, బీఎస్పీ రాష్ట్ర నాయకులు శాంతన్న, సంగారెడ్డి జిల్లాలో డీసీసీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరయ్య యాదవ్ మద్దతు తెలిపి సభలో ప్రసంగించారు. సంగారెడ్డి జిల్లాలో వేలాది మంది మోటర్ బైక్ ర్యాలీ నిర్వహించారు. రెడ్ షర్ట్‌లు ధరించి వివిధ కంపెనీల కార్మికులు దౌల్తాబాద్ నుంచి సంగారెడ్డి వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు.

సంగారెడ్డి బహిరంగ సభలో వెంకట్ ప్రసంగించారు. దేశంలో ప్రజాస్వామ్యం ఉందా లేక నియంతృత్వం నడుస్తుందా అని ప్రశ్నించారు. కర్నాటకలో ఓ సందర్భంలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యకు కోర్టు శిక్ష వేస్తూ తీర్పు చెబితే.. వెంటనే పార్లమెంట్‌లో అతనిపై అనర్హత వేటు వేయడం ఏమిటని ప్రశ్నించారు. అదానీ అక్రమాలపై విచారణ జరపాలని 50 మంది విపక్ష ఎంపీలు ఆందోళన చేస్తే వారినీ అరెస్టు చేయడం, లిక్కర్ పేరిట సిసోడియా, కవితపై కేసులు పెట్టి వేధించడం నియంతృత్వ ధోరణికి నిదర్శమన్నారు. బీజేపీ మళ్లీ గెలిస్తే అదాని, అంబానీ, కార్పొరేట్ శక్తులు తప్ప ప్రభుత్వ రంగ సంస్థలుండవన్నారు. ఇప్పటికే అనేక సంస్థల్ని అమ్మేస్తున్నారని వివరించారు.

ప్రభుత్వ రంగ పరిశ్రమల్ని ప్రయివేట్‌పరం చేసి కార్మికుల్ని వీధిన పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం కోసం బ్రిటీషోళ్లకు వ్యతిరేకంగా పోరాడి జైళ్లకెళ్లిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. లౌకిక విధానం, రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సీపీఐ(ఎం) దేశ వ్యాప్తంగా పోరాడుతుందన్నారు.

అచ్చేదిన్ మోడీ, ఆయన మిత్రులకే..

అచ్చే దిన్ ఆనేవాలాహై అని మోడీ చెప్పి తొమ్మిదేండ్లు గడిచాయని, ఆ మంచి రోజులు మోడీ ఆయన మిత్రులైన అదానీ, అంబానీలకే వచ్చాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. సంగారెడ్డి, మెదక్ సభల్లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వరంగ సంస్థల్ని తెగనమ్ముతున్న మోడీని గద్దెదించేందుకు కార్మికులు, కర్షకులు, మహిళలు, కూలీలు, యువజనులు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.సాగర్, పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.రమ, ఎంవీ.రమణ, జె.వెంకటేశ్, ఆర్.వెంకట్రామ్‌లు, ఎ.మల్లేశం, జయరాజు, యాత్ర బృంద సభ్యులు ధర్మానాయక్, విజయ్, రవి, శోభన్‌నాయక్, బి.పద్మ, జె.మల్లికార్జున్ పాల్గొన్నారు

- చుక్క రాములు- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు



శూద్రులారా బీజేపీని బహిష్కరించండి..

రెడ్డి, వెలమ, కమ్మ, కాపు, బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన వాళ్లంతా కూడా శూద్రులేనని మనుధర్మ శాస్త్రం చెబుతోంది.. వీళ్లంతా హీనంగా బానిసలుగా బతకాలని చెప్పే మనుధర్మ శాస్త్రాన్ని వ్యతిరేకించాలి.. అందుకే శూద్రులంతా బీజేపీని బహిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. మెదక్ జిల్లాలో జన చైతన్య యాత్ర సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో నాలుగు ఎంపీ సీట్లు గెలిచిన బీజేపీ ఈ ప్రాంతానికి ఏం తీసుకొచ్చిందో..? ఏం ఇచ్చిందో..? చెప్పాలని ప్రశ్నించారు.

- జాన్‌వెస్లీ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

నవచిత్రం

యూత్ టార్గెట్‌గా రేవ్ పార్టీ

బోనగాని ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై రాజు బోనగాని దర్శకత్వ సారథ్యంలో పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న సినిమా 'రేవ్ పార్టీ'. కన్నడ, తెలుగు, హిందీ, తమిళం, మలయాళ భాషలలో చిత్రీకరణ జరుపుకోవడానికి సిద్ధంగా ఉంది. ఉగాది సందర్భంగా ఈ చిత్ర పూజా కార్యక్రమం జరిగింది.


క్రిష్ సిద్ధిపల్లి, అభిషేక్ అగర్వాల్

క్రిష్ సిద్ధిపల్లి హీరోగా నటిస్తుండగా, సుచేంద్ర ప్రసాద్, తారక్ పొన్నప్ప, ప్రతిమ తదితరులు ఇతర ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు.
డైరెక్టర్ రాజు బొనగాని మాట్లాడుతూ,'ఏప్రిల్ 3 నుంచి చిత్రీకరణ ప్రారంభించి, శరవేగంగా ఒకే ఒక షెడ్యూల్‌లో పూర్తి చేస్తాం. ఉడిపి, గోవా, మణిపాల్ లాంటి ప్రాంతాలలో ఎక్కువ ఈ రకమైన పార్టీలు జరుగుతుంటాయి, అందుకే అక్కడ ఈ సినిమాని చిత్రీకరిస్తున్నాం. రేవ్ పార్టీలో ఏం జరుగుతుంది?, ఎలాంటి డ్రగ్స్ వాడతారు?, వీటిని పొలిటీషన్లు ఎందుకు ప్రోత్సహిస్తున్నారు?, వారి అసలు అజెండా ఏమిటి అనే విషయాలు, ఈ పార్టీల వల్ల యువత జీవితంలో ఎలాంటి మలుపులు తిరుగుతాయి అనే పాయింట్స్‌తో సస్పెన్స్, ఎంగేజింగ్ థ్రిల్లర్‌గా ఈ సినిమా ఉంటుంది' అని తెలిపారు.


విజయశాంతి, హర్షచౌదరి, తోటకూర శివరామకృష్ణారావు

మెప్పించే యమ డ్రామ

ఫిల్మీ మెజీషియన్స్ పతాకంపై యువచంద్ర, శివకుమార్, కౌటిల్య, సుదర్శన్ రెడ్డి హీరోలుగా, ప్రియాంక శర్మ (సవారి ఫేమ్), నేహాదేశ్ పాండే, హమీద హీరోయిన్లుగా నటించిన చిత్రం 'యమడ్రామా'. టి.హర్షచౌదరి దర్శకత్వంలో తోటకూర శివరామకృష్ణారావు నిర్మించిన ఈ సినిమా విడుదలకు సన్నద్ధమవుతోంది. తాజాగా ఈ సినిమా టైటిల్ లోగోను విజయశాంతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 'నేటి ట్రెండ్‌ని దృష్టిలో పెట్టుకుని యూత్‌ఫుల్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లుగా దర్శక, నిర్మాతలు చెప్పారు' అని తెలిపారు. 'మంచి ఎంటర్టైన్మెంట్, ఎమోషన్‌తో పాటు మిగిలిన అన్ని అంశాలు ఇందులో ఉండటంతో పాటు యూత్‌కు ఓ మంచి సందేశం కూడా ఉంది. ఇందులో సాయికుమార్ యముడి పాత్రలో నటించడం ఓ హైలెట్' అని దర్శకుడు టి.హర్షచౌదరి చెప్పారు.

'సిక్స్‌టీన్స్' సీక్వెల్‌గా ఆ చిత్ర మ్యూజిక్ డైరెక్టర్ ఘంటాడి కృష్ణ తెలుగు, హిందీ, తమిళం, కన్నడ భాషల్లో స్వీయ దర్శ కత్వంలో నిర్మిస్తున్న పాన్ ఇండియా మూవీ 'రిస్క్'.
రొమాంటిక్ క్రైమ్ థ్రిల్లర్‌గా

4 భాషల్లో సొగసుకే సోకు..


సానియా ఠాకూర్. సందీప్ అశ్వా

ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం కోసం సిద్ శ్రీరామ్ తెలుగులో పాడిన 'సొగసుకే సోకు', 'ఇత్నీ ఖూబ్ సూరత్' హిందీలో మహమ్మద్ హైమత్ పాడిన 'అజ్జగుకే అజ్జగూటట్లన్', తమిళ్‌లో సింగర్ అర్జున్ విజయ్, 'సొగసిగే మెరుగు' కన్నడ గీత రచనతో సింగర్ సిద్ధార్థ్ బేలమన్ను పాడారు.
శుక్రవారం ఆదిత్యా మ్యూజిక్ ద్వారా ఈ నాలుగు పాటలను విడుదల చేసారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన నిర్మాత, దర్శకుడు ఎం.ఎస్.రాజు తెలుగు లిరికల్ సాంగ్‌ని, తెలుగు మోషన్ పోస్టర్‌ని మైత్రి మూవీ మేకర్స్ అధినేత యలమంచిలి రవి శంకర్ రిలీజ్ చేశారు. హిందీ లిరికల్ సాంగ్‌ను హీరో ఆదిత్య ఓం రిలీజ్ చేయగా, తమిళ లిరికల్ సాంగ్‌ని ఉప్పల్ ఎం.ఎల్.ఏ బేతి సుభాష్ రెడ్డి, కన్నడ లిరికల్ సాంగ్‌ని తెలంగాణ బి సి కమిషన్ చైర్మన్ వకుళాభరణ రామకృష్ణ రావు విడుదల చేశారు.
ఈ సందర్భంగా నిర్మాత, దర్శకుడు, సంగీత దర్శకుడు ఘంటాడి కృష్ణ మాట్లాడుతూ,'సిక్స్‌టీన్స్'కి సీక్వెల్‌గా వస్తున్న 'రిస్క్', ఇందులోని పాటలు అందర్నీ బాగా అలరిస్తాయని ఆశిస్తున్నాను' అని అన్నారు.

ఆటలు

పసిడి పంచ్

నీతు, స్వీటీలకు బంగారు పతకాలు ప్రపంచ చాంపియన్లుగా నిలిచిన బాక్సర్లు

ఐబీఏ మహిళల వరల్డ్ చాంపియన్‌షిప్స్

మన పంచ్ అదిరింది. ఐబీఏ ప్రపంచ మహిళల బాక్సింగ్ చాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు రెండు పసిడి పతకాలు దక్కాయి. యువ బాక్సర్ నీతు గంగాస్ (48 కేజీలు), స్వీటీ బూర (81 కేజీలు) ప్రపంచ చాంపియన్లుగా అవతరించారు. మంగోలియా బాక్సర్‌ను నీతు చిత్తు చేయగా.. చైనా బాక్సర్‌ను స్వీటీ మట్టికరిపించింది. నేడు పసిడి పోరులో తెలంగాణ స్టార్ నిఖత్ జరీన్, ఒలింపిక్ స్టార్ లవ్లీనా బొర్గొహైన్‌లు బరిలోకి దిగనున్నారు.

నవతెలంగాణ-న్యూఢిల్లీ



భారత బాక్సర్లు బంగారు పతకాలు సాధించారు. ఏకంగా నలుగురు బాక్సర్లు పసిడి పోరుకు అర్హత సాధించి ఔరా అనిపించగా.. తొలి రోజు ఫైనల్స్‌లో ఇద్దరు బాక్సర్లు పసిడి పతకాలు కొల్లగొట్టారు. మహిళల 48 కేజీల విభాగంలో యువ బాక్సర్ నీతు గంగాస్ ప్రపంచ చాంపియన్‌గా నిలువగా.. మహిళల 81 కేజీల విభాగంలో స్వీటీ బూర వరల్డ్ చాంపియన్‌గా అవతరించింది. మంగోలియా బాక్సర్ లట్సైకమ్‌పై 5-0తో నీతు గంగాస్ ఏకపక్ష విజయం నమోదు చేసింది. చైనా బాక్సర్ లియా వాంగ్‌పై స్వీటీ బూర పాయింట్ల ప్రకారం పైచేయి సాధించి పసిడి పతకం దక్కించుకుంది. నేడు ఐబీఏ ప్రపంచ మహిళా బాక్సింగ్ చాంపియన్‌షిప్స్ పోటీలలో చివరి రోజు. బాక్సింగ్ సూపర్‌స్టార్, డిఫెండింగ్ వరల్డ్ చాంపియన్ నిఖత్ జరీన్ మహిళల 50 కేజీల విభాగంలో నేడు ఫైనల్లో పంచ్ విసరనుంది. మహిళల 75 కేజీల విభాగంలో ఒలింపిక్ మెడలిస్ట్ లవ్లీనా బొర్గొహైన్ తొలిసారి ప్రపంచ చాంపియన్‌గా నిలిచేందుకు బరిలోకి దిగుతుంది. 2006 ఐబీఏ ప్రపంచ మహిళల బాక్సింగ్ చాంపియన్‌షిప్స్ అనంతరం భారత్ తొలిసారి ఒకే ఈవెంట్లో రెండు పసిడి పతకాలు సాధించింది.

నీతు అదిరెన్

మహిళల 48 కేజీల విభాగంలో నీతు గంగాస్ మెరుపు ప్రదర్శన చేసింది. సెమీఫైనల్స్ మినహా ప్రతి బౌట్ ఆర్ఎస్‌సీ (రిఫరీ జోక్యం)తో గెలుపొందిన నీతు గంగాస్.. పసిడి పోరును దూకుడుగా మొదలెట్టింది. తొలి రౌండ్‌లో ఊహించినట్టుగానే ఎదురుదాడితో ఆరంభించింది. మంగోలియా బాక్సర్ ఆరంభంలో ఆచితూచి పంచ్‌లు విసిరింది. నీతుపై సైతం పంచ్‌లు పడినా.. తొలి రౌండ్లో భారత బాక్సర్ పైచేయి సాధించింది. రెండో రౌండ్లో నీతు కాస్త సమతూకం కోల్పోయింది. అయినా, రౌండ్ ముగిసే వరకు నీతు లయ అందుకుంది. తొలి రెండు రౌండ్లలో ముందంజ వేసింది. ఇక కీలక మూడో రౌండ్ అమీతుమీ అన్నట్టు సాగింది. 28 ఏండ్ల మంగోలియా బాక్సర్‌ను 22 ఏండ్ల నీతు గంగాస్ అద్భుతంగా నిలువరించింది. వేగం, కచ్చితత్వం, టెక్నిక్‌ను నమ్ముకున్న నీతు గంగాస్.. చివరి 30 సెకండ్లలో పిడి గుద్దుల వర్షం కురిపించింది. ఐదుగురు న్యాయమూర్తులు 5-0తో నీతు గంగాస్‌ను విజేతగా ఏకగ్రీవంగా ప్రకటిం చారు. యువ బాక్సర్ నీతు గంగాస్ 48 కేజీల విభా గంలో ప్రపంచ చాంపియన్‌గా నిలిచింది.

> ప్రపంచ చాంపియన్‌గా నిలువటం పట్ల ఎంతో గర్వపడుతున్నాను. చీఫ్ కోచ్ భాస్కర్ భట్‌కు ఇంతకంటే గొప్పగా కృతజ్ఞతలు చెప్పలేను. పసిడి పోరులో దూకుడుగా ఫైట్ చేయాలని ప్రణాళిక చేసుకున్నాను. కానీ బౌట్‌లో కౌంటర్ ఎటాక్ చేయాలని నా కోచ్‌లు సూచించారు. ఈ విజయం పట్ల ఎంతో సంతోషంగా ఉంది
>
> - నీతు గంగాస్

స్వీటీ స్వీట్

మహిళల 81 కేజీల విభాగం ఫైనల్లో స్వీటీ బూర మెప్పించింది. చైనా బాక్సర్ వాంగ్ లినాపై 4-3 పాయింట్ల తేడాతో గెలుపొందింది. పసిడి పోరు తొలి రౌండ్లో స్వీటీ, వాంగ్ లినా ఆచితూచి అడుగేశారు. ఇద్దరిలో ఎవరూ దూకుడు చూపించలేదు. స్వీటీ కొన్ని మెరుపు పంచ్‌లు విసిరినా.. వాంగ్ లినా బ్లాక్ చేసింది. రౌండ్ ముగియనుండగా వాంగ్ లీ కొన్ని స్పష్టమైన పంచ్‌లు సంధించింది.

సమవుజ్జీల సమరంగా జరిగిన తొలి రౌండ్లో స్వీటీ బూర 3-2తో ముందంజ వేసింది. రెండో రౌండ్లో స్వీటీ బూర ఎదురుదాడి చేయటంపై దృష్టి పెట్టింది. వాంగ్ లినాపై స్వీటీ స్పష్టమైన పంచ్‌లు సంధించకపోయినా.. ఈ రౌండ్లోనూ భారత బాక్సర్ ఆధిక్యం దక్కించుకుంది. 3-2తో రెండో రౌండ్లో ముందంజ వేసింది. కీలక మూడో రౌండ్లో చైనా బాక్సర్ వాంగ్ లినా అద్భుతం చేస్తే గానీ స్వీటీ నుంచి పసిడి చేజారదు. ఈ సమయంలో స్వీటీ డిఫెన్స్ మెరిస్తే చాలు. అయినా, స్వీటీ బూర మెరిసింది. చివరి రౌండ్లో చైనా బాక్సర్‌పై పంచ్‌లు సంధించింది. మూడు రౌండ్ల బౌట్ అనంతరం స్వీటీ బూర పసిడి పట్టేసినట్టు అనిపించింది. కానీ న్యాయ నిర్ణేతలు ఫలితాన్ని సమీక్షకు పంపించారు. జడ్జిమెంట్ రివ్యూలో స్వీటీ బూర పాయింట్ల ప్రకారం 4-3తో చైనా బాక్సర్ వాంగ్ లినాపై విజయం సాధించింది. 81 కేజీల విభాగంలో ప్రపంచ చాంపియన్‌గా అవతరించింది.



మనుకు కాంస్యం

షూటింగ్ ప్రపంచకప్

భోపాల్ : భారత స్టార్ షూటర్ మను భాకర్ రెండేండ్ల పతక దాహం తీర్చుకుంది. చివరగా 2021 ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్‌లో కాంస్య పతకం సాధించిన మను భాకర్.. ఈ రెండేండ్లలో ఒక్క మెడల్ సాధించలేదు. భోపాల్ ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ మహిళల 25 మీటర్ల పిస్టల్ విభాగంలో మూడో స్థానంలో నిలిచిన మను భాకర్ కాంస్య పతకం సాధించింది. వరల్డ్‌కప్ మెడల్ విజయాన్ని గుర్రపు స్వారీతో మను భాకర్ ఆస్వాదించింది. అర్హత రౌండ్‌లో మను భాకర్ 584 పాయింట్లు, తెలంగాణ షూటర్ ఇషా సింగ్ 581 పాయింట్లతో మెడల్ పోరుకు చేరుకున్నారు. ఇషా సింగ్ ఎలిమినేట్ కాగా మను భాకర్ మూడో స్థానంలో కాంస్య పతకం గెల్చుకుంది. జర్మనీ, చైనా షూటర్లు పసిడి, రజత పతకాలు దక్కించుకున్నారు.ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ నేడు చివరి రోజు.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.



ప్రకృతితో రీచార్జ్ అవుతున్న టెక్కి

అతడికి కాస్త సమయం దొరికితే చాలు ఏ కొండలనో, కోనలనో పట్టుకు తిరుగుతాడు. ప్రకృతితో మమేకమై పోతాడు. తన్మయత్వం చెందుతాడు. లాగిన్-లాగ్ అవుట్‌ల 'ఈ'-బంధాలను తెంచుకుని... చెట్టు చేమలతో గుట్ట పుట్టలతో బంధాలకై పరితపిస్తాడు. స్వచ్ఛమైన సెలయేరై ప్రవహిస్తాడు. అందుకే అతను "Go back to nature" విధానంలో నుంచి మనల్ని "Pay back to nature" లోకి నడిపిస్తున్నాడు. ఆ ప్రకృతినే తన ఇంటిపేరుగా మార్చుకున్న "వివేక్ లంకమల"తో పరిచయం ఈ నాటి జోష్...

'లంకమల' మీ ఇంటి పేరా?

కాదు. లోమాటి వివేకానందరెడ్డి నా పూర్తిపేరు. కొద్ది రోజులు 'వివేక్ సగిలేటి' అని ఉండేది. ఆ పేరుతో I Dream లో కొన్ని ఆర్టికల్స్ కూడా రాశా. కరోనా తర్వాత హైదరాబాద్ వదిలి ఇంటికొచ్చాక వీకెండ్స్‌లో లంకమలతో స్నేహం కుదిరింది. అలా 'లంకమల' వచ్చి నా పక్కన చేరింది. ఇప్పుడు తీద్దామన్నా వద్దంటున్నారు చాలామంది మిత్రులు. సరే ఇది నా ప్రాంత అస్తిత్వ ప్రకటనగా కూడా ఉంటదని అదే పేరును కొనసాగిస్తున్నా.

నల్లమల మాత్రమే ఎక్కువగా తెలుసు. ఈ లంకమల విశేషాలేంటి?

అటవీ వర్గీకరణలో లంకమల నల్లమలలో ఒక భాగం. కానీ భౌగోళికంగా చూస్తే నల్ల మలకు శేషాచలం కొండలకు మధ్యన వారధిగా నిలిచేదే ఈ లంకమల. అడవి నల్లమల అంత దట్టంగా లేకపోయినా కొండలు శేషాచలంలా నిలువెత్తుగా ఉంటాయి. మూడు వైపుల నీళ్ల (పెన్నా, సగిలేరు) ఒకవైపు భూభాగం. ఎర్రచందనంతో పాటు ప్రపంచంలోనే అరుదైన కలివి కోడి స్థావరం కూడా ఈ లంకమలలోనే. ఆధ్యాత్మిక పరంగా చూస్తే లంకమల కాపాలిక శైవానికి ప్రముఖ స్థావరంగా ఉండేది. శ్రీశైల దక్షిణ ద్వారంగా సిద్ధవటం గురించి చెప్తారు. ఈ మధ్య మా అన్వేషణలో బండిగాని సెల వద్ద ఉన్న గుహ గోడలపై రాతియుగపు ఆది మానవుని రేఖాచిత్రాలు కొన్ని బయట పడ్డాయి. ఇంతకు ముందు ఇలాంటివే కొన్ని యోగి వేమన యూనివర్సిటీ వారు మల్లుగాని బండ వద్ద కనిపెట్టారు.

బయటి ప్రపంచానికి పరిచయమవ్వని పదుల కొద్ది జలపాతాలు, చారిత్రక సంఘటనలు లంకమల కొండల్లో దాగి ఉన్నాయి. లంకమల చారిత్రక, భౌగోళిక, ప్రకృతి విశేషాలు, మా ప్రయాణాలు, అనుభవాలతో ఒక పుస్తకం తీసుకు రావాలన్న ఆలోచన కూడా ఉంది.

మీ ప్రకృతి ఆరాధనకు కరువే కారణమా?

ప్రకృతి ఆరాధన అనేది పెద్ద పదమేమో..! (నవ్వుతూ). కరువు కారణమా అంటే నేరుగా ఉండకపోవచ్చు. కానీ వర్షంలో తడుస్తూ, శరత్తుకు వణుకుతూ, శిశిరంలో ఆకులు రాల్చి వసంతానికై ఎదురుచూస్తూ అన్నీ తనలో భాగమన్నట్టుగా ఉండే ప్రకృతిని చూస్తే స్థల, కాల ప్రభావానికి అతీతమైన జీవిత సత్యమేదో గుర్తు చేస్తున్నట్టుగా అనిపిస్తుంది. కరోనాకు ముందు కొండలు, అడవులతో ఉన్న నా సాన్నిహిత్యం తక్కువే. వర్క్ ఫ్రం హోం తెచ్చిన వెసులుబాటుతో అడవి ప్రయాణం మొదలైంది. వెళ్లి వచ్చిన తర్వాత మా ప్రయాణ విశేషాలు ముఖపుస్తక (Facebook) వేదికగా రాయడం మొదలయ్యాక ప్రకృతి ప్రయాణాల విస్తృతి అర్థమైంది. చుట్టూ ఉన్న సమాజం మరింత విశాలంగా కనిపిస్తోంది. దానికి తోడు కూర్చుని చేసే జాబ్ వల్ల శారీరక శ్రమ కాస్త తక్కువే. ఇలా తిరగడం వల్ల శరీరానికి మజ్జు వదిలించి శ్రమ కల్పించినట్టు అవుతోంది.

మీపై జియోగ్రఫీ ఛానల్ ప్రభావం ఏమైనా ఉందా? మిమ్మల్ని ప్రభావితం చేసిన రచయితలు, పర్యావరణవేత్తలు?

జియోగ్రఫీ ఛానల్ కంటే సాహిత్యం ప్రభావం ఎక్కువగా ఉండొచ్చు. సన్నపురెడ్డి వెంకటరామి రెడ్డి 'కొండపొలం' నవలలో ప్రస్తావించిన ప్రదేశాలను వెతుక్కుంటూ రచయితతో చేసిన నల్లమల యాత్ర, బిభూతిభూషన్ బంధోపాధ్యాయ 'వనవాసి', 'చంద్రగిరి శిఖరం', చెంగీజ్ ఐత్మతోవ్ 'జమీల్యా' లో వర్ణించిన కిర్గిస్తాన్ పర్వత పంక్తులు, స్టెప్ మైదానాలు, తమిళ రచయిత పెరుమాల్ మురుగన్ 'అర్ధనారి', 'కడప కైఫియ్యత్ కథల' పేరుతో కట్టా నరసింహులు క్రోడీకరించిన బ్రిటీష్ కాలం నాటి కడప స్థానిక చరిత్ర, భౌగోళిక అంశాలు మెదడులో నిక్షిప్తమైన అంశాలకు కళ్లతో చూసి దృశ్యమానం ఇవ్వాలనే దృక్పథాన్ని కొత్తగా పరిచయం చేశాయి. జీవితం మొత్తాన్ని కాలి నడకలకు అంకితం చేసిన ప్రొ. ఆదినారాయణ మాచవరపు భ్రమణ కాంక్ష, జిప్సీలు కూడా కొంచెం ప్రభావం చూపారని చెప్పవచ్చు. ఇవి మాత్రమే కాకుండా సమాజం, సాహిత్యం, భౌగోళికం, ఆర్థిక కోణాల పట్ల శివ రాచర్ల అన్నతో జరిపిన చర్చలు, వారితో చేసిన ప్రయాణాలు నా చుట్టూ ఉన్న సమాజం పట్ల నా దృష్టి కోణానికి కొంత విస్తృతిని పరిచయం చేయడం నాపై ఎక్కువ ప్రభావం ఉంది అనుకోవచ్చునేమో. అలాగే దక్షిణాన సిద్ధవటం కోట, పడమటి దిక్కున పెన్నా నది సారవంతమైన మాగాణి భూములు, ఉత్తరాన నల్లమల, మూడు వైపులా నీరు, దట్టమైన అడవి కావడంతో బయట ప్రపంచం గుర్తుకు నోచుకోని కొన్ని చారిత్రక, ఆధ్యాత్మిక విశేషాలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు దివిటీ మల్లుడు. అతని గురించి మా చుట్టుపక్క పల్లె జనాల మాటల్లో తప్ప రికార్డ్స్‌లో ఉండదు. వాళ్ల చెప్పే నోటి మాటల చరిత్ర తాలూకు ఆనవాళ్లను వెదుకుతూ చేస్తున్న లంకమల ప్రయాణాలు కొత్త కోణాన్ని పరిచయం చేస్తోంది. అల్లం శేషగిరిరావు, అంప శయ్య నవీన్, గుంటూరు శేషేంద్రశర్మ, కేశవరెడ్డి, ఫేస్‌బుక్ లో రాసే శివ రాచర్ల, నంద కిషోర్ ఇలా రచయితల లిస్ట్ అంటే చానా పెద్దది. ఒక్కొక్కరు ఒక్కో సమయంలో నచ్చుతారు. అయితే ఈ అభిమానమంతా వ్యక్తిగతంగా కాక వారి వారి రచనల ప్రభావంగా ఉండొచ్చు. పర్యావరణ పరంగా చూస్తే... నిస్సందేహంగా జాదవ్ పాయెంగ్.

> **జీవితం మొత్తాన్ని కాలి నడకలకు అంకితం చేసిన ప్రొ. ఆదినారాయణ మాచవరపు భ్రమణ కాంక్ష, జిప్సీలు కూడా కొంచెం ప్రభావం చూపారని చెప్పవచ్చు. ఇవి మాత్రమే కాకుండా సమాజం, సాహిత్యం, భౌగోళికం, ఆర్థిక కోణాల పట్ల శివ రాచర్ల అన్నతో జరిపిన చర్చలు, వారితో చేసిన ప్రయాణాలు నా చుట్టూ ఉన్న సమాజం పట్ల నా దృష్టి కోణానికి కొంత విస్తృతిని పరిచయం చేయడం నాపై ఎక్కువ ప్రభావం ఉంది అనుకోవచ్చునేమో.**

మీకు లంకమలకు సాన్నిహిత్యం ఎక్కడ కుదిరింది?

ఇప్పుడంటే అడవికి, మనిషికి మధ్యనున్న సన్నటి దారం తెగి అడవులు విహార యాత్రలు, ఆటవిడుపులుగా మారాయి కానీ మన ముందుతరానికి పొయ్యిలో కట్టెల నుంచి వంటలో చింతపండు వరకు అడవే అన్నిటికీ జీవనాధారం. మా ఊర్లో రెడ్డి బ్రహ్మరెడ్డి పెదనాయన, రమణా రెడ్డి అన్న ఇంకా మరికొంత మంది గొర్లు మేపుకోడానికని వెళ్లి నెలలు, నెలలు కొండల్లోనే ఉండిపోతారు. వాళ్లకు లంకమల అడవిలో అణువణువూ తెలుసు. వాళ్ళు చెప్పే అడవి అనుభూతులు నాలో ఒక రకమైన ఆసక్తి కలిగించాయి. వాటిని తెలుసు కోవాలనే ఆలోచన పెరిగింది. దీనికి కరోనా తెచ్చిన వర్క్ ఫ్రం హోం జత కుదిరింది. వెనక్కి తిరిగి చూస్తే రెండేళ్ల కిందట పుట్ట గొడుగుల వెతుకులాటకని బయల్దేరిన ప్రయాణంలో చూసిన మల్లుగాని బండ వద్ద ఆది మానవుని రేఖా చిత్రాలు, సాలంక, కైలాస గుండాలు వెతుక్కుంటూ అక్కడికి వెళ్లి కూడా అది కాదని వెనక్కిరావడం, ఫేస్‌బుక్‌లో నేను రాసిన 'పొట్టేలు కథ'లో ప్రస్తావించిన ప్రదేశాలు, సన్నివేశాలు గుర్తు చేసుకుంటూ నలభై అయిదు మందిమి చేసిన మల్లెంకొండ యాత్ర, తొంభై మందితో కలిసి వెళ్లిన నల్లమల బిలం గవి, పగులు చీకటి కోనను వెతుక్కుంటూ వెళ్లిన ప్రయాణంలో కనిపించిన శతాబ్దాల కాలంనాటి రాజుల చెరువు, రెండుసార్లు ప్రయత్నించినా కనిపెట్టలేని పగులు చీకటి కోన ఆనవాళ్లు, అడవిలో ఫోన్ పోగొట్టుకుని మళ్లీ ఉదయాన్నే వెతుక్కుంటూ వెళ్లి దొరకబట్టడం, మొండి భైరవుని కోన, సిద్ధేశ్వరం దగ్గర బుస్సా నాయుని కోట, చిలకలమర్రి దుర్గమ్మ కొండ, పాలకొండల్లోని బండేరు కోన, పెదగాడి, చెయ్యేరు వరదలప్పుడు రిస్క్ చేసి వెళ్లిన ఏకిరి పల్లె, సోమశిల వెనుక జలాల్లో చేపలు పట్టే వలస వాళ్లతో చేసిన పడవ ప్రయాణం, ఇలా ఎన్నెన్నో అనుభవాలు. పెన్నా నది బంగాళాఖాతంలో కలిసే చోటును వెతుక్కుంటూ ఊటుకూరు వెళ్లి వెన్నెల రాత్రుల్లో సముద్రాన్ని చూడటం అన్నీ వేటికవి ప్రత్యేక అనుభూతులే తప్పా కొలమానమంటూ లేదు.

లంకమల పరిరక్షణకై ప్రకృతి ప్రేమికులతో కలిసి నడిపిన ఉద్యమాలు ?

అడవులు అంటే కేవలం తిరగడం కోసం మాత్రమే కాకుండా మా వంతు బాధ్యతగా 'No Plastic Lankamala' పేరుతో లంకమల రామలింగేశ్వర ఆలయం పరిసరాల్లో గత మూడేళ్లుగా స్వచ్ఛందగా ప్లాస్టిక్ ఏరివేత కార్యక్రమం మొదలుపెట్టాము. 2021 లో 22 మందితో మొదలై, 2022 కు 45 కు చేరి, 2023 కు 102 మంది వచ్చారు. బద్వేల్, సిద్ధవటం, మైదుకూరు మధ్య త్రిభుజాకారంలో ఉన్న లంకమల అడవి పరిధిలో మూడు ప్రదేశాలు తప్పా దాదాపూ అన్నీ చూశాం. త్వరలోనే అవి కూడా పూర్తిచేసి నల్లమల లేదా శేషాచలం వైపుగా అడుగులు వెయ్యాలి. ఇది ఇలాగే కొనసాగుతుంది. 'Into The Nature' టీం తోడవ్వడంతో మరింత ఉత్సాహంగా సాగుతోంది. ఒక్క లంకమల అనే కాకుండా ఎవరైనా స్థానికులు ముందుకు వచ్చి వారి వారి ప్రాంతాల్లో కూడా ఇలాంటి కార్యక్రమం చెయ్యాలని సంప్రదిస్తే మా వంతు భాగస్వామ్యం తప్పక ఉంటుంది.



మీ నేపథ్యం, వృత్తి వివరాలు కొంత తెలియజేయండి?

ఊరు వైయస్సార్ కడప జిల్లా, బద్వేల్ మండలం నందిపల్లె. చదువు మెకానికల్ ఇంజనీరింగ్. వృత్తి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. ప్రవృత్తి అర్థమయ్యే ఉంటుంది. పూర్తిగా పల్లెటూరి వ్యవసాయ నేపథ్యం. ఇద్దరు అక్కలు. అమ్మ నాన్నలు ఇప్పటికీ వ్యవసాయం చేస్తుంటారు. అయిదు గేదెలు, ఒక ఆవు, ఒక కోడె దూడ ఉంది. వ్యవసాయం అంటే మరీ పెద్ద రైతులమేం కాదు. మా అబ్బ వాళ్లిచ్చిన ఎకరా, మా అమ్మానాయన కొన్న మరో ఎకరా. పెరిగి పోతున్న పెట్టుబడుల వల్ల వ్యవసాయంలో చిన్నకారు రైతులకు పెద్ద ఆదాయమేమీ ఉండదు గానీ మా అమ్మా నాయనల కోసం చెయ్యాల్సిందే. వాళ్లకు శ్రమ తప్ప ఖాళీగా ఉండటం తెలియదు. వాళ్ల శ్రమను గౌరవించాలి. పొలానికి మందు కొట్టడం, కావలి వెళ్లడం ఇంకా ఏవైనా అవసరమైనప్పుడు నేను కూడా చేస్తుంటా.

సాఫ్ట్‌వేర్‌గా ఉంటూ ఇన్ని వ్యాపకాలకు సమయం దొరుకుతుందా?

దొరకదు అనే ప్రశ్న లేదు నాకెప్పుడూ. అదీ కాక ఏ మిగతా ఎంప్లాయిస్‌కు లేనట్టు శని ఆదివారాల సెలవు ఉండనే ఉంది. ఆ సెలవులను వారి వారి అభిరుచులు, వెసులుబాట్లను బట్టి ఎవరికి వారు రకరకాలుగా వాడుతుంటారు. నేను ఇలా.

సాహిత్యంపై అభిరుచి ఎలా ఏర్పడింది?

బాల్యంలో ఏవో చదివినట్టు గుర్తు. నా అభిరుచితో చదవడం మొదలైంది మాత్రం 2014లో యండమూరి 'వెన్నెల్లో ఆడపిల్ల'తో. తర్వాత చదివిన 'అంతర్ముఖం' పెద్దగా అనపించ లేదు గానీ మూడో నవల 'ఆనందోబ్రహ్మ' లోని మందా కిని, యాజీల మధ్యన ప్రేమ, తాతయ్య పాత్ర, గోదావరి వర్ణనలు చదివాక ఒక రచన మనసుని ఇంత కదిలించగలదా అనిపించింది. అలా మొదలైన పుస్తక పఠనం నాలుగైదేళ్లు ఒక ఉద్యమంలా సాగింది. కేశవరెడ్డి, సన్నపురెడ్డి వెంకట్రామిరెడ్డి, బత్తుల ప్రసాద్‌ల రచనలు చదువుతూ "కథలు ఎక్కడో పుట్టవు నీ చుట్టూ ఉన్న సమాజం నుంచే పుడ తాయి" అని అర్థమయ్యాక ఫేస్‌బుక్ వేదికగా మా పల్లె భాషలో నా అనుభవాలను రాయడం తో మొదలైంది. అడవి, ప్రయాణాల వల్ల ఆ రచనలకు మరింత మేత దొరికింది. ఎక్కువగా అడవి, పల్లె, కుటుంబం, నీరు, వ్యవసాయం, మూగ జీవాలు, చరిత్ర, సంస్కృతి మొదలైనవి కథా వస్తువులుగా ఉంటాయి.

సినిమా ప్రయత్నాలు ఏమైనా చేశారా?

బయట ప్రచారంలో ఉన్నట్టు రాయల సీమ అంటే ఫ్యాక్షన్, గూండా యిజం మాత్రమే కాదు 1990ల కాలం నాటి రాయలసీమ పల్లెటూరి ప్రేమ కథాంశంతో 'అరణ్యవాసం' అనే సినిమా చేశాం. దీనికి కథ, కథనం, మాటలు నేనే రాశాను. షూటింగ్ మొత్తం మా ఊరి చుట్టు పక్కలే పూర్తి చేశాం. డబ్బింగ్ పూర్తయింది. మిగతా పనులు జరుగుతున్నాయి. అందులో ఒక పాట కూడా రాశా. రాయల సీమ తత్వం కలగలిసిన ఆ లిరిక్స్ చూసి సింగర్ విజయ్ ప్రకాష్ మెచ్చుకుని శాలువా కప్పడం నేను మర్చిపోలేని జ్ఞాపకం. 'Forbidden Verse' అనే కామిక్ బుక్‌కు స్క్రీన్ ప్లే, డైలాగ్స్ రాశాను. విడుదల త్వరలోనే ఉంటుంది. ఇంకో కొన్ని కథా చర్చలు నడుస్తున్నాయి.

> **తొంభై మందితో కలిసి వెళ్లిన నల్లమల బిలం గవి, పగులు చీకటి కోనను వెతుక్కుంటూ వెళ్లిన ప్రయాణంలో కనిపించిన శతాబ్దాల కాలం నాటి రాజుల చెరువు, రెండుసార్లు ప్రయత్నించినా కనిపెట్టలేని పగులు చీకటి కోన ఆనవాళ్లు, అడవిలో ఫోన్ పోగొట్టుకుని మళ్లీ ఉదయాన్నే వెతుక్కుంటూ వెళ్లి దొరకబట్టడం, మొండి భైరవుని కోన, సిద్ధేశ్వరం దగ్గర బుస్సా నాయుని కోట, చిలకల మర్రి దుర్గమ్మ కొండ, పాలకొండల్లోని బండేరు కోన, పెదగాడి, చెయ్యేరు వరదలప్పుడు రిస్క్ చేసి వెళ్లిన ఏకిరి పల్లె, సోమశిల వెనుక జలాల్లో చేపలు పట్టే వలస వాళ్లతో చేసిన పడవ ప్రయాణం, ఇలా ఎన్నెన్నో అనుభవాలు.**

మిమ్మల్ని మీరు ఎలా నిర్వచించుకుంటారు?

To do list లో నచ్చిన పుస్తకాలు-సినిమాలు, సమాజం, రాజకీయాలపై నాదైన స్పందన, ప్రకృతి ఒడిలో సేదతీరడానికి కొండ కోనలు, అడవులు, జలపా తాలు వాటితో పాటు మా రాయల సీమ పల్లెల్లో మనవంటూ కొన్ని కబుర్లు. ఇంతకు మించి ఇంకేం వద్దన్నట్టుగా ఉంది ప్రస్తుతానికి.

భవిష్యత్తులో వివేక్ లంకమలను ఇంకా ఏఏ కోణాల్లో చూడొచ్చు?

లంకమలలో నేను సంచరించిన అనుభవాల్ని పుస్తకంగా రాయాలని ఉన్నా. ఇవే కాక నా సృజనాత్మక రచనలు, సినిమా ప్రయాణం... అనుకొంటున్నా. చూద్దాం. కాలం అన్నీ నిర్ణయిస్తుంది.

- మదన్‌మోహన్, 9989894308





ఘోష

ఇవిగో నా కంటి నుండి కొన్ని
కన్నీళ్ళు ఇస్తున్నాను
ఇవి నీలో సముద్ర ఘోషను సృష్టించగలవు
వాటి విలువ తెలిసిన నాడు
నీలో ఒక ప్రళయం కనిపించవచ్చు
ఒట్టి ఉప్పు నీటిలా చూడకు వాటిని
వాటి వెనుక గడ్డకట్టుకుపోయిన గాథల్ని చూడు
చరిత్రలో చీకటిలో రాయబడ్డ కథలు కానవస్తాయి
ఆ కథలన్నీ చదువు
ఖచ్చితంగా నీ గుండె కాగలదు మరో సూర్యగోళం
ఆ వ్యథలన్నీ మనసుతో చూడు
నేనిచ్చిన కన్నీటికి మరికొన్ని కలిపి తిరిగి ఇస్తావ్
నే కోరుకునేది అది కాదు
తిరుగుబాటు లా ఉదయించే
మరో సూర్యుణ్ణి చూడాలి నీలో...

- పి.సురేంద్ర, 9346704966

ఫ్లాష్ ఫ్లాష్

మొన్నటిదాకా, నేటికీ కూడా !!
యుద్ధమే !!..
యుద్ధం యుద్ధం యుద్ధం
రోజూ ఓడిపోతున్నాం
పాలిపోతున్నాం
ఎల్సిపోతున్నాం,
ఎక్కిరించే నవ్వులకు
సుట్టాల మాటలకు
ఇరుగు పొరుగు సూపులకు..

మొకం కళ తప్పింది
అచ్చం ఎండుక పోయినా చెరువు లెక్కనే
ఏడు పూతలు రాలిన చింత లెక్కనే
మోడుగా మిగిలింది, ఘోల్లుమంది,
అరికాలును చీల్చిన సర్కారు ముళ్లు లాగనే
కలలను చీల్చుతోంది..

అయ్యవ్వల ఒంటిపై పారే చెమట నదిని
కండ్లల్ల నీరు పారించే కారం ముద్దను
వాసాలను ముద్దాడే వాన సుక్కలను
పొయ్యి కాడ ఎక్కిరించే ఎసరు సర్వలను
చూసి చూసి చూసి,
కలం పట్టినం, స్టడీ చైర్లకు కు బంధిమయ్యాం
వొయ్యిల తోటి స్నేహం జేసినం,

కలలకు రంగులద్దుకున్నామని
సింగిడి మా చుట్టమే అని
సిరి ఏటిల ఇంట్ల పారుతదని
ఆ రాత్రి నిబ్బరంగా,
నిద్రను మరిచిన కంటికి, నిద్రబుచ్చాము..

నిండిన చెరువుకు గండి పడ్డట్టు
గాలి దుమరానికి మాను ఒరిగినట్టు
మెదులు తెగి నారి మడి నీళ్ళోట్టినట్టు
కండ్ల లొట్టల్లో నీళ్ళు ఎండుకపోయినయ్
అందంగా రాసుకొని పూసుకొని ఊహించుకున్న
భవిత మీద బరాలు పెట్టి పేల్చినట్టయింది,
లీక్ లీక్ బ్రేకింగ్ న్యూస్ హార్ట్ బ్రేక్ అయింది..

పిడికిలి ఎత్తుదామంటే సత్తువ లేదు,
నిద్రలేని రాత్రులు
పస్తులున్న పొట్టలు
ఖాళీ ఉన్న జోబులు
పొక్కలు బడ్డ చెప్పులు
ఇంకిపోయిన పెన్నులు
కలలతో మాట్లాడిన క్షణాలు
మీటింగ్ పెట్టుకున్నాయి..

పగటి వేషగాళ్ళ మాటల్ని T.V ల్లో వింటూ
ఒక్కసారి కండ్లను మూస్తే
వేడి వేడిగా ఒక చుక్క చెంపను తడిమింది
దారి కట్టిన చుక్కల్ని ఆపటం మా తరం కాలేదు
గుబులు తరంగాలు తన్నుకొస్తుంటే కంటి కొసలు తెగి, వేళ్ళ
కొసలను తాకుతూ తాకుతూ మౌనంగా రాలుతున్నాయి..

కాసులకు,
లీకుల కాకులు, నాసు బెట్టి
మా పొట్ట గొట్టి
T.V ల్లో డిబెట్లు పెట్టీ
నిందను వానికి వీనికి పూసుకుంట
మీరు సుద్ధ పూసలంటే
మేం నమ్ముతామా !??

బతుకుల మీద బండ గొట్టిన, మీకు
అదే బండ చరిత్రను లీకైన పేపర్ లాగే మీకు అందిస్తాం...
ఖబడ్దార్ !!

- మహేష్ వేల్పుల, 9951879504

మా అమ్మ అందరిలా కాదు

అవును.. మా అమ్మ అందరిలా కాదు
అడుగులు వేసే సమయంలో
నా కోసం తను మొదటడుగు వేసింది ఆ ఎదురు బాటలో
ముళ్ళ బాటుందో, పూల బాటుందో ఆలోచించలేదు.
తన ఆనందాన్ని వెతుకుకొని ఏ సి రూంలో ఉండలేదు
నా కోసం ఆ ఎర్రటి పండు కింద
చెమటను ఆస్వాదిస్తూ ప్రేమానురాగాలతో పెంచింది
మా అమ్మ అందరిలా కాదు...
అందరిలా మా అమ్మ పట్టణాలలో చదివించలేదు.
సర్కారు బడి ఐన ఈ పల్లెటూళ్ళలో పుట్టిన పిల్లలే
పట్టణాలు అని గుర్తుచేసేలా ఎదగమంది
వర్ణమాలలోని మొదటి అక్షరంగా మారి
పసి వయసులోనే మొదటి గురువు తానైంది
అవును మా అమ్మ అందరి అమ్మలా కాదు...
తన గురించి ఎంత రాయాలి అనుకున్నా
కలానికి పదాలు సరిపోవేమో
తన ప్రేమ ముందు కలం, కాలం మూగబోతు
తన కాళ్ళ దగ్గర మోకరిల్లుతుంది
అవును మా అమ్మ అందరిలా కాదు...
ఎంతైనా అమ్మ అమ్మే..

- ఎమ్. మమత

